
# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 24 నవంబర్ 2025 | 16 పేజీలు

## మహబూబాబాద్ ఎస్పీగా డా. శభరీష్



2లో

మహబూబాబాద్ టౌన్. ప్రభాత వార్త : మహబూబాబాద్ జిల్లాకు నూతనంగా వచ్చిన ఎస్పీ డాక్టర్ శభరీష్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ములుగు ఎస్పీ గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఆయనను జిల్లా ఎస్పీగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయగా, బదిలీపై వెళ్తున్న ఎస్పీ సుధీర్ రాం నాథ్ కేకన్ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.



### మహిళా సంఘాలకు రూ. 26 కోట్లు

# వడ్డీ లేని రుణాలు

2లో

**మహిళ సంఘాలు రుణాలను సద్వినియోగం చేసుకోవాలని సూచన..**


**మేడారం జాతర సమయంలో జాతీయ రహదారికి ఇరువైపులా ఫుడ్ కోర్ట్, దుకాణాలకు అనుమతి : మంత్రి సీతక్క..**

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త : మల్లంపల్లి మండల కేంద్రంలో ఆదివారం మహిళా సంఘాలకు మంత్రి సీతక్క, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డిలతో ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. అనంతరం మండలంలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజి ద్వారా **210** సంఘాలకు **26** కోట్ల రూపాయల చెక్కను మంత్రి సీతక్క అందజేశారు..

## సామంతులు లేని గ్రామ సీమలు..!

**వారేరీ...? వచ్చేరా...? సందిగ్ధంలో స్థానికం !**

**అయోమయంలో గ్రామ నేతలు**



2లో

**హసన్‌పర్తి (పరకాల) ప్రభాత వార్త :** చక్రవర్తులు ఉన్నా... రాజులు లేరు... మరోవైపు గ్రామాల్లో సామంతులు లేరు. అన్న విధంగా పల్లె సీమలు విలసిల్లుతున్నాయి. గ్రామ పరిపాలన కాలం ముగిసి రెండేళ్లు అవుతున్నాయి. తిరిగి ఆరు నెలల్లోనే నూతన పాలన వర్గాన్ని ఎన్నుకొని ప్రజా సంక్షేమానికి పాటు పడాల్సిన పల్లెపాలన పరకాల ప్రాంతంలో మరుగున పడింది. అధికార ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసి స్థానిక సమరానికి సన్నద్ధమైంది. అయ్యగారి గుర్రానికి అన్ని అపశకునాలే అన్న చందంగా కోర్టు లింకు అడ్డు పెట్టడంతో ప్రక్రియకు బ్రేకు పడింది. రిజర్వేషన్ ల ప్రక్రియను పూర్తి చేసి, సెప్టెంబర్ 30లోగా స్థానిక ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించడంతో ఎన్నికల కమిషన్ కూడా సైలెంట్ అయిపోయింది.

# మాట ఇచ్చిండ్రు.. మడమ తిప్పిండ్రు..

**బువ్వ తిన్నరు.. బుల్లెటు దించిర్రు.. ఆదివాసీ ప్రజల ఆవేదన..**

**మారిన సమకాలిన ప్రజాస్వామ్య విధానానికి.. మావోయిస్టు పంథా మారాలి..**



2లో

**ములుగు జిల్లా క్రైం బ్యూరో ప్రభాతవార్త**

ఒకనాడు ఉత్తర భారతంలోని నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, చత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర ప్రాంతాలలో ఆనాడు భూస్వామ్య పెత్తందారి వ్యవస్థకు సమాజంలో ఉన్న ఋగ్మతలకు అణగారిన ప్రజల పక్షాన 70ఏళ్ల క్రితం పుట్టు కొచ్చిన నాటి పీపుల్స్‌వార్, నేటి మావోయిస్టుల ఉద్యమ పంథ నాడు సరైంది అంటారు.. ప్రజలు. ఈ రోజుల్లో భూస్వామ్య పెత్తందారి వ్యవస్థ కనుమరుగైపోయింది. భూములు సబ్బండ వర్గాల ప్రజల చేతులు మారాయి. నాటి అరాచక దోపిడి విధానాలు ఇప్పుడు మరో కొత్త కోణంలో ప్రజల జీవితాలను చిన్నబిన్నం చేస్తున్నాయి. ఆనాటి పరిస్థితులకు తుపాకీ గొట్టం ద్వారానే రాజ్యాధికారం సిద్దిస్తుందని చారుమజుందార్, కొండపెల్లి సీతరామయ్య లాంటి నాటి ఉద్యమనేతలు అన్నమాటలు అప్పటి పరిస్థితులకు సరైనవే.

## ప్రతి ఒక్కరి ఆశీర్వాదం ప్రభుత్వంపై ఉండాలి..



4లో

**- కోటి మంది మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం.. - రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త**

కోటి మంది మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. ఆదివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఏఎస్ఆర్ గార్డెన్స్‌లో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వయం సహాయక సంఘాల సభ్యులకు పుట్టింటి కానుకగా మహిళల ఉన్నతి తెలంగాణ ప్రగతి కార్యక్రమం చేపట్టి ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు.

# మాట ఇచ్చిండ్రు.. మడమ తిప్పిండ్రు.. బువ్వ తిన్నరు.. బుల్లెటు దించిర్రు..

మొదటిపేజీ తరువాయి

ఇప్పుడు ప్రపంచం గ్లోబలైజేషన్‌గా మారి, పెట్టుబడిదారి వ్యవస్థలు ముందుకు వచ్చి పాలక ప్రభుత్వాలను శాసిస్తూ.. ప్రభుత్వాలను వారి గుప్పిట్లో పెట్టుకుని ప్రజలకు ప్రకృతి ద్వారా చెందవల్సిన తరతరాలకు సరిపడు వనరులను కొల్లగొడుతూ ఆదివాసీ గిరిజన ప్రజలు, అణగారిన ప్రజలకు అందకుండా చేస్తున్న కుట్రలపై మావోయిస్టు ఉద్యమం ప్రజాజీవితాల నుండి దండకారణ్యాల వైపు అడుగులు వేసి, బ్యాలెట్ వ్యవస్థను శాసిస్తామనడం ఇక్కడి సమకాలిన, సాంఘీక, ఆర్థిక, సామాజిక నేపథ్యంలో బుల్లెట్.. బ్యాలెట్‌ను అడ్డుకోలేక పోతున్నది. కార్పోరేట్ సంస్థలకు ప్రకృతి భూగర్భ వనరులను అందించాలంటే అడవిలోని అన్నలను అంతమొందించే దిశలో పెట్టుబడిదారి వ్యవస్థలు ప్రభుత్వా లను శాసిస్తూ.. మన చేతి వేళ్లను మన కంటిలోనే పెట్టుకునే పరిస్థితులను తీసుకువచ్చిండ్రు.. ఇక్కడ అందరం భారతీయ పౌరులమై ఉండి, అడవిలో తుపాకితో కాల్చివేసే జవాన్ భారతీయుడే.. అడవిలో చచ్చే నక్సల్స్ భారతీయు డే. ఈ జరుగుతున్న అంతర్‌యుద్ధంపై మేధావివర్గాలు, ప్రజాసంఘాలు పాలక ప్రభుత్వాలు సమలోచనలు చేయవల్సిన సమయం ఆసన్నమైందని, ఈనెల 18 మంగళవారం మాద్వి హెడ్మా, ఆయన సతీమణి రాజే, మరో నలుగురు సభ్యులు ఎవోబి ప్రాంతంలోని అల్లూరి సీతరామరాజు జిల్లా మారేడుపల్లి దండకారణ్యంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన తర్వాత అంత్యక్రియల అనంతరం ఆదివాసీ గుడాలలో చత్తీస్‌ఘడ్ రాష్ట్రం, సుక్మాజిల్లా పువర్తి గ్రామం, దాని పరిసర గ్రామాల గుడాల ఆదివాసీ ప్రజలు హెడ్మా ఆశయాలను కడదాక కొనసాగిం చాలంటూ దండకారణ్యంలో ర్యాలీలు నిర్వహించడం కొత్త ఉద్యమానికి శ్రీకారం చుట్టింది. ఇది ఇలా ఉండగా.. ఎన్‌కౌంటర్‌కు 8 రోజుల ముందు ఈ నెల 10వ తేది సోమవారం నాడు చత్తీస్‌ఘడ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర హోంమంత్రి విజయ్‌శర్మ, పోలీస్ ఉన్నతాధికారులు ముందస్తు సమాచారం ఇచ్చి.. హెడ్మా పుట్టి పెరగిన గ్రామానికి వెళ్లి హెడ్మా తల్లి మాద్వి పొజ్జె ఆ గ్రామ ప్రజలను కలిసి కుటుంబ, ఆరోగ్య వివరాలను, మంచి, చెడులను హోంమంత్రి విజయ్‌శర్మ అడిగి తెలుసుకున్నారు. వృద్ధాప్యంలో అనారోగ్య బుగ్మతలతో అల్లాడిపోతున్న ఇప్పటికైన నీ కుమారుడు మాద్వి హెడ్మాను ప్రభుత్వానికి లొంగిపోయి, జనజీవన స్రవంతిలో కలిసిపోయి జనంలో బ్రతకమని హెడ్మాకు సమాచారం ఇవ్వు.. జరిగిందేదో జరిగిపోయింది. ఇకనైన ప్రశాంతంగా కలిసి జీవిద్దామంటూ రెండు గంటలపాటు పువ్వర్తి గ్రామంలో హెడ్మా కుటుంబ సభ్యులతో, గ్రామ పెద్దలతో కలిసిన హోంమంత్రి విజయశర్మ సమయం ఇస్తున్నాం.. ఈలోపు నీ కొడుకును జనజీవనంలోకి రమ్మని చెప్పండి అని, పదే పదే చెప్పి ఆయన తల్లి పొజ్జెకు, గ్రామస్తులకు మాట ఇచ్చి, ఆదివాసీలతో కలిసి భోజనం చేసిన చత్తీస్‌ఘడ్ హోంమంత్రి వారం రోజులు తిరగకుండానే.. మాట ఇచిండ్రు.. మడమ తిప్పింద్రు.. బువ్వ తిన్నరు.. బుల్లెటు దించిర్రు అంటూ ఆయన తల్లి పొజ్జె గ్రామ ప్రజలు కన్నీరు మున్నీరుగా విలపిస్తూ మీడియాతో వాళ్ల ఆవేదనను వెల్లబోసుకున్నారు.

### అంత్యక్రియల అనంతరం పువ్వర్తిలో గిరిజనుల స్పందన..

మాట ఇచ్చిన సర్కారు వారం రోజులు తిరగకుండానే మడమ తిప్పింద్రు.. ఐదు రోజుల్లోనే అదుపులోకి తీసుకుంద్రు.. కొట్టే అంత కొట్టింద్రు.. చిత్రహింసలు పెట్టే అంత పెట్టింద్రు.. పోలీసులకు హెడ్మా లొంగిపోకపోవడంతో ఆయన తల్లితో కలిసి బువ్వ తిన్న విషయం మర్చిపోయి.. తిన్న ఇంటి బిడ్డకే బువ్వ తిని బుల్లెటు దిచ్చింద్రని హెడ్మా కుటుంబ సభ్యులతో పాటు పువ్వర్తి గ్రామ ప్రజలు, పరిసర గ్రామాల ఆదివాసీ ప్రజలు ప్రభుత్వ విధానంపై నిరసన వ్యక్తం చేస్తున్న ఈ తరుణంలోనే ఈ నెల 20న భారత కమ్యూనిస్టు (మావోయిస్టు) పార్టీ కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ పేరుతో మీడియాకు సుదీర్ఘమైన లేఖ విడుదల చేసింద్రు. ఆ లేఖలో కేంద్ర కమిటీ సభ్యుడు దండకారణ్య స్పెషల్ జోన్ కమిటీ కార్యదర్శి కామ్రెడ్ మాద్వి హెడ్మా, ఆయన సహచరి కామ్రెడ్ రాజేతో పాటు మరో నలుగురు మావోయిస్టు నేతలను విజయవాడలో ఈ నెల 15వ తేదిన ఒక ద్రోహి ఇచ్చిన సమాచారం మేరకు నిరాయుదులుగా ఉన్న ఆరుగురిని పట్టుకుని చిత్రహింసలు పెట్టిన హెడ్మా లొంగకపోవడంతో మారేడు మిల్లి అటవి ప్రాంతం లో క్రూరంగా హత్య చేసి కట్టుకథ అల్లారని, కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ పేరిట వచ్చిన లేఖ పువ్వర్తి గ్రామంతో పాటు పరిసర ఆదివాసీ గ్రామాల ప్రజల అరోపణలకు బలం చేకూరుస్తున్నది.

### ఆపరేషన్.. కగార్.. అంటే..? అర్థం.. అఖరి పోరాటం..?

భారత ప్రభుత్వం దేశంలో పొంచి ఉన్న అంతర్గత భద్రతకు పొంచి ఉన్న ముప్పును అంచనాలు వేసి రోజు రోజుకు ఆదివాసీ ప్రాంతాలలో పెరగిపోతున్న మావోయిస్టు ఉద్యమం వల్ల ఆ ప్రాంతంలో అబివృదినద కనుమరుగవుతున్నదని చెబుతూ, 2024 జనవరి 1 నుండి ఆపరేషన్ కగార్ పేరుతో 20వేల పై చిలుకు భద్రత బలగాలతో మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాలలో దండకారణ్యాలను జల్లెడ పడుతూ, ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం ప్రభావిత రాష్ట్రాల సహకారంతో ఆశించిన దాని కన్న ఎక్కువ గానే విజయం సాధించిందని చెప్పవచ్చు. ఎక్కడైతే అనిచివేత ఉంటుందో.. ? అక్కడనే తిరుగుబాటు ఉంటుందని మేధావులు, కవులు, ఉద్యమకారులు చెప్పిన విధంగా ఒక కొండపల్లి సీతరామయ్య పోతే.. మరో గణపతి పుట్టుకోచ్చాడు.. ఆయన పోతే మరో హెడ్మా పుట్టుకోచ్చాడు.. ఉద్యమంలో ప్రజల కోసం ఉద్యమకారులు వస్తునే ఉంటారు.. పోతూనే ఉంటారు. ఇక్కడ పొంచి ఉన్న ముప్పు ఒకటే 2026 మార్చి 31కల్ల మావోయిస్టు ఉద్యమాన్ని నామరూపం లేకుండా కూకటి వేళ్లతో పేకలిస్తామని కేంద్ర ప్రభుత్వం పెట్టిన టార్గెట్ ప్రభుత్వం తలుచుకుంటే.. అది పెద్ద లెక్కలోకి రాదు. ఇక్కడ పాలన చేసేది భారతీయులే.. ఇక్కడ శాంతిభద్రత కాపాడేది భారతీయులే., ప్రజల కోసం తిరుగుబాటు చేసేది భారతీయులే. మూడు వర్గాలు అంత భారతమాత బిడ్డలే అయినప్పుడు మావోయిస్టు ఉద్యమాన్ని శాంతి భద్రతల సమస్యగా కాకుండా.. సామాజిక సమస్యగా.. ప్రకృతి వనరులను భారత పౌరులకే రానున్న తరాలకు అందే విదంగా సమలోచనలు చేయవల్సిన సమయం ఇదే.. మార్చి 31, 2026 లోపు ఉద్యమాన్ని ఏరివేస్తే.. మళ్లి పుట్టుకురాదా..? ఈ ప్రశ్నలకు జవాబుదారితనం మనందరిలో రావాలి.. ముఖ్యంగా పాలక ప్రభుత్వాలలో రావాలని ప్రజలు కోరుకుంటున్నారు. అనిచివేత ఉన్నంతకాలం.. ఎదురుతిరిగే స్వబావం ప్రకృతి పరంగా భారతగడ్డపై పుట్టుకస్తునే ఉంటుంది. అనాడు ఆంగ్లేయుల పరిపాలనలో జరిగిన అరచకాలకు భారత పౌరులు ఎదురుతిరుగుతేనే.. ఆంగ్లేయులు తోక ముడిచి వెళ్లిపోయారు. మరి ఇప్పుడు జరుగుతున్నది ఎంటి..? మనలో మనమే.. తోటి వాడు సాటి వాడిని దోచుకుంటున్నారు. దీన్ని అంతమొందించవల్సిన బాధ్యత పాలక ప్రభుత్వాలపై ఉంది.

# ఆరోగ్యంపై శ్రద్ధ చూపండి

### మహిళలకు సారేగా చీరల పంపిణీ
### ఆడబిడ్డల ఆశీర్వాదం బలమైంది: మంత్రి పొన్నం
### మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం సహకరిస్తాం
### మహిళల వ్యాపార ఆలోచనలు స్వాగతిస్తాం: జిల్లా కలెక్టర్

**భీమదేవరపల్లి నవంబర్ 23 ప్రభాతవార్త:** మహిళలు ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. ఆదివారం రోజున ముల్కనూర్ రైతు వేదిక ప్రాంగణంలో ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి పొన్నం ప్రభాకర్, హాజరై మహిళలకు చీరల పంపిణీ చేసిన అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశ ఉక్కు మహిళగా పేరందిన మాజీ ప్రధాని ఇందిరాగాంధీ పేరు మీద ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ సారేగా ఆడబిడ్డలకు అంద జేస్తున్నామని అన్నారు. ఆడబిడ్డల ఆశీర్వాదం దేవుని ఆశీర్వచనం కంటే గొప్పదని గుర్తు చేశారు. మహిళలు అన్ని రంగాలలో ఆర్థిక అభివృద్ధి చెందాలని వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం అందజేస్తుందని అన్నారు. మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ఇందిరమ్మ క్యాంటీన్లు, పంట కొనుగోలు కేంద్రాలు, పెట్రోల్ బంకుల నిర్వహణ, తో పాటు బ్యాంకు రుణాలు మహిళలకు అందజేసే విధంగా ప్రభుత్వ సహకరిస్తుందని తెలిపారు. మండలంలో మహిళల ఆరోగ్యం పై మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తా మని అన్నారు. వరి కొనుగోలు కేంద్రాలు కాకుండా, పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని రైతులు సద్వినియోగ చేసుకోవాలని, దళారు లకు అమ్మవద్దని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్నేహ అంబరీష్ మాట్లాడుతూ మహిళలు అభివృద్ధి చెందడం కోసం వారి వ్యాపార ఆలోచ నలు స్వాగతిస్తామని, ఆర్థిక సహాయానికి సహకరిస్తామని అన్నారు. రైతు ల కోసం వరి కొనుగోలు కేంద్రాలతో పాటు మొక్కజొన్న, తో పాటు వివిధ పంటలకు కొనుగోలు కేంద్రాలను భవిష్యత్తులో ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీనివాస్, ఎమ్మార్వో రాజేష్, ఎంఎ డీవో వీరేశం, ఏపీఎం వేణు,ఏల్కతుర్తి మార్కెట్ చైర్మన్ సం తాజ్, మార్కెట్ వైస్ చైర్మన్ బొక్కల స్రవంతి, మహిళా సంఘ వివో లు, సిఏలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ఎస్పీ డా. శభరీష్

**మహబూబాబాబాద్ టౌన్. ప్రభాత వార్త, నవంబర్ 23:** మహబూబాబాద్ జిల్లాకు నూతనంగా వచ్చిన ఎస్పీ డాక్టర్ శభరీష్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ములుగు ఎస్పీ గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఆయనను మహబూబాబాద్ జిల్లా ఎస్పీగా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వు లు జారీ చేయగా, ఈ క్రమంలో ఎస్పీగా బాధ్యతలు స్వీకరించడానికి వచ్చిన ఆయనను ములుగు ఎస్పీ గా బదిలీపై వెళ్తున్న ఎస్పీ సుధీర్ రాం నాథ్ కేకన్ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. జిల్లా ఎస్పీ గా బాధ్యతలు స్వీకరించి జిల్లా పరిధి అధికారులతో మాట్లాడినారు. అనంతరం కురవి భద్రకాళి సమేత వీరభద్రస్వామి వారి దర్శించుకున్నారు.

# సామంతులు లేని గ్రామ సీమలు !

### వారేరీ...? వచ్చేరా...? సందిగ్ధంలో స్థానికం !
### అయోమయంలో గ్రామ నేతలు

**పరకాల ప్రభాత వార్త :** చక్రవర్తులు ఉన్నా... రాజులు లేరు... మరోవైపు గ్రామాల్లో సామంతులు లేరు. అన్న విధంగా పల్లె సీమలు విలసిల్లుతున్నాయి. గ్రామ పరిపాలన కాలం ముగిసి రెండేళ్ల అవుతున్నాయి. తిరిగి ఆరు నెలల్లోనే నూతన పాలన వర్గాన్ని ఎన్నుకొని ప్రజా సంక్షేమానికి పాటు పడాల్సిన పల్లెపాలన పరకాల ప్రాంతంలో మరుగున పడింది. అధికార ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసి స్థానిక సమరానికి సన్నద్ధమైంది. అయ్యగారి గుర్రానికి అన్ని అపశకునాలే అన్న చందంగా కోర్టు లింకు అడ్డు పెట్టడంతో ప్రక్రియకు బ్రేకు పడింది. రిజర్వేషన్ ల ప్రక్రియను పూర్తి చేసి, సెప్టెంబర్ 30లోగా స్థానిక ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించడంతో ఎన్నికల కమిషన్ కూడా సైలెంట్ అయిపోయింది. తాజాగా డిసెంబర్ నెలలోనే స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు వేయడంతో ఆశవాహుల్లో ఆనందం వెల్లివిరిస్తోంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు లు అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొనడం గమనార్హం. అన్ని సమస్యలు సద్దుమణిగితే స్థానిక జాతర సంబరాలు ప్రారంభం కానున్నాయి. స్థానిక తంతు సాధ్యమైనంత త్వరగా మొదలవ్వాలని ప్రధాన పార్టీల నాయకులు ఉత్సాహంగా ఉన్నారు. ఈసారి స్థానిక ఎన్నికలలో యువతరం ముందువరుసలో ఉన్నట్లు విశదమవుతుంది. అభ్యర్థుల ఎంపిక విషయంలో గ్రూపులు, సీనియర్ నాయకులు, జూనియర్ నాయకులు అనే దానిని పరిగణలోకి తీసుకోకుండా అర్హత ఉన్న వారికే ప్రాధాన్యత ఇవ్వాలనే ఆయా పార్టీల అగ్ర నేతలు యోచనలో ఉన్నట్లు సమాచారం. గాడిన పడనున్న పల్లెపాల!...సుమారు రెండు సంవత్సరాలుగా పాలకులు లేని పల్లెలను ఇక నెల కాలంలో పల్లె పాలన కొనసాగనుంది. వివిధ రకాల తాత్సారాల మధ్య గ్రామ ప్రజాప్రతినిధుల ఎన్నికలు వాయిదాల పద్ధతిలో నిర్వహించబడలేదు. ఎట్టకేలకు పల్లెపాలకుల ఎన్నికకు తెరదించింది.పరకాల ప్రాంతానికి చెందిన ప్రధాన పార్టీలు స్థానిక ఎన్నికల సంగ్రామానికి సై అంటున్నాయి. దేశానికి పల్లెసీమలే పట్టుకొమ్మగా అన్నతరహాలో తమ ఉనికిని పల్లె నుంచి చాటుకోవాలని ప్రధాన పార్టీలు వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నాయి. ఆయా గ్రామాల్లో అన్ని రకాలుగా పలుకుబడి ఉన్న అభ్యర్థులను రిజర్వేషన్ ల ప్రాతిపదికన ఎంపిక చేయాలని ప్రధాన పార్టీలు ముందస్తుగానే జాబితాలను రూపొందించుకున్నట్లు సమాచారం. ప్రధానంగా 10 ఏండ్లుగా అధికారంలో కొనసాగిన బిఆర్ఎస్ పార్టీ తన పూర్వ వైభవం సంతరించుకోవాలని యోచిస్తున్నట్లు తెలుస్తున్నది. తెలంగాణ రాష్ట్రంలో పాగా వేయడానికి బీజేపీ పార్టీ మొదటి నుంచి ప్రయత్నిస్తూనే ఉంది. అయినా పరకాల ప్రాంతంలో బీజేపీ తమ ఉనికిని ప్రతిష్టాపించుకోలేక పోయిందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. మరోవైపు అధికారపక్షమైన కాంగ్రెస్ పార్టీ కూడా ప్రతిష్టను పునస్థాపించుకోవాలని ఎలాగూ అధికారంలో ఉన్న పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలుపిస్తాయనే ఆశతో పాటు ఆ మేరకు తమ పార్టీ అభ్యర్థులను గెలుపించు కోవడానికి రూపకల్పన రూపొందించినట్లు సమాచారం. అయితే అశ విజయాల వెనుక అంతర్గత విభేదాల చీకటి ఉందన్న విషయాన్ని ఆ పార్టీ గుర్తించుకోవాలని రాజకీయ విజ్ఞులు అభిప్రాయలు వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనాప్పటికీ రాబోయే స్థానిక ఎన్నికలు రసవత్తరంగా, సమరంగంగా పరిణమించే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి.

# మహిళ సంఘాలకు 26 కోట్లు వడ్డీ లేని రుణాలు: మంత్రి సీతక్క.

### మహిళ సంఘాలు రుణాలను సద్వినియోగం చేసుకోవాలని సూచన.
### మేడారం జాతర సమయంలో జాతీయ రహదారికి ఇరువైపులా ఫుడ్ కోర్ట్, దుకాణాలకు అనుమతి.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త :** మల్లంపల్లి మండల కేంద్రంలో ఆదివారం మండల పరిధిలోని మహిళా సంఘాలకు మంత్రి సీతక్క, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి లతో ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు.అనంతరం మండలంలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజి ద్వారా 210 సంఘాలకు 26 కోట్ల రూపాయల ఋణాల పంపిణీ చెక్కను మంత్రి సీతక్క అందజేశారు..ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నారని ప్రజా ప్రభుత్వం ఏర్పడిన మొదటినుంచి తెలంగాణ మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ బ్యాంకు లింకేజీ ద్వారా వడ్డీ లేని రుణాలను అందిస్తున్నామని ఈ రుణాలను మహిళా సంఘాల సభ్యులు సద్వినియోగం చేసుకుంటూ వ్యాపార రంగాలలో ఆర్థిక అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.మల్లంపల్లి మండల కేంద్రం నుంచి యువత ప్రభుత్వ ఉద్యోగాలలో ప్రతిభ కనబరిచారని, టైర్ల పంచర్ షాప్ తో జీవనం కొనసాగిచ్చే వ్యక్తి కూతురు గ్రూప్ వన్ నోటిఫికేషన్ ద్వారా డీఎస్పీ ఉద్యోగం సాధించిందని మరి కొంతమంది యువత పోలీస్ టీచర్ ఉద్యోగాలకు కూడా ఎంపికయ్యారని వారందరిని అభినందిస్తూ వారి స్ఫూర్తితోనే యువత కష్టపడి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మహిళలు కూడా వ్యాపార రంగాలలో మగవారికి దీటుగా ఆర్థిక అభివృద్ధి సాధించాలని పేర్కొన్నారు.మేడారం జాతర సమయంలో వేలాది మంది భక్తులు జాతరకు వస్తు ఉంటారని ఈ సందర్భంగా జాతీయ రహదారికి ఇరువైపులా ఫుడ్ కోర్ట్స్ , దుకాణాలు , వ్యాపారాలు ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా అనుమతి ఈ అవకాశాన్ని మహిళలు సద్విని చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ శ్రీనివాస్ రావు, ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# మహిళా బృందాలకు యూనిఫామ్ పంపిణీ

**గ్రామీణ మహిళల్లో వెల్లివిరిసిన ఆనందం**

**పర్వతగిరి లో నెలకొన్న సెర్ప్ మహిళల సందడి**

**హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామీణ మహిళలు**

పర్వతగిరి, నవంబర్ 23 ప్రభాతవార్త

గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న మహిళా స్వయం సహాయక బృందాల సభ్యులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవతో తయారు చేయించిన (యూనిఫాం) చీరలను ఆదివారం పర్వతగిరి మండలంలోని అనంతారం, గోపనపల్లి, కొంకపాక, ఏనుగల్లు, నారాయణపురం, కల్లెడ, చింత నెక్కొండ, అన్నారం, వడ్లకొండ మొదల గ్రామాల్లో గ్రామైక్య సంఘాల ప్రతినిధులు స్థానిక సిబ్బంది సమన్వయ సహకారంతో పంపిణీ చేశారు. మండలంలోని అన్ని గ్రామాల్లో యూనిఫాం పంపిణీ సందడి నెలకొంది. దీంతో మహిళా స్వయం సహాయక బృందాల సభ్యులు ఆనందం వెల్లివిరిసింది. ప్రత్యేక ఆకర్షణీయమైన కలర్లు



అద్దిన నాణ్యత గల చీరలను రూపొందించి మహిళలకు అందించడం పట్ల గ్రామీణ మహిళల హర్షం వ్యక్తం చేస్తున్నారు. యూనిఫామ్ పంపిణీ కార్యక్రమంలో ఆయా గ్రామాల కమ్యూనిటీ కోఆర్డినేటర్లు పంచాయతీ కార్యదర్శులు స్థానిక నాయకులతో కలిసి మహిళకు యూనిఫామ్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళ మహిళా సంఘంలో సభ్యురాలుగా చేరి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను పొందుటకు అర్హులని తెలిపారు. ప్రభుత్వం మహిళలు ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టుటకు బ్యాంక్, స్త్రీ నిధి సిఐఎఫ్ నిధులతోపాటు వ్యక్తిగత రుణాలను ప్రోత్సహించడం జరుగుతుందని అన్నారు. న్యూ ఎంటర్ప్రైజెస్ కార్యక్రమంలో భాగంగా ఫామ్, నాన్ ఫామ్ లో మొబైల్ క్యాంటీన్ ఫిష్ అవుట్ లెట్ రూరల్ మార్ట్ పెట్రోల్ పంపులు సోలార్ ప్లాంట్లను ఏర్పాటుతోపాటు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో మహిళా సమైక్యలకు ఆర్టీసీ బస్సులను నిర్వహణ బాధ్యతలను కూడా అప్పగించడం జరిగిందని తద్వారా మహిళలు వ్యక్తిగత ఆర్థిక అభివృద్ధితోపాటు సమైక్యలు కూడా బలోపేతం అవ్వడానికి ప్రత్యేక కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ప్రతి కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల సమైక్య ప్రతినిధులు స్వప్న, ఫరీదా బేగం, రజిత, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు గోలి కొమురయ్య, వర్గాల సుధాకర్, పర్కాల శ్యాంసన్, చీపిరి దేవేంద్ర, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, వివో అధ్యక్ష కార్యదర్శులు, వివోఏలు, స్థానిక నాయకులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు ,గ్రామ పుర ప్రముఖులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ కార్యకర్తకు గుర్తింపు

»స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని చోట్ల విజయం సాధించాలి

»ఆలస్యమైన నందన్నను గుర్తించిన అధిష్టానం

»రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



కాంగ్రెస్ పార్టీలో కొత్త ఆలస్యమైన ప్రతి కార్యకర్తను అధిష్టానం గుర్తించి మంచి అవకాశాలు ఇస్తుందని , నందన్నకుడిసిసి అధ్యక్షులు గా అధిష్టానం నియమించడం అభినందనీయమని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో నూతన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమితులు అయిన సందర్భంగా అభినందన సభలో . రాష్ట్ర మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాటిపర్తి విజయలక్ష్మి ౖ దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు. మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ...ఆలస్యం అయిన కాంగ్రెస్ పార్టీ కష్టపడిన కార్యకర్తను గుర్తించి అవకాశం కల్పిస్తుంది అని చెప్పడానికి ఉదాహరణ మొదట లక్ష్మణ్ కుమార్ అనే నేను నందన్న కార్యకర్తగా జిల్లా అధ్యక్షుడిగా మంత్రిగా పార్టీ గుర్తించి అవకాశం కల్పించింది అని అన్నారుపెద్దలు జీవన్ రెడ్డి శ్రీధర్ బాబు నా భుజం తట్టి ముందుకు నడిపించారు జీవన్ రెడ్డి 2018 లో లక్ష్మణ్ కుమార్ కి టికెట్ ఇవ్వకపోతే నాకు కూడా వద్దు నేను కూడా పోటీ చేయను అని చెప్పారుఏది మర్చిపోలేను అని అన్నారు నా సోదర కార్యకర్తలు అందరు నాకు అండగా నిలిచారు అని అన్నారుఇతనాలు ఫ్యాక్టరీ సంబంధించి నాతో పాటు జీవన్ రెడ్డి కూడా పోరాటం చేశారు అని అన్నారుఆనాడు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ధర్మపురి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గా ప్రజల పక్షాన నిలబడి పోరాడితే పోలీస్లు రోజుల తరపడి అరెస్ట్ చేశారు అని గుర్తు చేశారు కేటీఆర్ హరీష్ రావు సైడ్ పాలిటిక్స్ చేస్తున్నారు అని అన్నారునేను జైల్లో జిమ్ చేస్తా సిక్స్ ప్యాక్ చేస్తా అన్నావు కదా పోయి జైల్లో సిక్స్ ప్యాక్ చేసుకో అని అన్నారురాష్ట్ర ప్రభుత్వం దోచుకతింటుంది దాచుకుంటుంది అని తప్పుడు ప్రచారం చేయకు అని అన్నారుప్రజలు కర్ర కాల్చివాత పెట్టిన బుద్ధిరాలేద అని అన్నారుజూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ప్రచారానికి వెళితే ప్రతి ఒక్కరు ఆప్యాయంగా పలకరించారు అన్న మేము రేవంత్ అన్న ఇచ్చే సన్నబియ్యం తింటున్నాం అని సంతోషంగా చెప్పారు అన్నారుకాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మాకు రేషన్ కార్డు వచ్చింది ఉచిత విద్యుత్ వస్తుంది సన్నబియ్యం



ఉచిత రవాణా పొందుతున్నాం అని మహిళలు సంతోషంగా చెప్పారు అని అన్నారు10 సంవత్సరాలు పాలించిన మీరు ఎం చేశారు అని అన్నారురాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో విజయడంకా మోగించాలి అని అన్నారుమాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ...సీనియర్ కాంగ్రెస్ నాయకులు గా అనేక పర్యాయాలు కమిట్ మెంట్ తో నిబద్ధతతో సేవలు అందించారు కాబట్టి జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడి బాధ్యత నదన్నను వరించింది అన్నారు ప్రతి కార్యకర్త కష్టం నందన్నకు తెలుసు ఎవరు అసలు ఎవరు నకిలీ ఇట్టే కానిపెడ్తారు నందన్న ముందు ఎవరి ఆటలు సాగవు అని అన్నారుకార్యకర్తకు అన్యాయం జరుగుతే నందన్న ఉరుకోడు నా మాట కూడా వినడు అని అన్నారు 10 సంవత్సరాలు కాంగ్రెస్ కార్యకర్తలపై దౌర్జన్యం చేసి మళ్ళీ అభివృద్ధి ముసుగులో కాంగ్రెస్ పార్టీలో చేరి అదే దౌర్జన్యాలు చేస్తున్నారు అని అన్నారు.10 సంవత్సరాలు రాజ్యం చేశారు కదా ఎం అభివృద్ధి చేశారు 10 సంవత్సరాలు నిద్రపోయి ఇప్పుడు జనంలో కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదారణ చూసి అభివృద్ధి ముసుగులో కాంగ్రెస్ పార్టీలో రాజ్యం ఎలుతామని ప్రయత్నం చేస్తున్నారు అని అన్నారు.10 సంవత్సరాలు రోళ్లవాగు ప్రాజెక్టుకు షెటర్లు ఎందుకు బిగించలేదు అని అన్నారు15 రోజులలో మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చొరవతో షెటర్లు బిగిస్తాం అని అన్నారుఆనాడు ప్రతిపక్ష పార్టీ నేతలుగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్ కుమార్ నేతృత్వంలో బీర్పూర్ లో నిరసన దీక్ష చేపట్టి బీర్పూర్ ధర్మపురి ప్రాంతానికి నీరు విడుదల చేయించాం అని అన్నారుకాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 3 నెలల లోనే 30 కోట్ల రూపాయల నిధులు విడుదల చేయించాం అని అన్నారుకార్యకర్తలను కన్నబిడ్డగా చూసుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారుజగిత్యాల నియోజకవర్గంలో ఏ పార్టీ అధికారంలో ఉన్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుచుకోవడం సహజం అని అన్నారుజగిత్యాల నియోజకవర్గంలో రేపు రాబోయే స్థానిక సంస్థలలో జగిత్యాల నియోజకవర్గం రాష్ట్రం లోని అగ్రగామిగా నిలుస్తుంది స్థానిక సంస్థలలో అత్యధిక సీట్లు గెలుచుకునే నియోజకవర్గం జగిత్యాల నియోజకవర్గం అని అన్నారురాష్ట్ర మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నేతృత్వంలో స్థానిక సంస్థలలో జగిత్యాల జిల్లాలోనే అధిక స్థానాలను గెలుచుకునే విదంగా ముందుకు వెళ్తామని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు బండ శంకర్ దుర్గయ్య కొత్తమోహన్ మన్సూర్ జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి ౖ దేవేందర్ రెడ్డి సునీత అనుమల జయశ్రీ రఘువీర్ గౌడ్ రజనీకాంత్ స్వామి రెడ్డి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# నేరాలు-దారుణాలు

## అర్హులందరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం

**ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

వేములవాడ రూరల్ ప్రభాతవార్త

అర్హులందరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం అని రాష్ట్ర ప్రభుత్వ విప్



ఆది శ్రీనివాస్ తెలిపారు..ఆదివారం వేములవాడ రూరల్ మండలం వట్టెముల గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.. అనంతరం లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేశారు..వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరంతరం పనిచేస్తున్నారని తెలిపారు..పేదలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. 200 యూనిట్లకు ఉచిత విద్యుత్, ఆర్టీసీ బస్సుల్లో మహిళకు ఉచిత బస్సు సౌకర్యం, ఆరోగ్య శ్రీ 10 లక్షలకు పెంపు, నూతన రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామని తెలిపారు.ఉచిత బస్సు సౌకర్యం ద్వారా సుమారు ఇప్పటి వరకు 200 కోట్లు ఉచిత ప్రయాణలు పూర్తి చేసుకున్నట్లు తెలిపారు..ఇళ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు..ఇప్పటికే రెండవ విడతలో వేములవాడ నియోజకవర్గనికి 3500 ఇళ్లు మంజూరు చేసానని వాటి నిర్మాణలు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు..ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మహిళలకు ఇందిరమ్మ మహిళా శక్తి పేరిట చీరలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు..రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి చీరలు ఇస్తామని స్పష్టం చేశారు. జిల్లాలో 1 లక్ష 45 వేల మంది మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. మహిళా సంఘాలలో లేని వారికి కూడా పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు,వైస్ చైర్మన్ కనికరపు రాకేష్,రూరల్ మండల అధ్యక్షులు వకులభరణం శ్రీనివాస్,మాజీ ఎంపీపీ రంగు వెంకటేష్ మార్కెట్ కమిటీ సభ్యులు పాలకుర్తి పర్షరములు,దైత కుమార్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రోమాల ప్రవీణ్,గ్రామ శాఖ అధ్యక్షులు శంకర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థుల ప్రతిభ

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**52వ రాజ్య స్థైర్య బాల వైజ్ఞానిక ప్రదర్శన ఈనెల 18 నుండి 23 వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రం బోపాల్ లో గల రీజనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్(ఆర్ ఐ ఈ)లో జరిగాయి. ఈ వైజ్ఞానిక ప్రదర్శనకు మెట్పల్లి బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన గైడ్ టీచర్ ఇంద్రాల సతీష్ కుమార్ ఆధ్వర్యంలోవిద్యార్థులు జి. వర్షిత ,వి.వాగ్దేవి లు హాజరై వారు రూపొందించిన మల్టీపర్పస్ క్రాప్ ప్రొటెక్టర్ ను ప్రదర్శించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రశంస పత్రాలు అందుకున్నారు. అలాగే “పర్యావరణ సంస్కృతి సంరక్షణ“ సంస్థ వారు విద్యార్థులకు“ యువ శాస్త్రవేత్త“ ప్రశంసాపత్రాలు ఇచ్చి సత్కరించడం జరిగింది.జాతీయస్థాయిలో విద్యార్థులు ఉత్తమ ప్రదర్శన కనబరిచేలా ప్రోత్సహించిన గైడ్ టీచర్ ఇంద్రాల సతీష్ కుమార్ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కనకతార మేడం ని జిల్లా విద్యాధికారి కె రాము జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్, మండల విద్యాధికారి చంద్రశేఖర్ లు అభినందించారు.ఈ విద్యా సంవత్సరం 53 వ జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన మరియు జిల్లా స్థాయి ఇన్స్పైర్ అవార్డుల ప్రదర్శన జగిత్యాల జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (పురాతన) లో 28, 29 తేదీలలో జరుగుతున్నట్లు జిల్లా లోని అన్ని పాఠశాలలు పాల్గొనాలని జిల్లా విద్యాధికారి తెలిపారు.






# ప్రతి ఒక్కరి ఆశీర్వాదం ప్రభుత్వంపై ఉండాలి

**-కోటి మంది మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం**

**-రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**

**-జిల్లాలో ఇందిరమ్మ చీరల పంపిణీ చేసిన మంత్రి శ్రీధర్‌బాబు**

ప్రభాతవార్త - జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో





కోటి మంది మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. ఆదివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఏఎస్ఆర్ గార్డెన్స్ లో భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ అధ్యక్షతన భూపాలపల్లి నియోజకరవ్గ పరిధిలోని, కాటారం మండలకేంద్రంలోని బిఎల్ఎం గార్డెన్‌లో కాటారం డివిజన్ పరిధిలోని మండలాలకు చెందిన జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వయం సహాయక సంఘాల సభ్యులకు పుట్టింటి కానుకగా మహిళల ఉన్నతి తెలం గాణ ప్రగతి కార్యక్రమం చేపట్టి ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుతో కలిసి మంత్రి శ్రీధర్‌బాబు పాల్గొని మహిళా సమాఖ్య సంఘాల మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ..ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయాలన్న సదుద్దేశ్యంతో వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని తెలిపారు. మహిళల పేర్ల మీదనే ఇందిరమ్మ ఇళ్ల అందిస్తున్నామని, 3500 ఇండ్లు ఈ నియోజక వర్గంలో అందించామన్నారు. మహిళలకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని స్పష్టంచేశారు. ప్రభుత్వ పరంగా మహిళల పేరునే అనేక సంక్షేమ పథకాలు ఇస్తున్నామని, మీ అందరి ఆశీర్వాదం ప్రభుత్వం పై ఉండాలని తెలిపారు. ఈ రోజు గ్రామీణ ప్రాంతాల మహిళలతో పాటు వచ్చే నెల రోజులలో పట్టణ ప్రాంత మహిళలకు నాణ్యమైన చీరలు అందిస్తున్నామని, మీ ఆశీర్వాదంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలో మీ ఆశీర్వాదం అందించాలని కోరుతున్నామని, ఇచ్చిన హామీలని ఒకటి తరువాత ఒకటి అమలు చేస్తున్నామని స్పష్టంచేశారు. మహిళా సంఘాలకు సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు కృషి చేసి ఒక మెగా వాట్ వరకు విద్యుత్ ఉత్పత్తి చేయడం వల్ల 6 కోట్ల రూపాయలు నిధులు లభిస్తాయనిభూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. మహిళా సంఘాలకు పాడి పరిశ్రమలకు కృషి చేస్తామని అన్నారు. భూపాలపల్లి, మంథని నియోజక వర్గాలకు ఒకటి చొప్పున మహిళలకు పెట్రోల్ బంకులు ఏర్పాటుకు స్థల సేకరణ జరుపుతున్నామని తెలిపారు. మహిళల పేరు మీదనే వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ ఇళ్లు, మీ సేవ కేంద్రాలు, డైరీ పరిశ్రమలతో పాటు చిరు వ్యాపారాలకు కూడా మహిళలను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని తెలిపారు. కుందురుపల్లి వద్ద మహిళల కోసం వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని అక్కడి నుండి ఉచితం బస్సు ప్రయాణం సైతం కల్పిస్తున్నామని అన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ..జిల్లాలో ఇందిరమ్మ చీరలు పంపిణీ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా



పంపిణీ చేసేందుకు అన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలోని రెండు నియోజకవర్గాలకు పంపిణీ కార్యక్రమం పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలు మేరకు మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులతో పాటు 18 సంవత్సరాలు నిండిన ప్రతి అర్హులైన మహిళకు ఇందిరమ్మ చీరెలు పంపిణీ చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పి సిరిశెట్టి సంకీర్త్, ట్రేడ్ ప్రమోషన్ ఛైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డిఆర్‌డిఓ బాలకృష్ణ, ఉపాధి హామీ పథకం రాష్ట్ర సభ్యులు రమేష్, జిల్లా గ్రంధాలయ ఛైర్మన్ కోట రాజబాపు, కాటారం మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ పంతకాని తిరుమల-సమ్మయ్య,అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి శ్రీ,మల్హార్‌రావు సింగిల్ విండో ఛైర్మన్ ఇప్ప మొండయ్య తదితరులు, మహిళా సమాఖ్య సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్ ఎన్‌పిడిసిఎల్ డిఈగా కాటారం నాగరాజు

కాటారం, నవంబర్ 23, ప్రభాతవార్త



కాటారం మండలకేంద్రంలో టిఎస్ ఎన్‌పిడిసిఎల్ డిఈగా నాగరాజు ఆదివారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఇటీవల ప్రభుత్వం కాటారండ ఇవిజన్‌కు టిఎస్ ఎన్‌పిడిసిఎల్ డిఈ కార్యాలయన్ని కేటాయించారు. అదేవిధంగా గతంలో ఈఆర్ఓ కార్యాలయాన్ని సైతం ప్రభుత్వం కేటాయించింది. ఇదే తరుణంలో కాటారం ఏడిఈగా విధులు నిర్వర్తిస్తున్న నాగరాజుకు కాటారం డిఈగా పదోన్నతి పొందారు. ఈమేరకు ఆదివారం డిఈగా పదొన్నతి పొందిన నాగరాజు పదవి బాధ్యతలు చేపట్టారు. ఈమేరకు కాటారం మండలకేంద్రంలోని సబ్ డివిజన్ కార్యాలయంలో విద్యుత్ ఉద్యోగులు ఏర్పాటు చేసుకున్న సన్మాన కార్యక్రమంలో జిల్లా ఎస్‌ఈ మల్చూర్ నాయక్, కాటారం, కాళేశ్వరం లైన్ ఇన్స్‌పెక్టర్‌లు కిరణ్ కాంత్, కాటారం టౌన్ ఎల్ఎం వడ్డెపెల్లి చంద్రమౌళి, చింతకాని లైన్‌మెన్ తిరుపతి, ఎల్ఎంఓ తిరుపతి, ఏఎల్ఎం శ్రీకాంత్, అన్‌మ్యాన్డ్ కంకణాల చందు, ధన్వాడ జేఎల్ఎం రాజేందర్‌లతో పాటు తదితరులు నూతన డిఈ నాగరాజును పూలమల, శాలువాలతో ఘనంగా సన్మానింపజేశారు. అదేవిధంగా కాటారం డివిజన్ ప్రజలు ఎన్నో ఏండ్లుగా ఎదురుచూస్తున్న ఈఆర్ఓ కార్యాలయం ఎట్టకేళకు రానున్న అతి తక్కువ రోజుల్లో కాటారంకు చేరుకోనుందని విశ్వసనీయ సమాచారం. ఇట్టి కార్యాలయంకు సంబంధించిన సిబ్బంది, కార్యాలయ సామాగ్రి ఇప్పటికే కాటారం మండలానికి చేరినట్లు తెలుస్తోంది. గతంలో 'ప్రభాతవార్త' అనేకమార్లు కాటారం ఈఆర్ఓ కార్యాలయం ఏర్పాటు పట్ల అనేక కథనాలు వెలువడిన నేపథ్యంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అత్యంత చొరవ తీసుకొని జిల్లాలోని కాటారం మండలంలో డిఈ కార్యాలయంతో పాటు ఈఆర్ఓ కార్యాలయం ఏర్పాటుకు సుగమనం అవుతుందని కాటారం డివిజన్ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## సింగరేణి ముద్దబిడ్డే జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్..!

**-జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన సిరిశెట్టి సంకీర్త్**

ప్రభాతవార్త - జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో



జయశంకర్ భూపాలపల్లి జిల్లా నూతన ఎస్పీగా సిరిశెట్టి సంకీర్త్ ఆదివారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రస్తుత మంచిర్యాల జిల్లా బెల్లంపల్లికి చెందిన సిరిశెట్టి సంకీర్త్ మిషన్ భగీరథలో ఉద్యోగరీత్యా పదవి చేపడుతున్న క్రమంలో ఐపిఎస్ అధికారిగా సెలక్ట్ అయ్యారు. ఎస్పీ తండ్రి ఉద్యోగరీత్య సింగరేణిలో ఓ విభాగంలో పని చేశారు. కాగా పోలీసు విభాగంలో వివిధ హోదాల్లో ఉద్యోగరీత్యా విధులు నిర్వర్తించి ఇటీవల అయిన బదిలీల ప్రక్రియలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీగా పదవి బాధ్యతలు చేపట్టారు. కాగా తెలంగాణ రాష్ట్రంకు చెందిన వారితో పాటు ఈ ప్రాంతంకు సంబంధించిన సమస్యలపై పట్టు కలిగిన ఎస్పీగా ముందుకు సాగుతారని ప్రజల్లో టాక్.

## రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు గురుకుల విద్యార్థుల ఎంపిక

**-అభినందించిన ప్రిన్సిపాల్ రాజేందర్, బోధన, బోధనేతర సిబ్బంది**

కాటారం, నవంబర్ 23, ప్రభాతవార్త



రాష్ట్ర స్థాయి యు/17 ఇయర్స్ ఖోఖో పోటీలకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని గురుకుల బాలుర విద్యార్థులు యు/17 ఇయర్స్ ఖోఖో చంఫియన్ షిప్‌లో వరంగల్ జట్టు తరపున కాటారం గురుకులం క్రీడాకారుడు వై.నిఖిల్ యాదాద్రి భువనగిరిలో 23 నుండి 25 వరకు జరుగుతున్న రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు వరంగల్ ఎస్‌జిఎఫ్ఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి జైపాల్ తెలిపారు. వీరి ఎంపిక పట్ల కళశాల ప్రిన్సిపాల్ హెచ్.రాజేందర్, వైస్ ప్రిన్సిపాల్ మాధవి, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ వెంకటయ్య, పీడి మహేందర్, పిఈటీ మంతెన శ్రీనివాస్, కోచ్ మూల వెంకటేష్, ఉపాధ్యాయులు, అధ్యాపకులు హర్షం వ్యక్తం చేసినట్లు ప్రకటించారు.

## కార్మికుల హక్కులపై ఉక్కు పాదం

**టి ఎన్ టి యు సి**

గోదావరిఖని, ప్రభాతవార్త: ....



కేంద్రం కొత్త 4 లేబర్ కోడ్ల అమలును టిఎన్టియుసి తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. దాదాపు 50 కోట్ల కార్మిక కుటుంబాల హక్కులు చిల్లరగాఉండే ఈ చట్టాలు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం ప్రతికూలంగా మారిపోవలసిందని కార్మిక నేతలు ఎద్దేవా చేస్తున్నారు.టిఎన్టియుసి సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నిమ్మకాయల ఏడుకొండలు ఈ లేబర్ కోడ్లను భారత కార్మిక వర్గ చరిత్రలో బ్లాక్ ఫ్రైడేగా, పారిశ్రామిక, కార్పొరేట్ వర్గాల దృష్టిలో గుడ్ ఫ్రైడేగా పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న 29 కార్మిక చట్టాల ద్వారా కల్పించబడుతున్న కనీస హక్కులను కూడా ఈ కొత్త కోడ్లు భంగం చేయడంతో కార్మికులకు భారీ నష్టమవుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.ఇకటివైపు, టిఎన్టియుసి ఆధ్వర్యంలో సింగరేణి భూమి బొగ్గ గనులపై ఈ కొత్త కోడ్ల వ్యతిరేకంగా పెద్ద స్థాయి దీక్షలు, నిరసనలు చేపట్టబోతున్నట్లు ఆనుకుని ఉంటుంది. దీక్షల తర్వాత ముసుక్కి కాని నిరసన కార్యక్రమాలు, సమ్మేళనాలు, బంద్ పంటీలు చేపట్టి, కేంద్ర ప్రభుత్వాన్ని మళ్లీ గట్టిగా ఒత్తిడికి తెచ్చే ప్రణాళికలో ఉన్నారు. కార్మికుల హక్కులు కాపాడుకోవడం కోసం ఐక్యంగా సమరశీల సమ్మేళనాలతో పోరాటం కొనసాగిస్తామని టిఎన్టియుసి నాయకులు తెలిపారు.

# కార్మిక వ్యతిరేక నోటిఫికేషన్ రద్దుకు ఐక్యంగా ఉద్యమించాలి

నర్సంపేట, నవంబర్ 23, ప్రభాతవార్త




దశాబ్దాలుగా కార్మికులు తమ రుధిరం చిందించి పోరాడి సాధించుకున్న కార్మికుల చట్టాలను రద్దు చేస్తూ కార్మిక వ్యతిరేకమైన నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేయడానికి నోటిఫికేషన్ విడుదల చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామనీ గుంపెల్లి మునీశ్వర్ అన్నారు.నర్సంపేట వ్యవసాయ మార్కెట్ గేటు ముందు ఆదివారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో లేబర్ కోడ్ ల నోటిఫికేషన్ పత్రాలను కార్మికులు దగ్ధం చేసిన అనంతరం మునీశ్వర్ మాట్లాడుతూ నూతన లేబర్ కోడ్లలో యూనియన్లు పెట్టకోకుండా, సమ్మె హక్కులను కాల రాయడం, పనిగంటలు పెంచడం,మినిమం వేజెస్ నిర్ణయించడంలో యాజమాన్యాల నిర్ణయానికి వదిలేయడం,కార్మిక సంక్షేమం కాలం రాయడం వంటి యాజమాన్య అనుకూల,కార్మిక వ్యతిరేక చట్టాలను అమలు చేయడానికి నోటిఫికేషన్ విడుదల చేయడం అంటే పేదలైన బహుజన కార్మికులను ,మనువాద అగ్రకుల పెట్టుబడి దారి కార్పొరేట్ శక్తులకు బానిసలుగా మార్చే కుట్రలో భాగమే అన్నారు. రైతు వ్యతిరేక చట్టాలను రైతాంగ ఉద్యమం ఎలా ప్రతిఘటించిందో కార్మిక వర్గం కూడా అదే స్ఫూర్తితో ఈ లేబర్ కోడ్ లను రద్దు చేసేదాకా ఐక్యం పోరాటాలు చేయాలనీ, ఏఐటీయూసీ అందుకు చొరవ చూపుతుంటూ కార్మికులకు పిలుపిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా నాయకులు ఇల్లందుల సాంబయ్య, బొల్లం ప్రసాద్, వ్యవసాయ మార్కెట్ హమాలి సంఘం పిడుగు మొగిళి, అడువ కుమారస్వామి, వైనాల సాయిలు,ఎలబోయిన రవి, ఒడెల కనకమల్లు, ముస్కు కుమార్, చిన్నాల సారంగం, రాజు తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన పెద్ది

నల్లబెల్లి,నవంబర్ 23,ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు బిజిని ఓదెలు కుమార్తె జయశ్రీ-శ్రీకర్ దంపతుల వివాహ వేడుకలకు హాజరైన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆ దంపతులను ఆదివారం ఆశీర్వదించారు. వీరి వెంట స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ చూపిన మార్గమే నేటికీ ఆదర్శం

**-రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ మధు పాక ఎల్లయ్య**

చెన్నారావుపేట, నవంబర్ 23, ప్రభాతవార్త



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చూపిన మార్గమే నేటికీ ఆదర్శంగా నిలుస్తుందని రాష్ట్ర ఉపాధ్యక్షులు మధుపాక ఎల్లయ్య అన్నారు.మండల కేంద్రంలో ఐకెపి కార్యాలయ ఆవరణంలో నర్మెట్ట యాదగిరి ఆధ్వర్యంలో మాదారపు మాణిక్యం అధ్యక్షతన అంబేద్కర్ యువజన సంఘం నూతన మండల కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మధు పాక ఎల్లయ్య జిల్లా అధ్యక్షులు మాంకాల యాదగిరి పాల్గొన్నారు. నూతన మండల అధ్యక్షులుగా మంచాల హరీష్, ప్రధాన కార్యదర్శి మేకల చందు, ఉపాధ్యక్షులు మంద చిన్ను, ఆకులపల్లి రవి, సాదరాజు, కోశాధికారి దిలీప్, కార్యదర్శులు బరిగెల మహేష్ రూపిక నటరాజ్ ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి అత్యంత బలమైన రాజ్యాంగాన్ని అందించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలన్నారు. అలాగే నూతన కమిటీ మరింత బలోపేతంగా పని చేయాలన్నారు. నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవం వేడుకల కరపత్రాలను ఆవిష్కరించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మందెల అరుణ్ కుమార్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు చిట్యాల బాబు, బర్ల దేవదాస్ కన్వినింగ్ కమిటీ బాధ్యులు ముఖ్య సలహాదారులు సాదు నరసింగరావు, రూపిక శ్రావణ్ కుమార్, సునీల్ కుమార్, మంచాల సదయ్య, మాదాసి కుమారస్వామి,ఆకలపల్లి ఉప్పలయ్య, రూపిక సుమన్, నవీన్,బాలజోజి,ఒంటరి రాములు తదితరులు పాల్గొన్నారు

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా శ్రీరామ్

నర్సంపేట,నవంబర్ 23,ప్రభాతవార్త

జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా పంజాల శ్రీరామ్‌ని నియమించడం జరిగింది.ఈ నియామక పత్రాన్ని ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బుట్టి శ్యామ్ యాదవ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు సోల్తి సారయ్య తెలిపారు.ఈ నియమకానికి సహకరించిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎమ్మెల్సీ ఆర్ కృష్ణయ్యకి, వర్కింగ్ ప్రెసిడెంట్ పులి శ్రీనివాస్ గౌడ్, ఉమ్మడి జిల్లా, వరంగల్ జిల్లా నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.



## 26న జరగబోవు మహా ప్రదర్శన ధర్నాలను జయప్రదం చేయండి

**-ప్రజా సంఘాల పిలుపు**

పర్వతగిరి, నవంబర్ 23,ప్రభాతవార్త



మండల కేంద్రంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి జిల్లా రమేష్ అధ్యక్షతన వహించగా ముఖ్యఅతిథిగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నమిండ్ల స్వామి విచ్చేసి మాట్లాడుతూ రైతులు వ్యవసాయ కార్మికులకు సమగ్ర రుణమాఫీ పథకాన్ని ప్రకటించాలన్నారు.మైక్రో ఫైనాన్స్ దోపిడీ నియంత్రించాలి రైతులకు వడ్డీ లేని రుణ పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయొద్దని నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని కనీస వేతనాల హక్కును రక్షించాలని కేంద్ర బడ్జెట్లో తగ్గించిన 87 వేల కోట్ల ఎరువుల సబ్సిడీని పునరుద్ధరించాలని రైతులకు వ్యవసాయ కార్మికులకు నెలకు పదివేల వృద్యాప్య పింఛన్ ఇవ్వాలని అన్నారు.మహిళలు బాలికలపై దౌర్జన్యాల అరికట్టాలి దళితులు ఆదివాసీలు మైనార్టీల హింసను అంతం చేయడానికి చట్టపరమైన నివారణ చర్యలు చేపట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ జిల్లా రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కన్వీనర్ మాదాసి యాకోబు, కెవిపిఎస్ మండల నాయకులు పోడేటి దయాకర్,గ్రామపంచాయతీ అంగన్వాడి వర్కర్స్ యూనియన్ సిఐటియు మండల కో కన్వీనర్ జిల్లా స్వరూప,ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ మండల అధ్యక్షులు నగరకంటి రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్యకు ప్రయత్నించిన మహిళను కాపాడిన కాజీపేట రైల్వే పోలీస్

నవంబర్23 కాజీపేట్ ప్రభాతవార్త



గ్రామం, దేశాయి పల్లి, మండలం, వీణవంక, జిల్లా, కరీంనగర్ కుచెందిన, ముసిపట్ల, పుష్పలత, భర్త, నారాయణరెడ్డి, ఆదివారం, ఉదయం 9,00 గంటల సమయంలో కుటుంబ కలహాల కారణంగా ఆమహిళ తన కుమార్తెకు తెలియజేయకుండానే,ఇంటి నుండి వెళ్లిన, పుష్పలత, కాజీపేట రైల్వే క్రూ క్యాబిన్‌లో ఆత్మహత్యకు ప్రయత్నించగా రైల్వే పోలీస్ గుర్తించి అదుపులోకితీసుకొని, వివరాలు సేకరించగా కుమార్తె, స్వరూప (994828978) అల్లుడు, రాజిరెడ్డికి (8019828520 ) ఫోన్ ద్వారా సమాచారం అందించి, పుష్పలతను, ఆమె కుమార్తెకు, అప్పగించిన,రైల్వే,పోలీస్ కాజీపేట,వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## మత్స్యకారుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**-నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

నర్సంపేట,నవంబర్ 23,ప్రభాతవార్త



మత్స్యకారుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. నియోజకవర్గ కేంద్రంలోని మాధన్నపేట చెరువులో చేప పిల్లలను ఆదివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదతో కలిసి ఎమ్మెల్యే దొంతి విడుదల చేశారు.మొత్తం 6 లక్షల 81 వేల చేప పిల్లలు విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని పెద్ద చెరువైన మాధన్నపేట మత్స్య సహకార సంఘంలోని ప్రతీ సభ్యుడు చేపల పెంపకంలో నైపుణ్యం పెంపొందించుకొని ప్రైవేట్ వ్యక్తులకు చేపల ఉత్పత్తిని అప్పగించకుండా వారే నిర్వహించాలని కోరారు. మొత్తం 11 లక్షల 50 వేల విలువైన చేప పిల్లలు విడుదల చేసినట్లు తెలిపారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ఆర్థికాభివృద్ధిలో మత్స్యోత్పత్తి చాలా కీలక పాత్ర పోషిస్తుందని, ఈరోజు చేప పిల్లలను చెరువులో వదిలించడం ద్వారా స్థానిక మత్స్యకారుల ఆదాయం పెరగడమే కాకుండా,ప్రజలకు పోషకాహార భద్రతను కూడా మెరుగుపరచడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు.ప్రభుత్వం చేపల పెంపకానికి అవసరమైన అన్ని రకాల సహాయాలు, ప్రోత్సాహకాలు అందిస్తోందని తెలిపారు .రైతులు, యువకులు,మహిళా సంఘాలు ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని,ఆదాయాన్ని పెంచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ రాంరెడ్డి , మత్స్యశాఖ జిల్లా అధికారి శ్రీపతి ,మార్కెట్ చైర్మెన్ పాలాయి శ్రీనివాస్, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## 356 సర్వేలోని భూములకి పట్టాలు అందించాలి

చెన్నారావుపేట,నవంబర్ 23,ప్రభాతవార్త



మండలంలోని చెన్నారావుపేట, ఖాదర్ పేరు, జోజిపేట గ్రామాలలో ఉన్న 356 సర్వేనెంబర్ గల అసైన్మెంట్ భూములకు పట్టాలు చేసి పాస్ బుక్స్ రైతులకు అందించాలని ఎంసిపిఐయు మండల కార్యదర్శి జన్ను రమేష్ అన్నారు.చెన్నారావుపేట ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1971 సంవత్సరంలో అప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ క్షేత్రములు ఏర్పాటు చేసి ఒక్కో రైతుకి నాలుగెకరాల 13 గుంటల వ్యవసాయ భూమి ఇచ్చి ఇచ్చి బావులు తవ్వించి వ్యవసాయం చేసుకొనుటకు ఎద్దుల బండి ఇచ్చారన్నారు. నివాసం ఉండుటకు ఇల్లు నిర్మాణం చేసి ఇచ్చారు.1979-80 సంవత్సరంలో రైతు పాస్ పుస్తకములు మంజూరు చేసిందన్నారు.ఆనాటి నుండి రైతులు వ్యవసాయం సేద్యం చేసుకుంటూ జీవన ఉపాధి కొనసాగిస్తున్నారు.గత 50 సంవత్సరాల నుండి రైతులు వ్యవసాయ భూమి సేద్యం చేస్తున్నారన్నారు.అలాంటి రైతులకు నేడు బ్యాంకులో గాని సహకార సంఘంలో గాని ఎలాంటి రుణాలు అందడం లేదన్నారు.ఇప్పటికైనా అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షాన నిలిచి తక్షణమే భూములకు సర్వే చేసి పట్టాలు అందివ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో కోరేమియా,అబ్బదాసి అశోక్, మొర్రి శ్రీను, రాజిరెడ్డి, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్ల పై వేటుకు సివిల్ సప్లై వెనకంజ..




- డీలర్ల పై అక్రమాలపై సివిల్ సప్లై మీనా వేషాలు
- డీలర్ల అవినీతి పై కొన"సాగుతున్న" సివిల్ సప్లై అధికారులు విచారణ.
- డీలర్ల అక్రమాలు కట్టడి చేయడంలో సివిల్ సప్లై అధికారులు భయపడుతున్నారా...?
- కూపన్లు అమ్మకాలు చేపట్టిన డీలర్ల పై చర్యలకు కాలయాపన ఎందుకు..?
- కూపన్ల తయారీ యాజమాన్యంపై చర్యలుకి శూన్యం..
- డీలర్ల అక్రమాలపై వినియోగదారులు గుర్రు..

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** సివిల్ సప్లై అధికారులు శుక్ర,వారం, శనివారం నాడు గోవిందరావుపేట మండలంలో రేషన్ షాపులను కూపన్ల తనిఖీ చర్యలో భాగంగా సుమారుగా 13 రేషన్ షాపులను, ఆహార భద్రత కూపన్లను పంపిణీ చేశారని, సివిల్ సప్లై అధికారులు విచారణలో తేలిందని విశ్వనీయ సమాచారం. పసర నాగారం గ్రామపంచాయతీ పరిధిలో ఆహార భద్రత కూపన్లపై జిల్లా సివిల్ సప్లై అధికారులు పూర్తిస్థాయిలో తనిఖీ నిర్వహించే క్రమంలో పసరా నాగారం చెందిన రేషన్ డీలర్ సివిల్ సప్లై అధికారులకు, ఆహార భద్రత కూపన్లు మండలానికి ఎవరి నుంచి వచ్చాయని, అధికారులు అడగగా సంబంధిత పసర గ్రామానికి చెందిన రేషన్ డీలర్ చరవాణి ద్వారా, మండలానికి సరఫరా చేసిన ప్రింటింగ్ ప్రెస్ యజమానితో మాట్లాడుతున్న సమయంలో సివిల్ సప్లై అధికారులు పూర్తి సమాచారం తీసు కున్నారని వినికిడి.మండలంలో ఆహార భద్రత కూపన్ల పంపిణీ విషయంలో ప్రభుత్వానికి సంబంధంలేని వ్యవహారంలో డీలర్లు సొంత నిర్ణయాలు తీసుకొని అడ్డంగా దొరికిపోయారు. పక్క జిల్లాకు చెందిన ఒక ప్రైవేటు ప్రింటింగ్ ప్రెస్ యజమానితో చేతులు కలిపి గత పది సంవత్సరాలుగా, ప్రతి సంవత్సరం దసరా పండుగను ఆసరా చేసుకొని సెప్టెంబర్ నెలను అదునుగా భావించి, ఈ అక్రమ సంపాదనకు తెర తీస్తున్నారు. సదరు ప్రింటింగ్ యజమాని రేషన్ డీలర్ కు కూపన్ బుక్కులకు ఒక్కంటికి ఐదు రూపాయల నుండి 8 రూపాయల వరకు తీసుకోగా సదరు డీలర్లు మాత్రం వినియోగ దారుల నుండి ఒక్కొక్కరికి 50 రూపాయల వరకు వసూలు చేయడంతో పాటు డబ్బులు లేవన్న వినకుండా ఫోన్ పేలు గూగుల్ పేలతో అదనపు సంపాదనకు అలవాటు పడిపోయారు. ఇటీవల వార్తాపత్రిక ప్రతినిధి కథనాలు వరుసగా రాయడంతో ఈ కుంభ కోణాన్ని వెలుగులోకి వచ్చింది.ఈ విషయం జిల్లా వ్యాప్తంగా చర్చనీ అంశంగా మారింది. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలలోనూ ఈ వ్యవహారం నడిచినందున సంబంధిత శాఖ జిల్లా ఉన్నతాధి కారులు బాధ్యతాయుతంగా జోక్యం చేసుకొని విచారణను ప్రారంభించారు. ఇప్పటికే కొన్ని షాపులను తనిఖీ చేయడంతో పాటు కూపన్ల విషయంలో డబ్బులు ఇచ్చిన వినియోగదారులను సైతం విచారించినట్లుగా గ్రామాల్లో పేర్కొంటున్నారు. పూర్తిస్థాయిలో రేషన్ షాపుల విచారించిన తర్వాత విషయాన్ని జిల్లా కలెక్టర్ ముందు ఉంచడంతోపాటు శాఖా పరమైన చర్యలు ఉంటాయని పేర్కొంటున్నారు. ఇప్పటికే మరికొందరు షాపు యజమానులు మండలానికి అధికారులు వస్తున్నారు అంటేనే ఫోన్లు స్విచ్ ఆఫ్ పెట్టుకొని షాపులకు తాళాలు వేసి అందుబాటులో ఉండకుండా వెళుతున్నారనీ వినియోగ దారులు పేర్కొంటున్నారు. వినియోగ దారుల నుండి గత పది సంవత్సరాలుగా సంపాదించిన అక్రమ సంపాదనను కక్కించాలని భవిష్యత్తులో రేషన్ డీలర్లు ఇలాంటి చర్యలకు పాల్పడకుండా ప్రభుత్వం విధించే శిక్షలు ఉండాలని మండల ప్రజలు కోరుతున్నారు.డీలర్ల అక్రమాలు కట్టడి చేయడంలో సివిల్ సప్లై అధికారులు భయపడుతున్నారా...?ప్రభుత్వం అనుమతి లేకుండా రేషన్ కార్డు విక్రయించిన రేషన్ డీలర్ల పై వేటుకు సివిల్ సప్లై శాఖ ఎందుకు వెనకంజ వేస్తోందని ప్రజల్లో చర్చ జరుగుతోంది.కూపన్ల విక్రయాలు చేపట్టిన డీలర్ల అక్రమాలపై సివిల్ సప్లై శాఖ మీనా వేషాలకి





కారణమేంటని సివిల్ సప్లై శాఖ జిల్లా అధికార యంత్రాంగాన్ని ప్రజల ప్రశ్నిస్తున్నారు. గత కొద్దిరోజులుగా పతాక శీర్షికలో అక్రమాలు వెలుగులోకి వచ్చిన డీలర్ల అవినీతి పై కొన"సాగుతున్న" సివిల్ సప్లై అధికారులు విచారణ ఇంకెన్ని రోజులు సాగదీస్తారని ప్రజలు అంటున్నారు.డీలర్ల అక్రమాలు కట్టడి చేయడంలో సివిల్ సప్లై అధికారులు డీలర్లకు భయపడుతున్నారా...? అనే ప్రశ్నలుప్రజలు లేవనెత్తుతున్నారు.కూపన్లు అమ్మకాలు చేపట్టిన డీలర్ల పై చర్యలకు కాలయాపన ఎందుకని, కూపన్ల తయారీ యాజమాన్యంపై ఇప్పటికి చేపట్టిన చర్యలు శూన్యమని,డీలర్ల అక్రమాలపై విచారణ నత్తనడకన సాగదీస్తున్న సివిల్ సప్లై శాఖ అధికార యంత్రాంగంపై రేషన్ లబ్ధిదారులు ఆగ్రహంగా ఉన్నారు.

# 163 వ జాతీయ రహదారి పై దుమ్ముతో ప్రమాదమే

### కాంట్రాక్టర్ నిరక్ష్యం ఈ రహదారి గుంతలమయం

### రహదారి పక్కన ఉన్న ఇండ్లలో ఉండలేకపోతున్న ప్రజలు

గోవిందరావుపేట ప్రభాతవార్త. గ్రామంలో163 వ జాతీయ రహదారి వెంట దుమ్ము లేస్తోంది చూస్తున్నారా అని పసర గ్రామ ప్రజలు అడుగుతున్నారు. మండలంలోని పసర గ్రామంలో 163 వ జాతీయ రహదారి వెంట పి ఎస్ ఆర్ గార్డెన్ సమీపంలో లోతైన గుంటను ఏర్పడి వాహనాలు పడిపోతున్నాయని ఆ ప్రాంతంలో విపరీతంగా దుమ్ములేస్తోందని ప్రజలు ఎన్.హెచ్ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రతిరోజు ద్విచక్ర వాహనదారులు దుమ్ములో గోతులు కనిపించక పడి గాయాలపాలు అవుతున్నారని అంటున్నారు. మరి లోతైన గుంతలలో కొంతమేర మట్టి పోసి ఉన్నప్పటికీ ఇసుక లారీలు వాహనాల రద్దు ఎక్కువగా ఉండటం వల్ల విపరీతంగా దుమ్ము లేచి సమీప నివాస గృహాల లో ఉండలేని పరిస్థితులు నెలకొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాక గ్రామం పడి ఉన్న జాతీయ రహదారి మధ్యలో ఉన్న సెంట్రల్ లైటింగ్ డివైడర్ రెండు వైపులా ఇసుక పేరుకుపోయి చిన్న వాహనాలు స్లిప్ పై యజమానులు గాయపడుతున్నారు. డివైడర్లకు రెండు వైపులా ఉన్న మట్టిని తొలగించి ప్రమాదాలను నివారించాలని కూడా విజ్ఞప్తి చేస్తున్నామని అంటున్నారు. అధికారులు పట్టించుకోకుంటే ఆందోళన రాస్తారోకో చేస్తామని బాధితులు హెచ్చరిస్తున్నారు. సంబంధిత శాఖ అధికారులు జిల్లా కేంద్రాలకే పరిమితమై వేతనాలు తీసుకుంటున్నారని రహదారిని పర్యవేక్షించడం లేదని వాహనదారుల ఇబ్బందులను పట్టించుకోవడంలేదని బాధితులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జాతీయ రహదారి అధికారులు వెంటనే స్పందించి సత్వర చర్యలు చేపట్టాలని, వృత్తిరీత్యా చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని తాము కూడా పనిచేస్తున్నామన్న భావనను ప్రజల్లో కలిగించాలని కోరుతున్నామని అంటున్నారు. ఇకనైనా అధికారులు స్పందిస్తారో లేదో వేచి చూడాల్సిందే. స్పందన కరువైతే ఆందోళన తప్పదు అంటున్నారు.



# ములుగు వార్త

## ప్రజా ప్రభుత్వంలో ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి

**సయ్యద్ హుస్సేన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు.**



**వెంకటాపురం ప్రభాత వార్త.** వెంకటాపురం మండలంలోని పాలెం గ్రామం నుండి ఆర్ అండ్ బి రోడ్డు 90 లక్షల రూపాయలతోటి గోదావరి పాయ వరకు నిర్మించే రోడ్డుకు భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమం వెంకటాపురం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ రోడ్డు శాంక్షన్ అవ్వడం వల్ల ప్రజలు రైతులు చాలా సంతోషంగా ఉన్నారు. రైతు వారిగా పొలం పనులకు ఉపయోగపడే విధంగా ఉంటుందని అన్నారు.ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో వెంకటాపురం మండలం దిన దిన అభివృద్ధి జరుగుతుందని మండల నాయకులు అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో వెంకటాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, పిఎసిఎస్ చైర్మన్ సిహెచ్ మోహన్ రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దూడ సురేష్, కొప్పుల వెంకటేశ్వర్లు, గిరి, ప్రసాదు, చిరంజీవి,వెంకటేష్, పండ జయబాబు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

## ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఎన్నిక అయినా పైడకుల అశోక్

మంగపేట నవంబర్53, ప్రభాతవార్త.



రెండవ సారి ములుగు జిల్లాకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా హన్మకొండ లోని సుబేదార్ లో అశోక్ నివ్వాస వద్ద ఆదివారం రోజున అల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ ప్రకటన చేసిన జాబితా లో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా రెండవ సారి ఎన్నిక అయినా డైనమిక్ లీడర్ ప్రజా నాయకులు పైడకుల అశోకన్నని మర్యాద పూర్వకంగా కలిసి శాలువా తో సత్కారించి స్వీట్ తినిపించి శుభా కాంక్షలు తెలిపారు . మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి అన్నారు . ఈసందర్భంగా నిజాయితీ, నిబద్ధతతో కాంగ్రెస్ పార్టీకి కష్టకాలంలో అండగా నిలబడి ములుగు గడ్డ మీద కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగుర వేసిన అశోక్ గారికే మళ్ళీ పట్టం కట్టిన ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ అన్నా అంటే నేనున్నా అనే ధైర్యం తో అనుక్షణం ప్రజా హితం అయ్యి నిరంతరం ప్రజల మధ్యలో ఉండే నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కుటుంబ సభ్యులుగా భావించి కంటికి రెప్పలా కాపాడుకునే నాయకుడికి రెండవ సారి అధ్యక్షులు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి రేవంతన్నకి మంత్రి సీతక్కకి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు, జిల్లా ప్రచార కార్యదర్శి కోడం బాలకృష్ణ, మాజీ మల్లూరు దేవస్థానం చైర్మన్ పురుషోత్తం, సీని యర్ నాయకులు గంగినేని శేషగిరి, ఆకు పవన్ తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ డివిజన్ పరిధిలోని సర్పంచ్ ఎన్నికల రిజర్వేషన్లు వెల్లడించిన అధికారులు

**పెద్ద అడిశర్లపల్లి, 23 నవంబర్ ప్రభాతవార్త:**
దేవరకొండ డివిజన్ పరిధిలోని సర్పంచ్ ఎన్నికల రిజర్వేషన్లను ఆర్డీవో కార్యా లయంలో ఆదివారం నాడు ఆర్డిఓ రమణారెడ్డి నియోజకవర్గ ప్రజా ప్రతినిధుల సమక్షంలో గ్రామాల వారిగా రిజర్వేషన్లను వెల్లడించడం జరిగింది, మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో వార్డు నెంబర్ల రిజర్వేషన్లను స్థానిక నాయకుల సమక్షంలో ఎంపీడీవోలు వెల్లడించడం జరిగింది, దేవరకొండ డివిజన్ పరిధిలోని 9 మండలాలు దేవరకొండ, గుండ్లపల్లి, గుడిపల్లి, నేరేడుగొమ్ము, చందంపేట, చింతపల్లి, గుర్రంపోడు, పీఏ పల్లి, కొండమల్లేపల్లి మండలాలకు సంబంధించిన 269 గ్రామాలకు సంబంధించిన సర్పంచుల రిజర్వేషన్లను ఆర్డీవో రమణారెడ్డి వెల్ల డించారు, మండలాల వారిగా రిజర్వేషన్ వివరాలు 1.దేవరకొండ మండలం లోని మొత్తం గ్రామపంచాయతీలు 41ఎస్టి మహిళ 10ఎస్టి జనరల్11ఎస్సీ మహిళ 2ఎస్సీ జనరల్ 3బీసీ మహిళ 1బీసీ జనరల్ 1ఓసి మహిళ6ఓసి జనరల్ 72.చింతపల్లి మండలం లోని మొత్తం గ్రామ పంచాయతీలు 36ఎస్టి మహిళ 4ఎస్టి జనరల్5ఎస్సీ మహిళ 3ఎస్సీ జనరల్ 3బీసీ మహిళ 3బీసీ జనరల్ 4ఓసి మహిళ7ఓసి జనరల్ 73.పీఏపల్లి మండలం లోని మొత్తం గ్రామపంచాయతీలు 25ఎస్టి మహిళ 4ఎస్టి జనరల్6ఎస్సీ మహిళ 1ఎస్సీ జనరల్ 2బీసీ మహిళ 1బీసీ జనరల్ 2ఓసి మహిళ4 ఓసి జనరల్ 54.చందంపేట మండలం లోని మొత్తం గ్రామపంచాయతీలు 30ఎస్టి మహిళ 7ఎస్టి జనరల్8ఎస్సీ మహిళ 2ఎస్సీ జనరల్ 2బీసీ మహిళ 0బీసీ జనరల్ 1ఓసి మహిళ5 ఓసి జనరల్ 55.నేరడుగొమ్ము మండలం లోని మొత్తం గ్రామపంచాయతీలు 21ఎస్టి



మహిళ 6ఎస్టి జనరల్8ఎస్సీ మహిళ 1ఎస్సీ జనరల్ 1బీసీ మహిళ 0 బీసీ జనరల్ 0ఓసి మహిళ2 ఓసి జనరల్ 36.గుండ్లపల్లి మండలంలోని మొత్తం గ్రామపంచాయతీలో 39 ఎస్సీ మహిళా 3ఎస్సీ జనరల్ 4 ఎస్టి మహిళ 8ఎస్టి జనరల్ 8బీసీ మహిళ 1బీసీ జనరల్ 1ఓసి మహిళ 7 ఓసి జనరల్ 77. గుర్రంపోడు మండలంలో మొత్తం గ్రామపంచాయతీలు 37ఎస్సీ మహిళా 4ఎస్సీ జనరల్ 4 ఎస్టి మహిళ 1ఎస్టీ జనరల్ 1బీసీ మహిళ 5బీసీ జనరల్ 5ఓసి మహిళ 8ఓసి జనరల్ 98.గుడిపల్లి మండలంలోని మొత్తం గ్రామపంచాయతీలో 12ఎస్సీ మహిళా 1ఎస్సీ జనరల్ 2ఎస్టి మహిళ 1ఎస్టీ జనరల్ 1బీసీ మహిళ 0బీసీ జనరల్ 1ఓసి మహిళ 3ఓసి జనరల్ 39.కొండమల్లేపల్లి మండలం లోని మొత్తం గ్రామపంచాయతీలు 27ఎస్టి మహిళ 7ఎస్టి జనరల్9ఎస్సీ మహిళ 1ఎస్సీ జనరల్ 2బీసీ మహిళ 1బీసీ జనరల్ 1ఓసి మహిళ2ఓసి జనరల్ 4మొత్తం 269 స్థానాలకు గాను రిజర్వేషన్ల అధికారులు వెల్లడించడం జరిగింది

# మహిళ సాధికారతే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

### కాయితి జితేందర్ రెడ్డి



**చింతపల్లి (పి.ఏ. పల్లి) నవంబరు 23ప్రభాత వార్త:** మహిళ సాధికారతే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని తీదేడు మాజీ తాజా సర్పంచ్ కాయితీ జీతేందర్ రెడ్డి అన్నారు.ఆదివారం మండల పరిధిలోని తీదేడు(వెంకటంపేట)గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో మహిళ సంఘ సబ్యులకు,మహిళలకు ఆయన ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ లు కాయితి జితేందర్ రెడ్డి, దాసరి శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం గొప్ప ముందడుగు అని తెలిపారు. మహిళ సాధికారతే ప్రజా ప్రభుత్వం ధ్యేయమని ఇందిరమ్మ చీరలు తెలంగాణ సంస్కృతి చిహ్నమని అన్నారు. తెలంగాణా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మహిళ శక్తి కార్యక్రమాలు,ఇందిరమ్మ చీరలు,గృహ లక్ష్మి,వంటి పథకాలతో ప్రజా ప్రభుత్వం మహిళల కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని తెలిపారు.ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అశోక్ కుమార్ ,మహిళా సంఘం సభ్యులు,గంటేల ఇందిరమ్మ,పంబల జ్యోతి,తీదేడు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివర్ల శంకర్ యాదవ్,షైక్ బాలేమియా,సందే లక్ష్మయ్య,దాసరి ముత్తయ్య,ఐతమోని వెంకటయ్య,గంటేల చంద్రయ్య, మహిళ సంఘ సభ్యులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు

# చిట్యాల మండల పంచాయతీల రిజర్వేషన్లు ఖరారు

**చిట్యాల రూరల్, నవంబర్ 23, ప్రభాతవార్త**
చిట్యాల మండలంలోని పద్దెనిమిది గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు సభ్యుల రిజర్వేషన్లను ఆదివారం ఖరారు చేసినట్లు ఎంపీడీఓ జయలక్ష్మి తెలిపారు. నూతన రిజర్వేషన్ గజెట్ ప్రకారం గ్రామాల వారీగా కేటా యింపులు ఈ విధంగా ఉన్నాయి.జనరల్ రిజర్వేషన్ గ్రామ పంచాయతీలుగా ఏపూరు, ఆరేగూడెం, చిన్నకాపర్తి, వనిపాకల, వెలిమినేడు గ్రామాలను కేటాయించారు.జనరల్ మహిళ రిజర్వేషన్ గా గుండ్రాంపల్లి, పేరేపల్లి, పిట్టంపల్లి, సుంకేనపల్లి గ్రామాలు ఉన్నాయి.ఎస్సీ జనరల్ రిజర్వేషన్లుగా బోంగోనిచెర్వు, తాళ్లవెల్లెంల గ్రామాలు, ఎస్సీ మహిళ రిజర్వేషన్ గా



వట్టిమర్తి గ్రామం ఖరారైంది.బీసీ జనరల్ రిజర్వేషన్ కింద నేరడ, పెద్దకాపర్తి, బోయగుబ్బ గ్రామాలు, బీసీ మహిళ రిజర్వేషన్ గా ఎలికట్టె, ఉరుమడ్ల, వెంబాయి గ్రామాలు ఉన్నాయి.మొత్తం 18 పంచాయతీలలో ఎస్సీలకు 3, బీసీలకు 6, జనరల్‌కు 9 గ్రామాలను కేటాయించగా, వీటిలో 8 గ్రామాలకు మహిళ రిజర్వేషన్లు వర్తించినట్లు అధికారులు తెలిపారు.

# కట్టంగూరు మండల సర్పంచుల రిజర్వేషన్ ఖరారు

**కట్టంగూర్, నవంబర్ 23, ప్రభాతవార్త,** మండలంలోని 22 గ్రామపంచాయతీ లకు సంబంధించిన సర్పంచ్ లకు సంబంధించిన రిజర్వేషన్లు ఎట్టకేలకు ఖరారు అయ్యాయి. మేజర్ గ్రామ పంచాయతీ అయిన కట్టంగూర్ సర్పంచి స్థానం జనరల్ మహిళలకు రిజర్వ్ అయింది. అదేవిధంగా మండలంలోని పందెనపల్లి, బొల్లేపల్లి, దుగినెవెల్లి, గార్లబాయి గూడెం, నల్లకుంటబోళ్లు, నారగూడెం గ్రామపంచాయతీలో జనరల్ అయ్యాయి. భాస్కర్లబాయి, ఇస్మాయిల్ పల్లి, కట్టంగూర్, ముత్యాలమ్మ గూడెం, పామనగుండ్ల గ్రామపంచాయతీలు జనరల్ మహిళలకు కేటాయించ బడ్డాయి. కలిమెర, కురుమర్తి గ్రామ పంచాయతీలు ఎస్సీ మహిళలకు, చెరువు అన్నారం, మునుకుంట్ల, రామచంద్రపురం గ్రామపంచాయతీలు ఎస్సీ జనరల్ గా రిజర్వ్ అయ్యాయి. అదేవిధంగా ఈదులూరు, మల్లారం, పిట్టంపల్లి గ్రామపంచాయతీలు బిసి మహిళలకు రిజర్వ్ అయ్యాయి. అయిటిపాముల, ఎరసానిగూడెం పరడ గ్రామపంచాయతీలు బీసీ జనరల్ కు రిజర్వు అయ్యాయి.

# కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



**నార్కెట్ పల్లి ప్రభాతవార్త నవంబర్ 23** మండలంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు శనివారం నార్కట్పల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో షాది ముబారక్ మరియు కళ్యాణ లక్ష్మి చెట్లను స్థానిక శాసనసభ్యులు వేముల వీరేశం అందజేశారు. ఏపీ లింగోటం గ్రామానికి చెందిన వివిధ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన కార్యక్రమంలో మాజీ చెరువుగట్టు దేవాలయం డైరెక్టర్ గడ్డం పశుపతి, గద్దగూటి యాదగిరి, మేడ బోయిన ఐలయ్య, చేరుకు నాగరాజు,తండా సైదులు,ఆంజనేయులు, గోరేమియా,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఏటూర్‌నాగారం వార్త

# పంచాయితీ ఎన్నికల నిర్వహణకు రిజర్వేషన్లు ఖరారు

**ప్రభాతవార్త ఏటూర్ నాగారం నవంబర్ 23;**
ఏ టూర్ నాగారం మండలంలోని 12 గ్రామపంచాయతీలకు పంచాయితీ ఎన్నికల నిర్వహణకు అధికారులు ఈ క్రింది విధంగా రిజర్వేషన్లు ఖరారు చేశారు 1 అల్లం వారి ఘన్పూర్ ఎస్టి మహిళ 2 చల్పాక ఎస్టి జనరల్ 3 చిన్న బోయినపల్లి ఎస్టీ జనరల్ 4 ఏటూర్ నాగారం జనరల్ మహిళా.5 కోయగూడ ఎస్టి మహిళ .6 ముల్లకట్ట ఎస్టీ జనరల్.7 రామన్నగూడెం జనరల్.8 శంకరాజు పల్లి జనరల్. 9 రొయ్యూరు ఎస్సీ జనరల్.10 షాపల్లి ఎస్టీ జనరల్.11 శివా పూర్ ఎస్టీ మహిళ.12 కొండాయి ఎస్టి మహిళ గా రిజర్వేషన్లు ఖరారు చేశారు. అదేవిధంగా ఏటూరు నాగారం మండల కేంద్రంలోని16 వార్డులను ఈ క్రింది విధంగా రిజర్వేషన్లు ఖరారు చేశారు. 1 వ వార్డ్ జనరల్ .2 వ వార్డ్ జనరల్. 3వ వార్డ్ బీసీ జనరల్ 4వ వార్డ్ జనరల్ 5వ వార్డ్ ఎస్సీ జనరల్ 6వ వార్డ్ జనరల్ 7 వ వార్డ్ ఎస్సీ జనరల్ 8వ వార్డ్ జనరల్ 9వ వార్డ్ బీసీ జనరల్ 10వ వార్డ్ ఎస్టి జనరల్ 11వ వార్డ్ ఎస్సీ మహిళ 12వ వార్డ్ ఎస్టి మహిళ 13వ వార్డ్ జనరల్ మహిళ 14వ వార్డ్ ఎస్టీ జనరల్ 15వ వార్డ్ జనరల్ 16వ వార్డు జనరల్ గా రిజర్వేషన్లు ఖరారు చేశారు.

# బాబా దేవాలయంలో ఘనంగా సత్యసాయి 100 వ జయంతి వేడుకలు

**ప్రభాతవార్త ఏటూరునాగారం, నవంబరు 23 :**
మండల కేంద్రంలోనిశ్రీ శిర్డీ సాయిబాబా దేవాలయంలో ఆదివారం



శ్రీ సత్యసాయి 100వ జయంతి వేడుకలు దేవాలయ కమిటీచైర్మన్ పెండ్యాల ప్రభాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు జరిపారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు దీపక్ పాండ్యా ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం కేక్ కట్ చేసి సీట్లు పంపిణీ చేశారు అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వసంత రమేష్ గురుస్వామి అయ్యప్ప ఆలయ కమిటీ చైర్మన్ బొలుసానీ గౌరిశంకర్, కాత యాదగిరి, వెలగందుల మాధవ్ , చింత కుంట్ల మైనర్ బాబు, జూపాక అర్జున్,మాదరి నర్సింగరావు, చంద కళ్యాణ్, బత్తుల సమ్మయ్య, ముక్కెర బిక్షపతి, మహిళా భక్తులు పాల్గొన్నారు.

# నేడు చెక్కుల పంపిణీ

### హాజరు కానున్న మంత్రి సీతక్క

### కర్రీ నాగేంద్ర బాబు



**మంగపేట నవంబర్23, ప్రభాతవార్త.** మంగపేట మండల కేంద్రం లోని రైతు వేదిక వద్ద సోమవారం మధ్యాహ్నం 2గంటలకు రాష్ట్ర ప్రభుత్వం నుండి ఆడబిడ్డల పెళ్లికి గాను చిరు కనుక గా ఇస్తున్న లక్ష నూట పదహారు రూపాయలు (కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ )చెక్కులను లబ్ధి దారులకు ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క విచ్చేసి అందించ నున్నారు అదేవిధంగా మధ్యాహ్నం 3 గంటలకు పండుగలకు, పెళ్ళిండ్లకు అనవాయితీ వస్తున్న సాంప్రదయం గా ఆడబిడ్డ లకు చీర (సారె ) ను పెట్టడం తెలుగింటి సంప్రదాయం గా ఇందిరమ్మ మహిళా శక్తి పేరిట 18 సంవత్సరాల నుండి వున్నా ప్రతి మహిళా సోదరిమనులకు చీరను పంచనున్నరు కావున మండలం లోని ప్రజలు హాజరు కావాలని కోరారు.

# రోడ్లపైనే వ్యాపారాలు

పార్కింగ్ స్థలాలు లేకపోవడంతో ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలుపుదరడ్డీ సమయంలో ట్రాఫిక్ సమస్యట్టించుకోని పోలీసు, మున్సిపల్ అధికారులు
(పరకాల ప్రభాత వార్త)



అసలే అంతంత మాత్రాన ఉండే రోడ్లు.. ఆపై ఫుట్ పాత్ ల ఆక్రమణ తో తరచూ ట్రాఫిక్ సమస్యలతో పాటు పాదాచారులు , వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.పరకాల పట్టణ ప్రధాన రహదారి ఇరువైపుల ఉన్న ఫుట్ పాత్ లు ఆక్రమణలకు గురవుతున్నాయి. దీంతో ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. ప్రదాన రహదారులకు ఇరువైపుల ఫుట్పాత్ లను ఆక్రమించుకుని వ్యాపారాలు కొనసాగించడంతో ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. బస్టాండ్ చౌరస్తా, వెల్లంపల్లి, హుజురాబాద్, జయా దియేటర్ రోడ్డు ప్రాంతాల్లో దర్జాగా ఫుట్పాత్ లను ఆక్రమించి వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. ఫుట్పాత్ లు పాదాచారుల రాకపోకల కోసం కేటాయిస్తారు. అయితే ఈ ఫుట్పాత్ స్థలాల్లో తత్కాలికంగా చిరువ్యాపారలను ప్రారంభిస్తూ ఏకంగా బందోబస్తుగా షెడ్లు ఏర్పాటు చేసుకుని వ్యాపార కేంద్రాలను కొనసాగిస్తున్నారు.దీంతో రోడ్లు కుదించుకు పోయి తరచూ ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. ఉదయం, సాయంత్రం వేళల్లో రోడ్లపై ట్రాఫిక్ కిక్కిరిసిపోతోంది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రధాన రహదారులకు ఇరువైపులా ఫుట్ పాత్ లపై పక్కగా షెడ్లు వెలుస్తున్నాయి. స్థానిక ప్రజాప్రతినిధులు అండదండలతోనే ఫుట్పాత్ వ్యాపారాలు వెలుస్తున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఫుట్పాత్ వ్యాపారులను ఏర్పాటు చేసుకుంటున్న అధికారులు మాత్రం ఇటువైపు కన్నెత్తి చూడటం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. పైగా ఫుట్పాత్ లపై వెలుస్తున్న షెడ్ల నిర్మాణాలకు విద్యుత్ మీటర్లు, ప్రారంభోత్స వాలకు ప్రజా ప్రతినిధులు హాజరు కావడం ఎంతవరకు సమంజసమని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఫుట్పాత్ వ్యాపారాల కట్టడికి తగిన చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.




## పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లు ఖరారు.

.!పరకాల నవంబర్ 23 (ప్రభాత వార్త)

ఎట్టకేలకు గ్రామ పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లను ఆదివారం అధికారులు ప్రకటించారు. మండలంలోని పలు గ్రామాలకు సంబంధించిన సర్పంచ్ రిజర్వేషన్‌లను ఖరారు చేశారు. మండలంలో మొత్తం 10 గ్రామ పంచాయతీలు ఉండగా మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ మొత్తం 4 గ్రామాల్లో సర్పంచ్ పదవులకు సీట్లు కేటాయించడం విశేషం. మిగతా సీట్లను ఎస్సి , బీసీ,జనరల్ గా కేటాయించారు.మండలంలోని గ్రామాల వారీగా రిజర్వేషన్లు ఇలా ఉన్నాయి.. అలియాబాద్ (జనరల్), కామారెడ్డి పల్లి (జనరల్ మహిళ), పోచారం (బిసి జనరల్), వెల్లంపల్లి (ఎస్సి), నాగారం (బిసి మహిళ), పైడిపల్లి (ఎస్సి జనరల్), మల్లక్క పేట (ఎస్సి మహిళ), వెంకటాపూర్ (జనరల్), హైబోత్ పల్లి (జనరల్),లక్ష్మీ పురం (జనరల్ మహిళ)డ్రా పద్ధతి ద్వారా మహిళా వార్డు రిజర్వేషన్లు ఖరారు... స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా రిజర్వేషన్‌లను ఖరారు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓ నేపథ్యంలో పరకాల మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ వార్డుల రిజర్వేషన్ల కోసం డ్రా ప్రక్రియను ఆదివారం నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో విమల ఆధ్వర్యంలో మండల పరిధిలోని 10 గ్రామ పంచాయతీలకు చెందిన ఎస్సి, ఎస్టీ, బీసీ, మహిళా వార్డు స్థానాలను పారదర్శకంగా లాటరీ (డ్రా) ద్వారా ఖరారు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ నాయకులు పాల్గొని డ్రా ప్రక్రియను పరిశీలించారు.

## బహుజన వర్గాల వెలుగు రేఖ ఆర్ఎస్

ప్రవీణ్ కుమార్53వ డివిజన్ కార్పొరేటర్ సోదా కిరణ్
నవంబర్ 23, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్



:ఆదివారం బాలసముద్రంలోని భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయం నందు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఐపీఎస్ అధికారి ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. మొదట కేక్ కట్ చేసి మాజీ కార్పొరేటర్ మేకల బాబురావుకు తినిపించారు. అనంతరం ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సోదా కిరణ్ మాట్లాడుతూ, ఐపీఎస్ అధికారిగా ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ పోలీసు విభాగం ద్వారా రాష్ట్రానికి ఎంతో సేవ చేశారని అన్నారు. కేసీఆర్ హయాంలో వారి మార్గనిర్దశంలో గురుకులాల అభివృద్ధికి విశేషమైన కృషి చేశారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ పార్టీకి వెన్నెముకగా ఉన్నారని, ప్రజా సమస్యలపై పార్టీ తరపున పోరాడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కుసుమ లక్ష్మీ నారాయణ, నాయకులు సల్వాజీ రవీందర్ రావు, ఆర్ కే నరేంద్ర, సూరాసి మహేష్, మంద సృజన్ కుమార్, రాజు, శివ ప్రసాద్, అన్వర్, ఖదీర్, ఇర్షాద్, షకీల్, అహ్మద్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## పలువివాహ వేడుకల్లో పాల్గొన్న జంగా,రాఘవరెడ్డి

నవంబర్23 కాజీపేట్ మండలం(ప్రభాతవార్త

)భీమారంలోని డీవీఆర్ గార్డెన్స్ లో జక్కుల శ్రీనివాస్ యాదవ్‌రజిత కుమార్తె హిమజ్యోతివివాహంలో.హంటర్ రోడ్ లోని కోడం కన్వెన్షన్ జిలుకర శ్రీనాథ్అలివేలు,కుమార్తె నవ్యశ్రీ వివాహంలో,మడికొండలోని రెడ్డి కన్వెన్షన్ హాల్,భీమనాథ్,శ్రీనివాస్‌రమాదేవి,కుమార్తె శృశుత వివాహంలో,రాంపూర్లోని వినాయక కన్వెన్షన్ హాల్లో పిన్నపురెడ్డి వేమన్ రెడ్డి కవిత,కుమార్తె సాయి రమ్య వివాహంలో పాల్గొని నూతన వధు వరులకు శుభాకాంక్షలు తెలిపి అక్షింతలతో ఆశీర్వదించిన తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్,జంగా.రాఘవరెడ్డిహంటర్ రోడ్ లోనిసీఎస్ ఆర్(పారడమ్స్) గార్డెన్స్ లో బచ్చు ప్రకాష్ రావురమాదేవి కుమార్తె మోనివివాహంలో,జంగా.రాఘవరెడ్డి వారి,సతీమణి,జంగా.సుజాతరెడ్డితో కలిసి పాల్గొని నూతన వధు వరులకు శుభాకాంక్షలు తెలిపి అక్షింతలతో ఆశీర్వదించారు.

## కాంగ్రెస్,టీడీపీ పార్టీల నుండి బిఆర్ఎస్ లో చేరికలు

గులాబి కండువా కప్పి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే
పరకాల నవంబర్ 23 (ప్రభాత వార్త)



పరకాల నియోజకవర్గం ఆత్మకూరు మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్,టీడీపీ నాయకులు ఆ పార్టీలకు రాజీనామా చేసి పరకాల మాజీ శాసనసభ్యుడు చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు.వారికి గులాబీ కండువాకప్పి మాజీ ఎమ్మెల్యే పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ధర్మారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజలు గమనిస్తున్నారని,వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు.బిఆర్ఎస్‌లో చేరిన వారంతా కలిసి మెలిసి పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని కోరారు.కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో రోజురోజుకు వ్యతిరేకత పెరుగుతుంది. పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పదేండ్ల పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని, అడగకముందే ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి నడిపిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని ఈ సందర్భంగా పార్టీలో చేరిన నేతలు అన్నారు. ప్రజలంతా కేసీఆర్ పాలననే కోరుకుంటున్నారన్నారు.భారాసలో చేరిన వారిలో టీడీపీ మండల అధ్యక్షులు గోనె మధుకర్,కాంగ్రెస్ నాయకులు కో ఆప్షన్ సభ్యులు అన్నం రాజు,నాయకులు అన్నం మొగిలి,నామాని యాదగిరి,మారేడుగొండ సత్యనారాయణ తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బొల్లోజు కుమారస్వామి,మాజీ సర్పంచ్ సావు రాజేశ్వర్ రావు,గ్రామ పార్టీ అధ్యక్షులు రాయరాకుల రవీందర్,కార్యదర్శి మోతే రమేష్,మాజీ సొసైటీ చైర్మన్ నాగనబోయిన సాంబయ్య,సొసైటీ మాజీ డైరెక్టర్ లకిడే శివరామ్,యూత్ నాయకులు వేల్పుల గణేష్ పాల్గొన్నారు.

## పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన,ఓబీసీ ప్రధానకార్యదర్శి తోట్ల.రాజు,యాదవ్

నవంబర్23 కాజీపేట్ మండలం(ప్రభాతవార్త)

కాజీపేట మండల్ 46డివిజన్ నందు రాంపూర్ కిచెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మునిగాల ప్రభాకర్,అన్నయ్య ఏలియా,ప్రమాదస్తం మరణించగా వారి పార్థివదేహానికి పూలమాలేసి నివాళులర్పించిన మాజీ కార్పొరేటర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ ప్రధాన కార్యదర్శి తోట్ల రాజు యాదవ్ రాంపూర్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు అధ్యక్షులు వేల్పుల బిక్షపతి 44 డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ రాజారావు స్వామి యూత్ అధ్యక్షుడు విక్కీ కాంగ్రెస్ నాయకుడు శిలుముల వెంకటస్వామి వసుకుల శీను నవీన్ యాదవ్ చిలుకూరి అశోక్ మునిగల బిక్షపతి సంద్ర కుమార్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం అభివృద్ధి

ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి
పరకాల నవంబర్ 23( ప్రభాత వార్త)



మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందితేనే రాష్ట్రం కృతజ్ఞతన అభివృద్ధి పథంలోకి ముందుకెళ్తుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని పరకాల, ఆత్మకూర్,దామెర, నడి కూడ మండలాల పరిధిలోని మహిళలకు ఇందిరమ్మ మహిళా శక్తి చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహిళా సాధికారత, మహిళలు అభివృద్ధి చెందితేనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, ఈ పథకం మహిళల ఉన్నతి కోసం ఉద్దేశించబడిందన్నారు. ఆడబిడ్డలకు చీర, సారె పెట్టడం తెలంగాణ సాంప్రదాయంగా భావిస్తూ , దానిని కొనసాగిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఆడబిడ్డనూ తోబుట్టువుగా భావించి చీర అందిస్తోందన్నారు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని, ఆమె స్ఫూర్తితోనే మహిళలకు రిజర్వేషన్లు, జీరో వడ్డీ రుణాలు, ఉచిత బస్సు ప్రయాణం వంటి కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలోని కోటి మంది మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి, కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.మహిళా సాధికారికత నిర్ణయం తీసుకునే ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం అని, మహిళలను గౌరవించుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ, మహిళా శక్తిని గౌరవించబడడమే ప్రధానమన్నారు. ఉచిత బస్సు సౌకర్యం మహిళలకు కల్పించిదన్నారు. పొదుపు ఆలోచన ద్వారా కుటుంబ ఆర్థిక పరిస్థితులను మార్పు తీసుకువచ్చే వ్యవస్థ మహిళా సంఘాల గ్రూపు వల్ల కలిగిందన్నారు. ఎవరి సహాయం లేకుండా మహిళలు వారికి వారే ఎదగాలనే ఉద్దేశం మహిళా గ్రూపులకు ఏర్పాటు అని, ఇబ్బందులు వచ్చిన మీరు మీరే అభివృద్ధి చెందాలన్నారు. కుటుంబ ఆర్థిక పరిస్థితులు మెరుగుపరచుకొని రాష్ట్ర, దేశ ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు కల్పించే మహిళా గ్రూపుల శక్తి అదే మహి శక్తి అన్నారు. మండల సమాఖ్య నాయకత్వంలో సోలార్ వ్యవస్థ ఏర్పాటు చేయడం వల్ల ఆర్థికంగా బలపడతాడని తెలిపారు. రేవంత్ అన్న నాయకత్వంలో మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని,2047 విజన్ మహిళా సాధికారికత సాధన అన్నారు. ప్రతి కుటుంబం మాదిగ అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.మహిళా శక్తి ఉప్పెనలా ముందుకు సాగాలి అని, ఎన్ని అడ్డంకులు వచ్చిన లక్ష్యం వైపు అడుగులు వేయాలి అన్నారు. పరకాల మహిళా డైరీ ఏర్పాటు మహిళలపై పూర్తి నమ్మకంతో ఏర్పాటు చేస్తున్నామని ఇది అందరికీ స్ఫూర్తిదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,మహిళలు పాల్గొన్నారు.

## రైల్వే అండర్ బ్రిడ్జ్ మంజూరు పై హర్షం

ఎంపీ చామల చిత్రపటానికి పాలభిషేకం
భువనగిరి రూరల్ నవంబర్ 23 ప్రభాతవార్త:

భువనగిరి మండలం ముత్తిరెడ్డిగూడెం రైల్వే గేటు వద్ద అండర్ పాస్ బ్రిడ్జిని మంజూరు చేసిన సందర్భంగా ఆదివారం ముత్తిరెడ్డిగూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి,భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.పార్లమెంట్ లో రైల్వే శాఖ మంత్రి తో చర్చించి బ్రిడ్జి మంజూరుతో పాటు నిధులు మంజూరు చేయించడంతో రైల్వే గేటు పరిధిలో ఉన్నటువంటి కార్యదర్శి రాగుల రవీందర్,కొండ స్వామి,బొడుసు రాజు, పరిసర ప్రాంత ప్రజలు పాల్గొన్నారు.

# పరపతి సంఘం ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మానం

**పరపతి సంఘాలు సభ్యుల ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతాయి**

**పరపతి సంఘం నూతన అధ్యక్షుడు పెద్దూరి పెద్దయ్య**

వరంగల్ సిటీ నవంబర్ 23 ప్రభాతవార్త

పరపతి సంఘాలు సభ్యుల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటును అందిస్తాయని శివనగర్ ఉపాధ్యాయ సంక్షేమ పరపతి సంఘం నూతన అధ్యక్షుడు పెద్దూరి పెద్దయ్య అన్నారు. ఆదివారం శివనగర్ ఉపాధ్యాయ సంక్షేమ పరపతి సంఘం 20వ వార్షికోత్సవం 34వ డివిజన్లో అధ్యక్షుడు పెద్దూరు పెద్దయ్య అధ్యక్షతన నిర్వహించారు. ప్రధాన కార్యదర్శి గునిగంటి సాంబయ్య కార్యదర్శి నివేదిక ప్రవేశపెట్టగా కోశాధికారి వేసాల జగతయ్య ఆర్థిక నివేదికను ప్రవేశపెట్టారు. సభ్యులు ఏకగ్రీవంగా నివేదికను



ఆమోదించారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకోగా గౌరవ అధ్యక్షులుగా పి శ్రీనివాసచార్యులు, గునిగంటి సాంబయ్య, అధ్యక్షులు పెద్దూరి పెద్దయ్య, ప్రధాన కార్యదర్శి పూల శ్రీనివాస్, కోశాధికారి వేసాల జగతయ్య, ఉపాధ్యక్షులు గుండు కామేశ్వరరావు, పోశాల చంద్రయ్య, సహాయ కార్యదర్శులు ఉగ్గే రమేష్, పాటి రవీందర్, కార్యవర్గ సభ్యులు కల్లూరి వెంకటేశ్వర్లు బత్తుల సత్యనారాయణ, జీ కరుణాకర్ రెడ్డి, గణాంక పరిశీలకులు పెరుగు శ్రీనివాసులు, చంద్రకంటి సోమేశ్వర శర్మ, గౌరవ సలహాదారులు రాపాక సదానందం నెల్లుట్ల ప్రేమ్ ప్రసాదరావు ఎన్నికైనారు. నూతన కమిటీ పలు తీర్మానాలను చేసింది నూతనంగా కొత్త సభ్యులను తీసుకోవడం, ఎక్స్రేషియా 20వేల నుండి 25 వేలకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. 202425 లో రిటైర్డ్ అయిన 10 మంది ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. నూతన అధ్యక్షుడు పెద్దూరు పెద్దయ్య, ప్రధాన కార్యదర్శి పూల శ్రీనివాసులు మాట్లాడుతూ శివనగర్ ఉపాధ్యాయ సంక్షేమ పరపతి సంఘం ఉపాధ్యాయ సంక్షేమానికి విశేష కృషి చేస్తూ ప్రగతి పథంలో సంఘాన్ని నడిపిస్తున్నారని అన్నారు. సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నగర అభివృద్ధి కోసం పోరాడుదాం

**పెద్దారపు రమేష్ ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి**

వరంగల్ సిటి నవంబర్23 ప్రభాతవార్త




వరంగల్ నగర అభివృద్ధి కోసం,ప్రజల సమస్యల పరిష్కారానికి పోరాటం చెద్దామని ఎంసిపిఐయు వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు.ఎంసిపిఐయు ఓంకార్ భవన్ లో వరంగల్ నగర కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పెద్దారపు రమేష్ పాల్గొని మాట్లాడుతూ వరంగల్ నగర సమగ్ర అభివృద్ధి కేవలం మాటలో తప్ప చేతల్లో లేదని అన్నారు.నగర అభివృద్ధి కై ఎంసిపిఐయు పార్టీ పోరాడాలని పిలుపు నిచ్చారు.ఈ దేశాన్ని పలిస్తున్న బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అమలు పరుస్తూ,కార్మికులు పోరాడి సాధించిన 29 కార్మిక చట్టాలను రద్దు చేసిందన్నారు.కాగా నాలుగు లేబర్ కోర్డ్ లను అమలు చేయడం మూలంగా నగరంలో నివసిస్తున్న కార్మిక వర్గం వారిని ఆధునిక బానిసలుగా చేసి కార్పొరేట్ శక్తులకు సంపాదనంత ధరదాతం చేయడానికి కేంద్రం పన్నిన పన్నాగం అన్నారు.దీనికి వ్యతిరేకం కార్మికులు,ప్రజలు పోరాటం ద్వారానే పాలకుల మెడలు వంచాలని దీనికి ఐక్య పోరాటాలు నిర్వహించలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమం లో నగర కార్యదర్శి మాలోతు సాగర్ నర్రా ప్రతాప్,ఎగేని మల్లికార్జున్,ముక్కెర రామస్వామి,మాలోతు ప్రత్యుష,ఐతం నగేష్,గణేపాక ఓదెలు, తాటికాయల రత్నం, మాలి ప్రభాకర్,నర్సయ్య, ఐలయ్య,యన్ రవీందర్,బాపు రామస్వామి,మంద అనిల్, విజయ,పూలమ్మ,యశోద తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ సత్య సాయి బాబా శతజయంతి వేడుకలు

భూపాలపల్లి టౌన్, నవంబర్ 23, ప్రభాతవార్త:

భూపాలపల్లి జిల్లా కేంద్రంలో శ్రీ సత్య సాయి బాబా శతజయంతి వేడుకలు పట్టణంలోని ఆలయంలో భక్తులు ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి జెన్కో చీఫ్ ఇంజనీర్ ప్రకాష్ పాల్గొని మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.. అనంతరం మానసిక స్టూడెంట్స్కి, వృద్ధులకు, పారిశుద్ధ్య సిబ్బందికి సుమారు వందమందికి దుప్పట్లు పంపిణీ చేశారు.. శ్రీ సత్య సాయి బాబా భక్తులు ప్రజలు పాల్గొన్నారు.





# ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ

గీసుగొండ ప్రభాతవార్త.

గీసుకొండ మండలంలోని కొనయమాకుల రైతు వేదిక లో మండల పరిధిలోని 36 మహిళ మండల సమైక్య సంఘాల ఠీబీబి లు 877 మహిళలకు వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద అదేవిధంగా పరకాల శాసనసభ్యులు రేవురు ప్రకాశ్ రెడ్డి ఇరువురు కలిసి చీరల పంపిణీ చేశారు. గీసుకొండ మండలంలో 36 మండల సమాఖ్య సంఘాలు ఈ మహిళా సమాఖ్య లోని మొత్తం ఎస్ హెచ్ జి సంఖ్య 87 7ఉండగా మండలంలోని మొత్తం సభ్యుల సంఖ్య 9239 ఉన్నారు. వీరందరికీ తెలంగాణ ప్రభుత్వం చీరల పంపిణీ రేపటిలోగా చేయనున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని 18 సంవత్సరాలు నిండినటువంటి ప్రతి మహిళకు పంపిణీ జరుగుతుందని ఒక్కరు కూడా నాకు ఇస్తారో ఇవ్వరో అని బాధపడకూడదు అని శాసనసభ్యులు చెప్పారు. ఈ సమావేశంలో మహిళలను ఉద్దేశించి మన ప్రభుత్వ లక్ష్యం కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే అన్నారు. మీరంతా చాలా ఉత్సాహంతో పనిచేస్తున్నారు. నాకు చాలా ఆనందంగా ఉంది. మీ మండలంలో మహిళల యొక్క ఆర్థిక అభివృద్ధి కోసం తామే స్వయంగా కుటుంబాలను పోషించుకోవడం కోసం ముల్కనూరు పాల డైరీ మాదిరిగా ఇక్కడ ఒక పెద్ద పాల డైరీ ఏర్పాటు చేస్తామన్నారు.దానిని మహిళా సంఘాలు మహిళలందరూ కలిసికట్టుగా పనిచేసి అత్యధిక ఆదాయాన్ని పొంది మీ యొక్క కుటుంబాలు స్వయం సమృద్ధిని పొందే విధంగా అభివృద్ధి చెందాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం మహిళలకు పెద్ద పీఠవేస్తూ మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని మహిళలందరూ నా ఆడబిడ్డలు నా అక్క చెల్లెలు వారికి నా ప్రభుత్వం తరఫున నా తరఫున సారే చీర పెట్టి వారిని గౌరవంగా చూసుకుంటామన్నారు. అందులో భాగమే ఈ చీరల పంపిణీ విధానం. తెలంగాణ మహిళలందరూ ప్రభుత్వానికి కృతజ్ఞులవుతారని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా మెజిస్ట్రేట్ డాక్టర్ సత్య శారద ప్రసంగిస్తూ మన ప్రభుత్వం మహిళల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ అనేక స్కీములు పెడుతూ మహిళలను ఎల్లవేళలా అభివృద్ధి చెందేలా చూస్తుంది ఆ సౌకర్యాలను అందిపుచ్చుకొని స్వావలంబన విధంగా ముందుకు సాగాలని ప్రత్యేకంగా కోరుతున్నాను అదేవిధంగా మన రాష్ట్ర మహిళల మీద గౌరవంతో రాష్ట్ర ప్రభుత్వం చక్కటి మేలు రకమైన చీరలను పంపించడం జరిగింది వాటిని అందరూ కట్టుకొని ఆనందంగా ఉండాలని కోరుతున్నాను. ఈ కార్యక్రమానికి గీసుకొండ మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా జిల్లా మెజిస్ట్రేట్ కార్యక్రమ నిర్వాహకులు ఎమ్మెల్యే డి ఆర్ డి ఓ జిల్లా అధికారులందరూ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చాడ కొమరారెడ్డి ఇతర నాయకులు మండల సమాఖ్య సీసీలు, వివో లు మహిళలు ఈ సంబరాలలో పాల్గొన్నారు.

## వరంగల్ వార్త

# చెత్త తొలగింపు పనులలో నిర్లక్ష్యం తగదు

**నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి**

వరంగల్ సిటీ నవంబర్ 23 ప్రభాతవార్త



చెత్త తొలగింపు పనులలో నిర్లక్ష్యం తగదని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అన్నారు. ఆదివారం మేయర్ ప్రాతినిధ్యం వహిస్తున్న 29 వ డివిజన్ లోని రాజీవ్ గాంధీ విగ్రహం ప్రాంతం తోపాటు పోతన నగర్ లోని సెకండ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ ను ఆకస్మికం గా తనిఖీ చేసి చెత్త నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ పారిశుద్ధ్య సిబ్బంది చెత్తను ఎప్పటికపుడు తరలించడమే కాకుండా తడి పొడి చెత్త ను వేరుగా అందించేలా ప్రజల్లో అవగాహన కలిగించాలని అన్నారు. అనంతరం బల్దియా పోతన నగర్ లో నిర్వహిస్తున్న సెకండ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ ను క్షేత్ర స్థాయి లో సందర్శించి చెత్త నిర్వహణ,, కంపాక్టర్ ల పని తీరును పరిశీలించారు. ఏజెన్సీ వారు కంపాక్టర్ లను సమర్థవంతం గా నిర్వహించాలని కంపాక్టర్ మరమ్మత్తు కు గురైతే చెత్త తరలింపులో జాప్యం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి అందుబాటులో ఉంచాలని సూచించారు.

# ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టేట్ అర్హత పరీక్ష నుండి మినహాయించాలి

**వరంగల్ జిల్లా ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం డిమాండ్**

వరంగల్ సిటీ నవంబర్ 23 ప్రభాతవార్త

ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టేట్ అర్హత పరీక్ష నుండి మినహాయించాలని వరంగల్ జిల్లా ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు వర్కాల పరశురామ్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక మట్టేవాడ ఉన్నత పాఠశాలలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా తొంట సత్యనారాయణ, సంఘ రాష్ట్ర అధ్యక్షులు, పెంట అంజయ్య సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, చాగంటి ప్రభాకర్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లు పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా ఉన్న, ఉపాధ్యాయ లోకాన్ని ఆందోళనకు గురి చేస్తున్న, టెట్ పరీక్షలు, ఇన్ సర్వీసు ఉపాధ్యాయులకు, మినహాయించాలని అన్నారు. సుదీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్న ఐదు డిఏలను వెంటనే విడుదల చేయాలని, నూతన పి ర్ సి ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేసారు. ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులకు ప్రమోషన్ల యందు ఆటంకంగా మారిన అడఖ్యసిని వెంటనే రద్దు చేయాలని అన్నారు. స్కూల్ అసిస్టెంట్ పై స్థాయి ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులకు ఉన్నత చదువుల యందు, ఆన్ డ్యూటీ యందు ఆకాశమిస్తున్న జీవో నెంబర్ 342 అమలు విషయంలో ఉన్న అడ్డంకులు తొలగించాలని కోరారు. ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మూడుసు నరసయ్య, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుమార్, గెజిటెడ్ హెడమాస్టర్స్ నవీన్ కుమార్, కె ప్రభాకర్, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం వరంగల్ జిల్లా కమిటీ నాయకులు, ప్రగతి కుమార్, అనిల్, విజయ్ కుమార్, వెంకన్న, ప్రభాకర్, దయాకర్, రాములు, కుమారస్వామి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం వీరస్వామి, జిల్లా కార్యదర్శులు బి నీలయ్య, పి వరలక్ష్మి రిటైర్డ్ డిగ్రీ కళాశాల అధ్యాపకులు డాక్టర్ పి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట

**- వ్యవసాయ మార్కెట్ కమిటీచైర్మన్ బనుక శివరాజ్‌యాదవ్**

జనగామ టౌన్, నవంబరు 23 ప్రభాతవార్త :

ప్రజా ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట వేస్తు అనేక రకాలుగా అభివృద్ధి పనులుచేస్తూ ముందుకు వెళ్లుతుందని జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్‌యాదవ్ అన్నారు. ఆదివారం జనగామ మండలం శామీర్‌పేట గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇందిర మహిళా శక్తి ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మార్కెట్ కమిటీచైర్మన్ బనుక శివరాజ్‌యాదవ్



హాజరై మహిళలకు చీరలు పంపిణీచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళల ఆర్థికాభివృద్ధితోపాటు తెలంగాణ సాంప్రదాయమైన అక్కాచెల్లెళ్లకు సోదరులు చీరలు పెట్టే ఒక సాంప్రదాయం ఉందని ఆసాంప్రదాయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో కొనసాగిస్తున్నారన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో మహిళలకు పెద్దపీట వేస్తూ అనేక రకాలుగా అభివృద్ధిచేస్తూ ప్రభుత్వం ముందుకు వెళ్లుతుందన్నారు. కార్యక్రమంలో గ్రామకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చాడగొండ కృష్ణరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎర్రవెల్లి ఆనందం, తాండ్ర రాములు, కంసాని భాస్కర్‌రెడ్డి, బెల్లే సుధాకర్, బత్తుల లక్ష్మీనారాయణ, జిట్టె బాలకుమార్, పత్తి నరేందర్, పాషా, మహిళా కాంగ్రెస్ నేతలు తాండ్ర కౌసల్య, అఫ్జల్ బీ, వహీదా, మహిళా సంఘాల నేతలు రేణుక, లక్ష్మీ, స్వరూప, అండాలు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సత్యసాయిబాబా శతజయంతి వేడుకలు


జనగామ కల్చరల్, నవంబరు 23 ప్రభాతవార్త :



భగవాన్ శ్రీ సత్యసాయిబాబా శత జయంతి వేడుకలను ఆదివారం జనగామ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సత్యసాయిబాబా చిత్రపటానికి పుష్పాలంకరణ చేసి భజనలు, కీర్తనలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, జనగామ జిల్లా సత్యసాయి సమితి అధ్యక్షులు చింతల జీవన్, చింతల రాజు, జిల్లా స్పిరిచ్యువల్ కోఆర్డినేటర్ ఉప్పులూరి రామమోహన్, అవినాష్, పరమేష్, సంతోష్, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

## డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతిని కలిసిన మాజీకౌన్సిలర్ జక్కుల అనితవేణు

జనగామ టౌన్, నవంబరు 23 ప్రభాతవార్త :



జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షురాలుగా నియమితులైన మాజీ జడ్పీచైర్‌పర్సన్ లకావత్ ధన్వంతిని ఆదివారం మర్యాదపూర్వకంగా తాజామాజీ కౌన్సిలర్ జక్కుల అనిత వేణు కలిసారు. ఈసందర్భంగా పూలబొకే అందించి నూతన జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షురాలుగా నియమితులైన సందర్భంగా శుభాకాంక్షలు తెలియచేశారు. ఈసందర్భంగా జక్కుల అనితవేణు మాజీ జడ్పీచైర్‌పర్సన్ లకావత్ ధన్వంతి పార్టీ సీనియర్ నాయకురాలుగా, జడ్పీచైర్‌పర్సన్‌గా చేసిన సేవలను ఈసందర్భంగా కొనియాడారు. కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంచాయతీ రిజర్వేషన్లు ఖరారు

నర్మెట, నవంబరు 23 ప్రభాతవార్త :

నర్మెట మండలంలో 17 గ్రామ పంచాయతీలు ఉండగా నర్మెట-బీసీ జనరల్, కన్నెబోయిన గూడెం- ఎస్టీ జనరల్, వెల్దండ-ఎస్సీ జనరల్, అమ్మాపూర్- జనరల్ మహిళ, హనుమంతపూర్ -జనరల్ మహిళ, మల్కాపేట- జనరల్, మచ్చుపాడు-ఎస్సీ మహిళ, సూర్యబండ తండా -ఎస్టీ జనరల్, లోక్యతండ -ఎస్టీ మహిళ, ఇసుకబాయి తండా- ఎస్టీ జనరల్, ఆగపేట- ఎస్సీ జనరల్, గుంటూరుపల్లి - జనరల్, ఇప్పలగడ్డ-ఎస్టీ మహిళ, మాన్సింగ్‌తండా -ఎస్టీ జనరల్, డిసితండా-ఎస్టీ మహిళ, గండిరామారం- జనరల్.

## సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

**- ఎంపీడీవో కావ్య శ్రీనివాసన్**

నర్మెట, నవంబరు 23 ప్రభాతవార్త :



ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమపథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కావ్య శ్రీనివాసన్ అన్నారు. నర్మెట మండలకేంద్ర గ్రామపంచాయతీ కార్యాలయ సమావేశ మందిరంలో ఆదివారం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న పావలా వడ్డీతో మహిళా సంఘాలు అభివృద్ధి చెంది మహిళా సాధికారతను పెంపొందించుకోవాలని తెలిపారు. గృహిణి అభివృద్ధి కుటుంబం ముందుకు వెళుతుందని ఆ దిశగా వివిధ రంగాలలో రాణించి మహిళలు ముందు అడుగులు వేయాలని తెలిపారు. ఈ సందర్భంగా మహిళా సంఘాలవారికి ఇందిరమ్మ చీరలను అందజేశారు. మరొక మూడు రోజులలో మహిళలందరికీ చీరలు అందజేయబడతాయని ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఏపిఎం ప్రమీల, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సింగారపు సాయిబాబా, జీపిఒ బాలరాజు, పలు సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## మండలంలో ఇందిరమ్మ చీరల పంపిణీ

బచ్చన్నపేట, నవంబరు 23 ప్రభాతవార్త :

మండలంలోని గంగాపురం గ్రామంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు పిట్టల నరసింహులు, జిల్లెల్ల దయాకర్ రెడ్డి, ఎర్ర మధుసూదన్‌రెడ్డి, ఎర్ర గాల్‌రెడ్డి, జ్యోతి ఉమాపతి, ఇండ్ల రాములు, బందారం క్రాంతి, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

- లింగంపల్లిలో...:

లింగంపల్లిలో ఇందిరమ్మ చీరల పంపిణి నిర్వహించారు. చీరల పంపిణీ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ రాజేష్ అండ్ కరోబార్ సురేష్ మహిళా సంఘ సీఏవో సంధ్యారాణి అమృత స్వప్న, సిసి విజయలక్ష్మీ, పిఎసిఎస్ వైస్ చైర్మన్ మదికుంట రాధారెడ్డి ఆధ్వర్యంలో చీరల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ బత్తిని భాస్కర్ గౌడ్, అండ్ మాజీ సర్పంచ్ కుందన మల్లేశం, మదికుంట రాజిరెడ్డి, ఉమా, మహేష్, మహిపాల్ పాల్గొన్నారు.




జనగామ వార్త

## నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

జనగామ టౌన్, నవంబరు 23 ప్రభాతవార్త :



స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధం ప్రక్రియలో భాగంగాను అలాగే స్వయం సహాయక సభ్యులకు యూనిఫాం చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా వివిధ శాఖల అధికారులు విధినిర్వహణలో ఉన్నందున నేడు (సోమవారం ) నిర్వహించే ప్రజావాణికార్యక్రమం రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈసందర్భంగా ప్రజలు వారి సమస్యల దరఖాస్తుల సమర్పించేందుకు సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి రాకూడదని ప్రకటన ద్వారా కోరారు.

## జిల్లాలో బాల్యవివాహం అడ్డుకున్న అధికారులు

**- బాలికను చైల్డ్‌కేర్‌కు తరలింపు**

జనగామ టౌన్, నవంబరు 23 ప్రభాతవార్త :



జనగామ జిల్లాకేంద్రంలోని గాయత్రి గార్డెన్ ఫంక్షన్‌హాల్‌లో బాల్యవివాహం జరుగుతుందని చైల్డ్‌హెల్ప్‌లైన్ 1098కు అందిన సమాచారం మేరకు ఆదివారం జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్‌హెల్ప్‌లైన్, పోలీసుశాఖ, ఐసీడీఎస్‌శాఖ సిబ్బంది స్పందించి అడ్డుకున్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న అధికారులు బచ్చన్నపేట మండలానికి చెందిన బాలికను నర్మెటకు చెందిన అబ్బాయితో బాల్యవివాహం చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నారని గుర్తించిన అధికారులు వెంటనే వివాహాన్ని అడ్డుకుని బాలికను రక్షణలోకి తీసుకుని చైల్డ్‌వెల్ఫేర్ కమిటీ ముందు హాజరుపర్చారు. అనంతరం కమిటీ ఆదేశానుసారం బాలికను సంరక్షణకోసం బాలసదనం చైల్డ్‌కేర్ ఇన్స్టిట్యూషన్‌కు తరలించారు. అనంతరం జిల్లా సంక్షేమాధికారి కోదండరాములు మాట్లాడుతూ బాల్యవివాహం చేయడం, సహకరించడం, ప్రోత్సహించడం లేదా హాజరుకావడం చట్టపరంగా శిక్షార్హులు అని, బాల్యవివాహ నిషేధ చట్టం (పీసీఎంఏ-2006) ప్రకారం లక్షరూపాయల వరకు జరిమానా లేదా రెండుసంవత్సరాల వరకు జైలుశిక్ష విధించబడుతుందన్నారు. జిల్లాలో ఎక్కడైనా బాల్యవివాహం జరుగుతుందనే సమాచారం తెలిసినా వెంటనే చైల్డ్‌హెల్ప్‌లైన్ 1098కు తెలియచేయాలని కోరారు.

## డీసీసీ అధ్యక్షురాలును మర్యాద పూర్వకంగా కలిసిన నూకల బాల్‌రెడ్డి

బచ్చన్నపేట, నవంబరు 23 ప్రభాతవార్త :



జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలుగా లకావత్ ధన్వంతి నియమితులైన సందర్భంగా ఆదివారం బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి మర్యాదగాపూర్వకంగా కలిసి వారిని శాలువాతో సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల ఆగయ్య గౌడ్, కర్రె నరేష్, చింతల కరుణాకర్, కనకరాజు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# విజ్‌డమ్ హైస్కూల్‌లో ఘనంగా జరిగిన ఎన్సిసి డే వేడుకలు

నర్సంపేట, నవంబర్ 23, ప్రభాతవార్త



10(టి) బెటాలియన్, వరంగల్ వారి ఆధ్వర్యంలో నవంబర్ 23 న ఎన్ సి సి డే సందర్భంగా విజ్ డమ్ హై స్కూల్ లో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ అండ్ ప్రిన్సిపాల్ జావేద్ క్యాడెట్లనుద్దేశించి మాట్లాడుతూ ముందుగా క్రమశిక్షణతో కూడిన నాయకత్వాన్ని పెంపొందించేందుకు, దేశ సేవకు యువతను సిద్ధం చేసేందుకు కృషి చేస్తున్న ఎన్సిసి క్యాడేట్ లందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రపంచ దేశాలు 21వ శతాబ్ద సరికొత్త సవాళ్లను ఎదుర్కొంటున్నాయని నిరుద్యోగం, అవినీతి ప్రధాన సమస్యగా నిలుస్తున్నదని యువభారతాన్ని ఉత్తేజితం చేయడానికి, మన యువతను నైపుణ్య వికాస కేంద్రాలుగా తీర్చిదిద్దాలనీ, యువతి యువకుల్లో ఆకర్షణీయ వ్యక్తిత్వం, దేహదారుఢ్యం, నైపుణ్యతలను నేటి ఆధునిక యువతలో నిర్మించాలనే సదుద్దేశంతో స్వతంత్ర భారత్ 1948లో జాతీయ యువ సైనిక దళాన్ని (నేషనల్ క్యాడేట్ కోర్) దేశవ్యాప్తంగా పాఠశాలల్లో, కళాశాలలో, యూనివర్సిటీల్లో నెలకొల్పడం జరిగిందని జావేద్ తెలిపారు. త్రివిధ దళాలకు చెందిన సైనిక బలగాలు, ఇతర భద్రతా దళాలకు అండగా యువతలో దేశభక్తి, క్రమశిక్షణ అలవర్చాలని యువశక్తిని దేశాభివృద్ధికి వినియోగించాలనే లక్ష్యంతో పాటు, అత్యవసర సంక్షోభ సమయాల్లో యువతను భాగస్వామ్యం చేయాలనే ఉద్దేశంతో ఎన్సిసి ఏర్పాటు చేయబడినదని, పిల్లల్లో బాల్య దశ నుండే శారీరక దేహదారుఢ్యం, మానసిక పరిపక్వత చెందేలా తమ పాఠశాలలో శిక్షణను అందించడం జరుగుతుందని వారు తెలిపారు. తమ పాఠశాలలోని ఎన్సిసి విద్యార్థులు 10 (టి) బెటాలియన్, వరంగల్ విభాగంలో కళ్యాణ్ కు ఉత్తమ క్యాడేట్ అవార్డు, పిఆర్డి విభాగంలో ఉత్తమ నాట్య కళాకారినిగా హనీ, శిక్షణ విభాగంలో ఉత్తమ శిక్షకులుగా ప్రశాంత్ కుమార్‌లు అవార్డులు సాధించడం గర్వకారణమని దీనికి థర్డ్ ఆఫీసర్ ప్రశాంత్ కుమార్ నిరంతర శిక్షణ కొనియాడదగినదని వారు తెలిపారు. కరస్పాండెంట్ జహంగీర్ మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో మన దేశం అత్యధిక యువతను కలిగిన దేశమని, ఇటువంటి యువతను సక్రమ మార్గంలో పయనించేలా చూడాలని, ఎన్సిసి వలన విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, దేశ సమగ్రత, క్రీడా స్ఫూర్తి, మతసామరస్యం, లౌకికవాదం, బలపడుతుందని వారు తెలిపారు. గత కొన్నేళ్లుగా ఎన్సిసి అనూహ్యంగా అభివృద్ధి చెందిందని, యూనిఫాంలో ఉన్న యువత దేశ నిర్మాణానికి సహకరిస్తున్నారని వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్ తెలిపారు. సమాజ సేవకులుగా, దేశభక్తులుగా ఎదగడానికి తోడ్పడే ఎన్సిసి వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా కేడేట్లకు పాఠశాల డైరెక్టర్ జావేద్, కరస్పాండెంట్ జహంగీర్, వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్, థర్డ్ ఆఫీసర్ ప్రశాంత్ కుమార్, ఉపాధ్యాయులు రియాజ్, మధు, రాజేష్, రవీందర్, రాకేష్, అనూప, చందనలు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పెయింటింగ్, వ్యాసరచన, డ్యాన్స్ తదితర విభాగాల్లో ఉత్తమ ప్రతిభను కనబరచిన కేడట్లకు బహుమతులను అందజేశారు.

# ఆనందమయం 20 వసంతాల వేడుక

నల్లబెల్లి, నవంబర్ 23,ప్రభాతవార్త



అలనాటి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆనందమయంగా 20 వసంతాల వేడుక ఆదివారం జరిగింది. మండలంలోని ముచింపుల గ్రామం జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన 20 సంవత్సరాల క్రిందటి పూర్వ విద్యార్థులు ఒకచోట చేరి తమకు విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయులను గుర్తు చేసుకుంటూ వారిని ఘనంగా సన్మానించారు. అనంతరం నాటి విద్యార్థి దశ నుండి నేటి వరకు ఏ ఏ రంగాలలో ఎవరెవరు ఏ పని చేస్తున్నారు ఒకరినొకరు పరిచయం చేసుకున్నారు. బాల్యం కమనీయమంటూ వారి జీవితంలోని కష్టసుఖాలను గుర్తు చేసుకుంటూ ఆనందభాష్పాలను వెల్లవించుకున్నారు. ఈ కార్యక్రమంలో అలనాటి ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, సాంబమూర్తి, కుమారస్వామి, చిట్టిబాబు, రాంబాబుతోపాటు విద్యార్థులు నరేష్, రాజు, రాంప్రసాద్, రామకృష్ణ, మురళి, స్వప్న, అనిత, భాగ్యలక్ష్మీ, షర్మిల తదితరులు పాల్గొన్నారు.

# లింగాపురంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం

## -ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి

చెన్నారావుపేట,నవంబర్23, ప్రభాతవార్త



మండలంలోని లింగాపురం గ్రామంలో ఏదగిరి ఉమా-లక్ష్మీనారాయణ అనే లబ్ధిదారుల ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. మండలలో మొట్టమొదటిగా చేపట్టిన గృహప్రవేశానికి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ అడగకముందే మాకు గూడు అందించినందుకు సంతోషంగా ఉందని, ఎమ్మెల్యే మా పేద ప్రజలకు దొరకడం అదృష్టం అని ఆనందాన్ని వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లతో పేద ప్రజల సొంతింటి కల నెరవేరుతుందని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి అన్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణం త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సిద్దన రమేష్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి మొగిలి వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ కేతిరి వీరారెడ్డి, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాపురం మాజీ సర్పంచ్ తొప్పేట రమేష్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మచ్చిక కుమారస్వామి, మాజీ వైస్ ఎంపీపీ పురం రాంబాబు, మాజీ సర్పంచ్ మందాటి కుమారస్వామి, మాజీ సొసైటీ వైస్ చైర్మన్ రాజబోయిన దూడయ్య, బొంత రాజు, తదితరులు పాల్గొన్నారు.

## -కోనాపురంలో శ్రీకంఠమహేశ్వర స్వామి వేడుకలు:

మండలంలోని కోనాపురం గ్రామంలో శ్రీ కంఠమహేశ్వర స్వామి విగ్రహ పునఃప్రతిష్ఠాపన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. గౌడ సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన ఈ వేడుకల్లో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం సమీపంలో గౌడస్తుల ఆరాధ్య గౌడ దైవం సురమాంబ సమేత కంఠమహేశ్వర స్వామి, వనం ఎల్లమ్మ, వనం మైసమ్మల విగ్రహ పునఃప్రతిష్ఠాపన, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గీత కార్మికులు, మహిళలు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# నర్సంపేట వార్త

## మహిళా ప్రగతితోనే తెలంగాణ ప్రగతి

### -నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట, నవంబర్ 23, ప్రభాతవార్త



నర్సంపేట నియోజకవర్గం కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదతో కలిసి ఆదివారం ఇందిరా మహిళా శక్తి చీరలు, కళ్యాణ లక్ష్మీ చెక్కులు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకొని మహిళలు తమకు అనుభవం, నైపుణ్యం ఉన్న రంగాలను ఎంచుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని సూచించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం అనేక పథకాలను రూపొందించి అమలు చేస్తున్నామని అన్నారు. అదే విధంగా నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చేసిన 317 మంది లబ్ధిదారులకు 3 కోట్ల 17 లక్షల విలువైన కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ రాంరెడ్డి, ఏపీడీ రేణుకాదేవి, నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మెన్ పాలయి శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ రమణా రెడ్డి, అన్ని మండలాల తహశీల్దార్లు పాల్గొన్నారు.

## కరెంట్ షాక్‌తో కంగన్‌హాల్ దగ్ధం

నర్సంపేట, నవంబర్ 23, ప్రభాతవార్త



పట్టణంలోని మాదన్నపేట రోడ్‌లో గల కంగన్ హాల్ షాపు విద్యుత్ షాట్ సర్క్యూట్‌తో దగ్ధమైన సంఘటన శనివారం రాత్రి జరిగింది. షాపు యజమాని ముదురుకోల రాజేందర్ తెలిపిన వివరాల ప్రకారం శనివారం ఉదయమంతా షాపు నడిపి సాయంత్రం స్వెటర్ మూసమన్నారు. ఆదివారం తెల్లవారు జామున షాపు నుండి పొగలు రావడంతో షాపు తెరిచి చూసేసరికి షాపులో ఉన్న వస్తువులతో పాటు ఫర్నిచర్ దగ్ధమైందని తెలిపారు. ప్రక్కనే ఉన్న పోలీసులు మంటలర్పారన్నారు. సుమారు 2లక్షల విలువ చేసే వస్తువులు దగ్ధమైనట్లు బాధితుడు తెలిపారు.

## పలు గ్రామాల్లో ఇందిరమ్మ చీరల పంపిణీ

చెన్నారావుపేట, నవంబర్ 23, ప్రభాతవార్త

మండలంలోని పలు గ్రామాల్లో మహిళలకు ఇందిరమ్మ చీరలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం పంపిణీ చేశారు. ఇందులో భాగంగా ఖాదర్‌పేట గ్రామంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు గూడ మహేందర్ ఆధ్వర్యంలో చీరలు పంపిణీ చేసి అనంతరం మాట్లాడారు. అలాగే మండలంలోని చెన్నారావుపేట అమీనాబాద్ కోనాపురం జల్లి తదితర గ్రామాల్లో చీరల పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ పెంతల రాజు, సీనియర్ నాయకులు కూస రాజయ్య, వెంకట్ రెడ్డి, శ్రీను, సుదర్శన్, సాయిబాబు, నిల్గొండ సూరయ్య, పెండ్లి మల్లయ్య, చాపల మధు, అరేగేలా కుమార్, గూడ రమణారెడ్డి కడుదురి రాజు, కొనుకటి మొగిలి తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది

**ఆడబిడ్డలకు చీర, సారె పెట్టడం**

**తెలంగాణ సంప్రదాయం**

**భూపాలపల్లిఎమ్మెల్యే గండ్ర**

**సత్యనారాయణ రావు**

**టేకుమట్ల నవంబర్ 23 ప్రభాత వార్త:**

మహిళలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం టేకుమట్ల మండల కేంద్రంలో ధనలక్ష్మి శ్రీ మండల సమైక్య అధ్యక్షురాలు గువ్వాడి రజిత అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు హాజరై మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. మహిళల ఉన్నతే తెలంగాణ ప్రగతి అనే నినాదంతో తమ ప్రభుత్వం కార్యక్రమాలు చేపడుతోందని అన్నారు. ఆడబిడ్డలకు చీర, సారె పెట్టడం తెలంగాణ సంప్రదాయమని, అందుకనుగుణంగానే ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రతి ఆడబిడ్డనూ తోబుట్టువుగా భావించి చీర పెడుతోందని చెప్పారు. కోటి మంది మహిళలకు



కోటి చీరలు పంపిణీ చేస్తున్నామన్నారు. ఇందిరాగాంధీ జయంతి రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఇందిర గాంధీ ఒక రోల్ మోడల్ అని, బలహీన వర్గాలకు ఇందిరమ్మ పాలన సువర్ణ అధ్యాయమని కొనియాడారు. దేశంలో అనేక విప్లవాత్మకమైన, స్ఫూర్తిదాయకమైన నిర్ణయాలు తీసుకున్నారని తెలిపారు. ఇందిరాగాంధీ స్ఫూర్తితోనే స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లతోపాటు మహిళా సంఘాలకు జీరో వడ్డీ రుణాలు, పెట్రోల్ బంక్‌లు అప్పగించడం, రూ.500కే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతోపాటు బస్సులకు యజమానులను కూడా ఆడబిడ్డలను చేశాం. అని పేర్కొన్నారు. మహిళా సంఘాలు ఉత్పత్తి చేస్తున్న వస్తువులను ఆన్‌లైన్ మార్కెటింగ్ ద్వారా అంతర్జాతీయ మార్కెట్‌కు తీసుకెళతామని తెలిపారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం ముందుకు వెళుతోందని అన్నారు. గత ప్రభుత్వం పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు నిర్మించి ఇస్తామని ఆశ చూపించి మోసం చేసిందని విమర్శించారు. తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే మొదటి విడతగా రూ.22,500 కోట్లతో 4.50 లక్షల ఇళ్లు కట్టిస్తున్నామని, ప్రతి ఇంటికీ రూ.5 లక్షలను ఆడబిడ్డల పేరుతో ఉచితంగా ఇస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన చీరలను పొలాల వద్ద పిట్టలను తరిమేందుకు కట్టుకునే పరిస్థితి ఉండేదని, వాటిపై చాలా మంది మహిళలు నిరసన తెలిపారని గుర్తు చేశారు. మహిళలు ఆకాశమే హద్దుగా ఎదగాలనే సంకేతాన్నిచ్చేలా చీరలకు ఆకాశం రంగును ఎంచుకున్నామన్నారు. అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గుమ్మడి సత్యం శ్రీదేవి, స్థానిక తాసిల్దార్ విజయలక్ష్మి శ్రీ, డిపిఎం రవీందర్, ధనలక్ష్మి శ్రీ మండల సమైక్య ఏపిఎం పసరగొండ మంజుల, సిసి ఉమాదేవి, డి ఎం జి లడే తిరుపతి, వివిధ గ్రామాల వివోఏలు, మహిళా సంఘాల సభ్యురాలు తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు



## సర్పంచ్ రిజర్వేషన్లలో బీసీలకు అన్యాయం

**బిసి జెఎసి మండల కన్వీనర్ నేరెళ్ల రామకృష్ణ గౌడ్**

**టేకుమట్ల నవంబర్ 23 ప్రభాతవార్త:**



టేకుమట్ల మండలంలోని అన్ని గ్రామాలలో సర్పంచ్ రిజర్వేషన్లు బీసీలకు అన్యాయం జరిగిందని. బీసీ జేఏసీ మండల కన్వీనర్ నేరెళ్ల రామకృష్ణ గౌడ్ మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మండలంలోని 25 గ్రామపంచాయల్లో 6 గ్రామ పంచాయతీలకు బిసి రిజర్వేషన్ చేయడం సరికాదన్నారు. గత 2018 ఎన్నికల్లో 9 పంచాయతీలు బీసీలకు రిజర్వేషన్లు కేటాయించగా ఈసారి ఆరు చూపించడం రోస్టర్ నియమాలకు, సామాజిక న్యాయానికి పూర్తిగా విరుద్ధమని మండిపడ్డారు. అధికారులు రోస్టర్ ప్రకారం రిజర్వేషన్లను అమలు చేసామని పేర్కొన్న, బీసీలకు ఆరు స్థానాలు కేటాయించడం వెనుక ఉన్న పక్షపాత పూరిత నిర్ణయం ఏమని ప్రశ్నించారు. టేకుమట్ల మండలంలో బీసీ జనాభా శాతం, గత రిజర్వేషన్ క్రమం ఆధారంగా కనీసం 9 నుండి 15 గ్రామ పంచాయతీలు బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ జాబితాను తక్షణమే సవరించి బీసీలకు న్యాయం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## ముగిసిన నేషనల్ మీన్స్ స్కాలర్షిప్ ప్రవేశపరీక్ష

**భూపాలపల్లి టౌన్, నవంబర్ 23, ప్రభాతవార్త:**



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని రెండు రెవెన్యూ డివిజన్ కేంద్రాలలో నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి యం. రాజేందర్ తెలియజేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భూపాలపల్లిలో 245 మంది దరఖాస్తు చేసుకోగా 240 మంది హాజరైనట్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాటారం నందు 136 మంది దరఖాస్తు చేసుకోగా నూట ముప్పై ఒక్క మంది హాజరైనట్లు వారు తెలియజేశారు పరీక్షా కేంద్రాల్లో పటిష్టమైన పోలీసు బందోబస్తుతో144 సెక్షన్ తో, వైద్య శిబిరాలు ఏర్పాటు మౌలిక సదుపాయాల కల్పన ఏర్పాటు చేసినట్లు వారు తెలియజేశారు. పరీక్షా కేంద్రాల వద్ద సిట్టింగ్ స్క్వాడ్ ను ఏర్పాటు చేసినట్లు, పరీక్షలు పకడ్బందీగా ఎటువంటి మాస్ కాపీ జరగకుండా నిరోధించుటకు రెండు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేసినట్లు వారు తెలియజేశారు. ఈ పరీక్షలో అర్హత సాధించిన విద్యార్థులకు ప్రతి సంవత్సరము 12 వేల చొప్పున నాలుగు సంవత్సరములు స్కాలర్షిప్ లభించునని వారు తెలియజేశారు. ప్రభుత్వ పరీక్షల నియంత్రణ అధికారి సామల రమేష్, ఎం ఈ ఓ భూపాలపల్లి దేవ, కాటారం ఎంఈఓ శ్రీదేవి, పరీక్షల సహాయకులు కుసుమ కృష్ణమోహన్ పాల్గొన్నారు.

## చిల్పూర్ మండల సర్పంచ్ రిజర్వేషన్లు ఖరారు

**చిల్పూర్, నవంబరు 23 ప్రభాతవార్త :**

తీగలతండ–జనరల్, పల్లగుట్ట –జనరల్, దేశాయితండా –జనరల్, నష్కల్– జనరల్, కృష్ణాజీగూడెం– బీసీ జనరల్, శ్రీపతిపల్లి– బీసీ జనరల్, వెంకటేశ్వర్లపల్లి –బీసీ మహిళా, ఫతేపూర్– జనరల్‌మహిళ, వంగాలపల్లి– జనరల్ మహిళా, వెంకటాద్రిపేట– జనరల్ మహిళా, మల్కాపూర్– జనరల్ మహిళా, చిల్పూర్– ఎస్సీ జనరల్, రాజవరం– ఎస్సీ జనరల్, చిన్నపెండ్యాల– ఎస్సీ మహిళా, కొండాపూర్ –ఎస్టీ జనరల్, లింగంపల్లి –ఎస్టీ మహిళా, గార్లగడ్డ తండా– ఎస్టీ జనరల్‌గా షెడ్యూల్ విడుదల చేశారు. మూడు విడుతలుగా సర్పంచ్ ఎలక్షన్‌లు విడుదల చేయడం జరిగిందని, 3వ విడుతగా చిల్పూర్ మండలం సర్పంచ్ ఎలక్షన్ లో చేయడం జరుగుతుందని తెలిపారు.

## దళితులపై దాడి చేసిన వ్యక్తులపై కేసు నమోదు చేయాలి

**భూపాల్ పల్లి టౌన్, నవంబర్ 23, ప్రభాతవార్త:**




మున్సిపాలిటీ పరిధిలోని కాసింపల్లి గ్రామానికి చెందిన బండారు తిరుపతి పై అదే గ్రామానికి చెందిన కొందరు కులం పేరుతో దూషిస్తూ కొట్టడం జరిగిందని ఈ దాడి చేయడం హేయమైన చర్య అని వెంటనే వారందరిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఆదివారం జిల్లా కేంద్రంలో జిల్లా నేతకాని కుల సంఘం ఆధ్వర్యంలో పత్రిక సమావేశం నిర్వహించి దళిత కుటుంబానికి జిల్లా పోలీసులు న్యాయం చేయాలని వారు కోరారు.. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జాడి సర్వేష్, స్టేట్ యూత్ వైస్ ప్రెసిడెంట్ భౌతు విజయ్ కుమార్, నాయకులు గజ్జె రాజకుమార్, అనిల్, ఆకుదారి మనోహర్ నేతకానికి కుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కొత్త డీసీసీ అధ్యక్షుడికి గీసుకొండ ఎంఆర్పీఎస్ నాయకుడు క్లైమెంట్ సన్మానం

**గీసుకొండ ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీ జిల్లా డీసీసీ కొత్త అధ్యక్షునిగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన వరంగల్ కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డిని, గీసుకొండ ఎంఆర్పీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు నమిండ్ల క్లైమెంట్ శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. అలాగే పుష్పగుచ్ఛం అందిస్తూ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా క్లైమెంట్ మాట్లాడుతూ, కష్టకాలంలో కూడా పార్టీ కోసం వెన్నుదన్నుగా నిలిచి, ప్రజలకు అండగా పనిచేసే నాయకుడిగా వెంకట్రాంరెడ్డి గుర్తింపు పొందారని అన్నారు. నిరుపేదల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుండే ఆయన ప్రజల గుండెల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని పేర్కొన్నారు. భవిష్యత్‌లో కూడా వెంకట్రాంరెడ్డి మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి ప్రజా సేవలో ముందంజలో కొనసాగాలని క్లైమెంట్ అభిలషించారు.

## గ్రామపంచాయతీల వారీగా సర్పంచ్ రిజర్వేషన్లు

**బచ్చన్నపేట, నవంబరు 23 ప్రభాతవార్త :**

బచ్చన్నపేట మండలంలోని గ్రామపంచాయతీల వారీగా సర్పంచ్ రిజర్వేషన్లు ఏర్పాటయ్యాయి. ఈసందర్భంగా ఆలీంపూర్ –ఎస్సీ (మహిళ), బచ్చన్నపేట–ఎస్సీ (జనరల్), బండనాగారం –బిసి(జనరల్), బసిరెడ్డిపల్లి –ఎస్సీ (మహిళ), బోనకల్లూరు–జనరల్ (మహిళ), చిన్నరామన్ చర్ల–జనరల్, దబ్బకుంటపల్లి –బిసి(మహిళ), గంగాపూర్–జనరల్, గోపాల్‌నగర్ –జనరల్(మహిళ), ఇటికాలపల్లి –ఎస్సీ (జనరల్), కట్కూర్–జనరల్(జనరల్), కేసిరెడ్డిపల్లి –బిసి(జనరల్), కొడవటూరు–బిసి(మహిళ), కొన్నె–జనరల్ (మహిళ), లక్ష్మాపూర్ –జనరల్(మహిళ), లింగంపల్లి –జనరల్ (మహిళ), మన్‌సాన్‌పల్లి –జనరల్, నాగిరెడ్డిపల్లి –ఎస్సీ (జనరల్), నక్కవాగూడెం–బిసి(జనరల్), నారాయణపురం–బిసి(మహిళ), పడమటి కేశవపూర్ – బిసి (మహిళ), పోచన్నపేట –జనరల్, రామచంద్రపురం – జనరల్, సాల్వాపూర్– జనరల్, తమ్మడపల్లి –బిసి (జనరల్), విఎస్ఆర్‌నగర్ –జనరల్ (మహిళ).

## కార్మిక హక్కుల రక్షణకు ఐక్యంగా పోరాటం

**- జనక్ ప్రసాద్....**

**గోదావరిఖని ,ప్రభాతవార్త:...**

కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా అన్ని కార్మిక సంఘాలు ఐక్యంగా పోరాటానికి సిద్ధమవుతున్నాయని తెలంగాణ రాష్ట్ర ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన ఉపాధ్యక్షుడు జనక్ ప్రసాద్ తెలిపారు. నగరంలోని కేంద్ర–రాష్ట్ర కార్మిక, ఉద్యోగ సంఘాల సంయుక్త సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మిక కోడ్లు కార్మికుల ప్రాథమిక హక్కులను గణనీయంగా తగ్గిస్తున్నాయని ధ్వజమెత్తారు. కనీస వేతనం, భద్రత, సామాజిక రక్షణ, సంఘ హక్కులు సవాలు ఎదుర్కొంటున్నాయన్నారు. పని గంటలు పెంచే ప్రయత్నం, శాశ్వత ఉద్యోగాలను కాంట్రాక్టు విధానంలోకి మార్చేప్రమాదం, న్యాయపరమైన రక్షణలు తగ్గించడం దేశవ్యాప్తంగా తీవ్ర అసంతృప్తికి దారితీస్తోందన్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాలను వెనక్కి తీసుకునే వరకు పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. కార్మిక వర్గం రక్షణ కోసం అన్ని సంఘాలు చేతులు కలిపి ఉద్యమం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.డి. చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడు విజయ్‌కుమార్ యాదవ్, కార్యదర్శి రామకృష్ణ రెడ్డి, అలాగే ఏఐటీయూసీ, సిటూ, హెచ్‌ఎంఎస్, ఎఐఎఫ్‌టీయూలోని ప్రతినిధులు పాల్గొన్నారు.



# కార్మిక హక్కుల రక్షణకు ఐక్యంగా పోరాటం






### ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన ఉపాధ్యక్షుడు జనక్ ప్రసాద్

గోదావరిఖని ,ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా అన్ని కార్మిక సంఘాలు ఐక్యంగా పోరాటానికి సిద్ధమవుతున్నాయని తెలంగాణ రాష్ట్ర ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన ఉపాధ్యక్షుడు జనక్ ప్రసాద్ తెలిపారు. నగరంలోని కేంద్ర–రాష్ట్ర కార్మిక, ఉద్యోగ సంఘాల సంయుక్త సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మిక కోడ్లు కార్మికుల ప్రాథమిక హక్కులను గణనీయంగా తగ్గిస్తున్నాయని ధ్వజమెత్తారు. కనీస వేతనం, భద్రత, సామాజిక రక్షణ, సంఘ హక్కులు సవాలు ఎదుర్కొంటున్నాయన్నారు. పని గంటలు పెంచే ప్రయత్నం, శాశ్వత ఉద్యోగాలను కాంట్రాక్టు విధానంలోకి మార్చేప్రమాదం, న్యాయపరమైన రక్షణలు తగ్గించడం దేశవ్యాప్తంగా తీవ్ర అసంతృప్తికి దారితీస్తోందన్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాలను వెనక్కి తీసుకునే వరకు పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. కార్మిక వర్గం రక్షణ కోసం అన్ని సంఘాలు చేతులు కలిపి ఉద్యమం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.డి. చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడు విజయ్‌కుమార్ యాదవ్, కార్యదర్శి రామకృష్ణ రెడ్డి, అలాగే ఏఐటీయూసీ, సిటూ, హెచ్‌ఎంఎస్, ఎఐఎఫ్‌టీయూలోని ప్రతినిధులు పాల్గొన్నారు.

# చీరల పంపిణిలో రగడ

- ఫోటోల పేరుతో మహిళలకు ఇబ్బందులు
- మహిళా సంఘాల చుట్టూ ప్రదిక్షణలు
- గంటల తరబడి చీర కోసం పడిగాపులు
- మొరాయించిన సెర్ఫ్ ప్రొఫైల్ యాప్
- పర్యవేక్షించని అధికారులు

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

కాంగ్రెస్ ప్రభుత్వం అక్క చెల్లెలలకు రేవంతన్న కానుకగా పంపిణి చేసే చీరల పంపిణిలో రగడ చోటుచేసుకుంది. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళ ఉన్నతి, తెలంగాణ ప్రగతి అని ప్రభుత్వం చీరల పంపిణి కార్యక్రమంకు శ్రీకారం చుట్టింది. కానీ కొందరి అత్యుత్సాహం పథకం నీరుగారేలా చేస్తుంది. అందులో భాగంగా మండలంలోని ఓ గ్రామంలో చీరల పంపిణిలో రగడ జరిగింది. సంఘ సభ్యులకు సమాచారం లేకుండా చీరల పంపిణి ఎలా చేస్తారని మాట మాట పెరిగి రగడకు దారితీసింది. ఇదే అదునుచేసుకొని ఇద్దరు నాయకులు చీరల పంపిణి చేయగా మరింత వివవాదం రాసుకుంది. అదేవిధంగా చీరలు తీసుకొనేందుకు గంటల తరబడి సంఘాల వద్ద పాడిగాపులు పడే పరిస్థితి నెలకొంది. మూడు గంటల పాటు సెర్ఫ్ ప్రొఫైల్ యాప్ మొరాయించడంతో పంపిణి ప్రక్రియ నిలిచిపోయింది. ఒక్క చీర పొందెందుకు మహిళాలు మూడు సార్లు ఫోటో దిగే పరిస్థితి వచ్చింది.



ఇదేమిటి అని ప్రశ్నిస్తే చీర రాదనీ పంపిణి దారులు చెప్పడం విశేషం. ఇంత జరిగిన పర్యవేక్షి ంచాల్సిన అధికారులు పట్టించుకోక పోవడం పై మహిళాల నుంచి విమర్శలు తలేత్తాయి. చీరల ప్రక్రియ సక్రమంగా చెప్పటి, మహిళ లకు ఇబ్బందులు తలేత్తకుండా చూడాల్సిన భాద్యత అధికారుల పై ఎంతైనా ఉందని మహిళలు కోరుతున్నారు.

# శ్రీ అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన మహాత్మా నగర్

- శ్రీ విద్యారణ్య భారతి స్వామి కరకమలములతో ఘనంగా యంత్ర , ప్రాణ ప్రతిష్ట వేడుక
- ప్రతిష్ట మహోత్సవానికి అశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులు
- కిక్కిరిసిన దేవాలయం

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



తిమ్మాపూర్ మండలంలోని మహాత్మా నగర్ గ్రామంలో ఆదివారం శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ ప్రతిష్ట మహోత్సవ వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. శ్రీ అయ్యప్ప నామస్మరణతో మహాత్మా నగర్ గ్రామము మార్మోగింది. శ్రీ అయ్యప్ప దేవాలయ ప్రతిష్ట మహోత్సవ వేడుకల్లో భాగంగా గత రెండు రోజుల నుండి వేదమూర్తి బ్రహ్మశ్రీ జక్కి కృష్ణావధాని , గురుస్వామి కావేటి పరమేశ్వర స్వామి ల మార్గనిర్దేశం, పర్యవేక్షణలో వేద పండితుల మంత్రోచ్ఛారణలతో, హోమ యజ్ఞాది పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తకంగా నిర్వహించారు. దేవాలయ స్థాపనలో భాగంగా శ్రీ శ్రీ హరి హర పుత్ర ధర్మ శాస్తా (అయ్యప్పస్వామి), గణపతి, సుబ్రహ్మణ్య, నాగేంద్ర, పార్వతీదేవి, నవగ్రహా దేవత విగ్రహాల ప్రతిష్ట లతోపాటు శిఖరధ్వజ , మహాకుంభాభిషేక మహోత్సవ కార్యక్రమాలు ఆదివారం కన్నుల పండుగగా , అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆదివారం రోజున ఉదయం ఎనిమిదిన్నర గంటల నుండి స్వస్తి వాచనము, పాపితా దేవతా పూజలు, ప్రసాద వ్యాసము, బ్రహ్మ శిల సంస్కారము, రత్న న్యాస, దాతు న్యాస, బీజ న్యాసములు, మకర లగ్న శుభాంశమునందు సమయం ఉదయం 10.20 నిమిషాలకు శ్రీ శ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామి సువర్ణ కరకమలములతో యంత్ర ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట, కళాన్యాసములు , శాంతి పౌష్టిక, యంత్ర వాహనములు, జయాది హోమము, బలి ప్రధానము, పూర్ణాహుతి, మహా కుంభాభిషేకం, అలంకరణ, హారతి, మంత్రపుష్పమలను చేపట్టారు . సాయంత్రం 6 గంటలకు మహా పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతిష్టాపన మహోత్సవ వేడుకల్లో పాల్గొనడానికి కరీంనగర్ జిల్లా నలుమూలల నుండి అశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులు, అయ్యప్ప స్వాముల తో దేవాలయ ప్రాంగణం కిటకిటలాడింది. ..వేలాదిగా తరలివచ్చిన భక్తులు, అయ్యప్ప స్వాములు దేవాలయంలో కొలువుదీరిన శ్రీ అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ విద్యారణ్య భారతి స్వామి భక్తులకు తీర్థ, ప్రసాదాలు , ఆశీస్సులు అందించారు. ప్రతిష్టాపన మహోత్సవ వేడుకలకు హాజరైన భక్తుల కోసం అలుగునూర్ ఉన్నతి ఫంక్షన్ హాల్ యాజమాన్యం మూడు రోజులుగా దేవాలయంలో అన్న ప్రసాద వితరణ చేశారు.

## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

# సింగారంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణి

బయ్యారం, ప్రభాత వార్త, నవంబర్ 23.



బయ్యారం మండలం సింగారం గ్రామపంచాయతీలో లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశాలతో బయ్యారం సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్ సహకారంతో సింగారం గ్రామంలో కాంగ్రెస్ నాయకుడు సపవత్ రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో చెక్కులను ఆదివారం లబ్ధిదారులకు పంపిణి చేశారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు బానోత్ అనూష 17 వేలు, గుగులోత్ ఆమర్ సింగ్ 22 వేలు, గుగులోత్ కుమారి 11 వేలు రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు గంగావత్ రవి నాయక్, మాజీ ఎంపిటిసి గంగావతి గోపాల్ నాయక్, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు చెరుకుపల్లి రవి, గుగులోత్ అమర్ సింగ్, బదవత్ లాల్యా నాయక్ గూగులోత్ బద్రు నాయక్, గూగులోత్ మంగీలాల్ నాయక్, కుర్సం రవి, చుంచు బాలరాజు, బానోత్ భిక్కు నాయక్, గూగులోత్ మహేష్ నాయక్, గుగులోత్ రమేష్ నాయక్, చుంచు భానుచంధర్, సపవత్ సంతోష్, గంగవత్ శంకర్, బాధవత్ గణేష్, గోన్య నాయక్, మురారి తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సమరానికి ఖరారైన రిజర్వేషన్లు

## సార్ చూపు ఎవరి వైపు... ?

చిన్నగూడూరు ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పార్టీపరంగా 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల సర్పంచ్ స్థానాలకు మరియు వార్డుల వారి రిజర్వేషన్లు ఆదివారం ఖరారు అయ్యాయి స్థానిక సమరంలో పోటీ చేయడానికి సిద్ధమై ప్రజా ప్రతినిధులం కావాలి అంటూ ఆశతో ఎదురుచూస్తున్న అధికార పార్టీ నాయకులు అవకాశం వస్తే ఎన్నికలలో పోటీ చేసి విజయం సాధించి ప్రజా ప్రతినిధులు కావాలని కోటి ఆశలతో ఎదురుచూస్తున్నరు. ఈరోజు మండలంలో పలు కార్యక్రమాల్లో పాల్గొనడానికి వస్తున్న ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రు నాయక్మండల కేంద్రంలో ఇందిరమ్మ చీరల పంపిణీ మరియు మండలంలో వివిధ గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవాలకు వస్తున్న ఎమ్మెల్యే చూపు ఎవరి వైపు పడుతుందో అని మండల లో నీ వివిధ గ్రామాల ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు కొత్తగా ఏర్పాటు అయిన మండలం లో స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతే అభివృద్ధి పథంలో గ్రామాలు ముందుకెళ్తాయని ఎదురుచూస్తున్నారు. ఈరోజు మండల పరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి సుజాత వివిధ గ్రామాలలో వార్డుల వారి మహిళా రిజర్వేషన్ తోపాటు వార్డుల ఖరారు అయిన రిజర్వేషన్లను తెలియజేయడం జరిగింది.



# ఎన్నికల షెడ్యూల్ ను వాయిదా వేయాలి

తొర్రూరు నవంబర్ 23 ప్రభాతవార్త

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ల తో కలిపి ఎన్నికలు నిర్వహించాలని,సర్పంచ్ ఎన్నికల షెడ్యూల్ ను వెంటనే వాయిదా వేయాలని రాష్ట్ర మేధావుల ఫోరం కార్యదర్శి డాక్టర్ కూరపాటి రమేష్ డిమాండ్ చేశారు.ఆదివారండివిజన్ కేంద్రంలో విశ్రాంతి భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వరంగల్ ఉమ్మడి జిల్లా బీసీ,ఎస్సీ,ఎస్టీ జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ చందా మల్లయ్య తో కలిసి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ సర్పంచ్ ఎన్నికల షెడ్యూల్ ను వాయిదా వేయాలని డిమాండ్ చేశారు.42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తామని కామారెడ్డి డిక్లరేషన్ లో ప్రకటించి బీసీల ఓట్లతో పీఠం ఎక్కి స్థానిక సంస్థలు ఎన్నికల్లో బీసీలకు అన్యాయం చేసిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం



బీసీలకు ఇచ్చిన హామీని అమలు చేయకుండా ఎన్నికలు నిర్వహించడం విడ్డూరంగా ఉందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే కేంద్రం నుండి 3 వేల కోట్ల రూపాయలు మార్చి లోగా విడుదలైతాయనే సాకుతో ఎన్నికలు నిర్వహిస్తున్నారని, జూబ్లీహిల్స్ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం అనుకూలంగా ఉంటుందని ఎన్నికల్లో వెళ్తున్నారని అన్నారు.రాష్ట్రంలో ఉన్న అన్ని పార్టీల అఖిలపక్షాన్ని ఏర్పాటు చేసి ఢిల్లీకి వెళ్లి రాబోయే శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో బిల్లును ప్రవేశపెట్టే విధంగా ఒత్తిడి తీసుకురావాల న్నారు. అగ్రవర్ణాలకు ఈడబ్ల్యూఎస్ 10 శాతం రిజర్వేషన్లు కొద్ది రోజులోనే ఆమోదించుకున్న విషయం కేంద్ర ప్రభుత్వానికి తెలుసని గత 78 సంవత్సరాల నుండి అణగారి పోతున్న చట్టసభల్లో ప్రాతినిధ్యం లేకుండా బడుగు బలహీన వర్గాల కు చెందిన కులాలు వారి జనాభా దామాషా ప్రకారం విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో చట్టబద్ధత కల్పించాలన్నారు.

## తొర్రూరు వార్త

## పురుగు మందు తాగి మహిళా మృతి

నెల్లికుదురు,నవంబర్ 23,ప్రభాత వార్త



పురుగుమందు తాగి మహిళా మృతి చెందినట్లు స్థానిక ఎస్ఐ చిర్ర రమేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ విలేకరులతో తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి...మండలంలోని జామ్లా తండాకు చెందిన గుగులోతు మోతిలాల్ ఇచ్చిన ఫిర్యాదు ప్రకారము నా పెద్ద బిడ్డ బానోతు అరుణ భర్త హుస్సేన్ వయసు (27)కులం లంబాడ వృత్తి వ్యవసాయం గ్రామము బంజారా నకు ఇచ్చి 2019 సంవత్సరంలో వివాహం చేసినాను వారికి ఇద్దరు మగ పిల్లల సంతానం కలరు. భార్యాభర్తల మధ్య చిన్న గొడవ జరగగా అట్టి గొడవను మనసులో పెట్టుకొని క్షణికావేశంలో ఇంట్లో వ్యవసాయ అవసరకోసము కోసం తెచ్చిన గడ్డి మందు తాగగా వెంటనే తన భర్త ఆస్పత్రికి తీసుకువెళ్లి చికిత్స చేయుచుండగా తేదీ 22 11 2025 రోజున రాత్రి అందాజా 8 గంటలకు చనిపోయినది నా బిడ్డ మరణం పై ఎవరిపై ఎలాంటి అనుమానం లేదని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయనుకుని ధర్యాప్తు చేసుకున్నట్లు తెలిపారు.

## ప్రభుత్వ ఉద్యోగులపై దురుసుగా ప్రవర్తిస్తే ఊరుకునేది లేదు

### గీసుకొండ పోలీస్ ఇన్స్పెక్టర్ విశ్వేశ్వర్

గీసుకొండ ప్రభాతవార్త.

గీసుగొండ మండలం మరియపురం గ్రామ పంచాయతి కార్యదర్శి పిల్లి సరిత, తన కుమారునితో కలిసిఉదయం 11:00 గంటలకు తన విధులలో భాగంగా డంపింగ్ యార్డ్ లో ఎరువు తయారీ వద్ద ఉండగా మరియాపురం గ్రామానికి చెందిన ్నరపిస మధన్ మోహన్ ,కౌడగానీ రాజుకుమార్ ,ఆడెపు సురేష్ మరియు కౌడగానీ జితేందర్ అను నలుగురు వ్యక్తులు అక్కడ కల్లు తాగుచుండగా ఇది ప్రభుత్వ స్థలం ఇక్కడ తాగకూడదు అని అన్నందుకు అట్టి నలుగురు వ్యక్తులు పంచాయతీ కార్యదర్శి విధుల కు ఆటంకం కలిగించి, తన కొడుకుని ఆపి చేతులతో చెంప మీద వీపు పైన కొట్టి, మహిళ పంచాయతీ కార్యదర్శి అని చూడకుండా దురుసుగా ప్రవర్తించి అందరి ముందు అవమానపరిచి, మరియపురం గ్రామపంచాయతీ కార్యదర్శి పిల్లి సరిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు కాగా ఈ రోజు కౌడగాని రాజకుమార్, కౌడగాని జితేందర్ ను అరెస్ట్ చేసి రిమాండ్ పంపడం జరిగింది. మిగతా నేరస్తులైన రంపిసా మదన్ మోహన్, ఆడెపు సురేష్ లు ఇద్దరు పరారిలో ఉన్నారు వారిని కూడా త్వరలోనే పట్టుకొని అరెస్ట్ చేస్తాం.ప్రభుత్వ ఉద్యోగుల పై దురుసుగా ప్రవర్తించిన, దౌర్జన్యం చేసినా వారి యొక్క విధులను ఆటంకం కలిగించిన, అటువంటి వ్యక్తులు ఎవరైనా ఉపేక్షి ంచేది లేదు, అవసరమైతే అట్టి వ్యక్తులపై రౌడీ షీట్స్ ఓపెన్ చేసి అలాంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసు కుంటామని పోలీస్ ఇన్స్పెక్టర్ తెలిపారు.

## ఎన్నికల నిర్వహించేందుకు రాజకీయ పార్టీల సహకారం అవసరం

### ఎంపీడీవో అంజలి

నరసింహుల పేట నవంబర్ 23 ప్రభాతవార్త

ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీల సహకారం రాజకీయ పార్టీల సహకారం అవసరమని ఎంపీడీవో అంజలి అన్నారు ఆదివారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో వార్డు నెంబర్లు రిజర్వేషన్ ఎంపికలో భాగంగా ఏర్పాటు చేసిన రాజకీయ పార్టీల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై అనంతరం ఆమె మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీ నాయకులు ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడంలో భాగస్వామ్యం కావాలని ఆమె పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీఓ యాకయ్య పంచాయతీ కార్యదర్శులు వినోద్ సుధాకర్ మురళి స్వాతికు సాయి రెడ్డి వెంకటేశ్వర్లు శివ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## వీఆర్వో,వీఆర్ఏలను గుర్తించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు

కరీంనగర్ టౌన్,ప్రభాత వార్త:

వీఆర్వోలు,వీఆర్ఏల సేవలను గుర్తించి గ్రామ పరిపాలన అధికారులుగా పునర్నియామకం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి టిఎన్ జివో రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్,కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి లుకృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూగత ప్రభుత్వం వీఆర్ఓలు, వీఆర్ఏలను అవినీతి ఆరోపణలతో ముద్ర వేస్తూ రెవెన్యూ వీఆర్వో వ్యవస్థను పూర్తిగా రద్దు చేసిందన్నారు.వివిధ శాఖలకు బదిలీలు చేయడం వల్ల వారి ఉద్యోగ భవిష్యత్తు అనిశ్చితిలో పడిందన్నారు.అలాంటి పరిస్థితుల్లో కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వీఆర్వోలు,వీఆర్ఏల సేవలను గుర్తించి మళ్లీ గ్రామ పరిపాలన అధికారులుగా నియమించడం ఉద్యోగుల్లో నూతన ఆశను కలిగించిందన్నారు. ఈ నిర్ణయానికి వీఆర్వోల తరఫున ప్రభుత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.ఒక కీలక సమస్య ఇప్పటికీ పరిష్కార దశలోనే ఉందన్నారు.రెవెన్యూ విఆర్వో వ్యవస్థ రద్దు సమయంలో ఇతర డిపార్ట్మెంట్లకు జూనియర్ అసిస్టెంట్లుగా బదిలీ అయిన ఉద్యోగులు తిరిగి రెవెన్యూ శాఖకు వచ్చినప్పటికీ,అక్కడ చేసిన సర్వీస్‌ను ప్రస్తుతం పరిగణలోకి తీసుకోవడం లేదన్నారు.పదోన్నతుల విషయంలో తీవ్రమైన అన్యాయం జరుగుతుందని అన్నారు.

## 46జీవోను దహనం చేసిన బీసీ సంక్షేమ సంఘ నాయకులు

కరీంనగర్ టౌన్,ప్రభాత వార్త:



బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకుల సమక్షంలో ఆదివారం నెంబర్ 46 జీవో పత్రాలను కరీంనగర్ లోని తెలంగాణ చౌక్ లో దహనం చేసినట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.బిసి సంక్షేమ సంఘ నాయకుడు నాగుల కనుకయ్య,దొగ్గలి శ్రీధర్ మాట్లాడుతూ... స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్ తగ్గిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శనివారం 22వ తేదీన జీవో నెంబర్ 46 ను తీసుకొచ్చిందన్నారు.ఈ జీవో బీసీలకు రాజకీయ ఉరితాడు లాంటిది,బీసీ వ్యతిరేక జీవో రావడానికి ప్రధాన కారణం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర ఫలితమే అని ఆరోపించారు.బీసీ వ్యతిరేక జీవో నెంబర్ 46 తక్షణమే రద్దు చేయాలన్నారు. 42శాతం రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.డిసెంబర్ లో జరిగే పార్లమెంట్ సమావేశాలలో అఖిలపక్ష నేతలు 42శాతం రిజర్వేషన్లపై కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి రాష్ట్రపతితో బిల్లు ఆమోదించేల చూడాలన్నారు.ఢిల్లీలో 8వ తేదీన ధర్నా,9వ తేదీన వేలాది మందితో పార్లమెంటు ముట్టడి కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు.కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు మంతెన కిరణ్, కార్యదర్శి వాయిల రాజ్ కుమార్,బిసి యువజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు సంజీవ్ , కుసుంబ ఆదర్శ్ , మంద వెంకన్న , తాడూరి కృష్ణ ,గంగిపల్లి సతీష్ తోపాటు బీసీ సంక్షేమ అనుబంధ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల సంక్షేమ కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాస రోజు రాజశేఖర్

నరసింహుల పేట నవంబర్ 23 ప్రభాతవార్త



బడుగు బలిన వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష ్యం అని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరోజు రాజశేఖర్ అన్నారు ఆదివారం మండలంలోని కొమలవంచ గ్రామంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు భూమి పూజ నిర్వహించి అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ డైరెక్టర్ మధు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భగవాన్ శ్రీ సత్య సాయి బాబా జయంతి ఉత్సవాలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా యువజన, క్రీడా శాఖ ఆధ్వర్యంలో భగవాన్ శ్రీ సత్య సాయి బాబా జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. సత్య సాయి బాబా చిత్రపటానికి జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు పూలమాల వేసి వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడా శాఖ అధికారి సురేష్, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్, జిల్లా సత్యసాయి సేవా ట్రస్ట్ కన్వీనర్ లక్ష్మీ ్మనారాయణ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య తెలంగాణే లక్ష్యంగా ప్రభుత్వ స్పోర్ట్స్ పాలసీ

*హనుమకొండ బ్యూరో.నవంబర్ 23.*

ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం స్పోర్ట్స్ పాలసీని తీసుకువచ్చిందని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమ అభివృద్ధి, యువజన, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ఆదివారం ఉదయం నాయిని విశాల్ ఫౌండేషన్, క్రెడాయి వరంగల్, తెలంగాణ రన్నర్స్, కియాన్ ఇన్ ఫ్రా సంయుక్త ఆధ్వర్యంలో వరంగల్ ట్రైసిటీ హాఫ్ మారథాన్2025ను రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనా రెడ్డి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు, మేయర్ గుండు సుధారాణి, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, నిర్వాహకులు విష్ణువర్ధన్ రెడ్డి, తదితరుల సమక్షంలో హాఫ్ మారథాన్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పశు సంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమ అభివృద్ధి, యువజన,క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ క్రీడల పట్ల ప్రతి ఒక్కరూ ఆసక్తిని పెంపొందించు కోవాలన్నారు. జీవితంలో సంతోషంగా ఉండాలని.. సంతోషంగా ఉంచాలని పేర్కొన్నారు. క్రీడా నైపుణ్యాలను వెలికి తీసేందుకు, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులను రాణించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం స్పోర్ట్స్ పాలసీని తీసుకువచ్చిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో క్రీడలు, క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండేందుకు క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. హనుమకొండలో నిర్వహిస్తున్న మారథాన్ పోటీలు రాష్ట్రవ్యాప్తంగా వ్యాప్తించాలని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా రాష్ట్రంలోనే



4వ క్రీడా పాఠశాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాకు కేటాయించారని తెలిపారు. యువత, విద్యార్థులు చిన్న చిన్న సమస్యలకే ఒత్తిడి, న్యూనతకు లోనవుతున్నారని అన్నారు. మత్తు వదిలి మైదానాలకు చేరాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పంతో క్రీడా పాలసీని అమలు చేస్తున్నారని, దీంతో రాష్ట్రంలోని వేలాది మైదానాలను క్లీన్ చేస్తున్నామని పేర్కొన్నారు. క్రీడాకారులను తీర్చిదిద్దే విధంగా అంతర్జాతీయ కోచ్ లను తీసుకువచ్చి క్రీడల్లో విద్యార్థులు, యువత రాణించే విధంగా ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు. ఇక్కడినుండే దేశానికి, అంతర్జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొనేలా చేస్తామన్నారు. మారథాన్ లో పాల్గొంటున్న క్రీడాకారులు నీలిరంగు టీ షర్టులు ధరించి పరిగెడుతుంటే వరంగల్ కు బ్లూ పెయింట్ వేసినట్టు ఉందన్నారు. మారథాన్ నిర్వహణతో మంచి వాతావరణాన్ని జిల్లా నుండి రాష్ట్రానికి తద్వారా దేశానికి పరిచయం చేసినట్లయిందని అన్నారు. తాను రంజీ గేమ్స్ ఆడుతున్న సమయంలో తన తల్లిదండ్రులు ఎందుకు ఆటలాడుతున్నావని తిట్టేవారని, ఇప్పుడున్న పరిస్థితుల్లో తమ పిల్లలు ఎందుకు ఆటలు ఆడడం లేదని తల్లిదండ్రులు బాధపడుతున్నారని అన్నారు. తమ పిల్లలను క్రీడల్లో రాణించే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు.




## టి జి టీం రాష్ట్ర నూతన అధ్యక్షునిగా రేచవేని కిరణ్ కుమార్

నవంబర్ 23, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:తెలంగాణ టీచర్స్ అండ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆఫ్ మోడల్ స్కూల్స్ టీం రాష్ట్ర కార్యవర్గ సమావేశం హన్మకొండలోని పబ్లిక్ గార్డెన్ లో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి హాజరైన ఉపాధ్యాయులు కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో టిజీ టీం రాష్ట్ర అధ్యక్షునిగా రేచివేని కిరణ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జనరల్ సెక్రెటరీగా మహేందర్ కట్కూరి, కోశాధికారిగా ఎడ్ల రమేష్, అధికార ప్రతినిధిగా ఎండి అన్వర్ పాష మరియు ప్రతి జిల్లా నుండి రాష్ట్ర కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు గా ఎన్నికైన కిరణ్ కుమార్ మాట్లాడుతూ మోడల్ స్కూల్స్ ను తక్షణమే పాఠశాల విద్యాశాఖలో విలీనం చేసి ఉపాధ్యాయులందరికీ 010 ద్వారా వేతనాలు చెల్లించాలని, రెండో దశలో నియమించబడిన ఉపాధ్యాయులకు వెంటనే సర్వీస్ రక్షణ, నోషనల్ బెనిఫిట్స్ కల్పించాలని, దాంతోపాటు మోడల్ స్కూల్స్ లో మిగిలిన అన్ని సమస్యలు తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు మోడల్ స్కూల్ ఉపాధ్యాయులందరికీ ధన్యవాదాలు తెలిపారు. నూతన కార్యవర్గంలో వైస్ ప్రెసిడెంట్ గా గోపగాని విక్రమ్, ఉమెన్ వింగ్ ప్రెసిడెంట్ గా రుద్రమదేవి, వైస్ ప్రెసిడెంట్ గా శశి కుమారి, ట్రెజరర్ గా ఎడ్ల రమేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా యాద శ్రీకాంత్, ఆడెం శంకర్, బండ నరసయ్య, సుంకె రాజు, వాసాల వెంకటేశ్వర్లు, కోటీశ్వరయ్య, తనుగుల చంద్రమోళి, అల్లం రాజు, విజయ్, మునీందర్, కందుగు రవి, శ్రీరాముల రవిశంకర్, అనిల్, చిలుకల రవీందర్ తదితరులు ఎన్నికయ్యారు.

## గంగారం లో ఇందిరమ్మ చీరల పంపిణీ చేసిన మంత్రి సీతక్క

*గంగారం నవంబర్ 23 ప్రభాతవార్త*

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం పంచాయతీ రాజ్ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క గంగారం మండలంలోని డ్వాక్రా గ్రూప్ మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ తెలంగాణ ఆడబిడ్డలకు తెలంగాణ తరఫున సారే పెట్టి గౌరవించేందుకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు 2034 నాటికి రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు, అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు అనంతరం గంగారం మాజీ సర్పంచ్ చింత సారక్క భర్త సీనియర్ కాంగ్రెస్ నాయకులు చింత బక్కయ్య ఇటీవల కాలంలో అనారోగ్యంతో



మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి ధైర్యం ఇచ్చారు తదనంతరం కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలన్నారు, ఈ కార్యక్రమంలో లో మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పీటీసీ ఈసం రామా సురేష్, మాజీ ఎంపిపి సువర్ణపక సరోజన జగ్గారావు, మాజీ వైస్ ఎంపిపి మూడీగా వీరభద్ర పోతయ్య, తహసిల్దార్ బాలకిషన్, ఎంపిడివో వైష్ణవి, సీఐ సూర్యప్రకాష్, ఎస్ ఐ రవికుమార్, ఏపీఎం ఉపేందర్ ,కాంగ్రెస్ మండల నాయకులు కార్యకర్తలు. తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ సర్పంచ్‌ల గెలుపుకు కృషి చేయాలి

### ఉమానాయక్‌కు డిసిసి పై హర్షం

*గూడూరు, నవంబర్ 23, ప్రభాతవార్త*


త్వరలో జరగనున్న పంచాయతి ఎన్నికల్లో మండలంలోని అన్ని గ్రామపంచాయతీల్లో కాంగ్రెస్ సర్పంచ్‌లను అధిక మెజారిటీతో గెలిపించుకునేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి వాంకుడోతు కొమ్మాలునాయక్‌లు కోరారు. కాంగ్రెస్ సర్పంచ్‌ల విజయాన్ని ఈ ప్రాంత అభివృద్ధి కొరకు అహర్నిషలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్‌కు కానుకగా అందివ్వాలని అన్నారు. మహబూబాబాద్ నియోజకవర్గంలో గూడూరు మండల అభివృద్ధిపై ప్రత్యేక ధృష్టి సారిస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్ ఎన్‌ఆర్‌ఇజిఎస్, సబ్‌ప్లాన్, నియోజకవర్గ ప్రత్యేక నిధులు కేటాయిస్తూ పలు అభివృద్ధి పనులు చేపడుతున్నారన్నారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను గూడూరు మండలానికి తెప్పించిన ఘనత ఎమ్మెల్యేదేనన్నారు. అంతేకాకుండా మారుమూల అటవీ ప్రాంతంలో ఉన్న గిరిజన గ్రామాలకు నాణ్యమైన నిరంతర విద్యుత్‌ను అందించే లక్ష్యంతో మట్టెవాడ గ్రామంలో నూతనంగా 33/11 కెవి సబ్‌స్టేషన్‌ను మంజూరు చేయించి నిర్మాణానికి తాజాగా భూమిపూజ కూడా చేసారన్నారు. మండలంలోని పలు గ్రామాల కనెక్టివిటీ కొరకు రూ.16 కోట్ల ఐటిడిఎ నిధులతో బిటి రోడ్లు మంజూరు చేయించారన్నారు. ఇలాంటి అభివృద్ధి పనులన్నింటిని ధృష్టిలో ఉంచుకొని పంచాయతి ఎన్నికల్లో కాంగ్రెస్ సర్పంచ్‌లను గెలిపించుకుంటే ఎమ్మెల్యే మరింత ఉత్సాహంగా గూడూరు ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తారన్నారు. మండలంలోని 41 గ్రామపంచాయతీల్లో స్థానిక ఎన్నికలకు ఆశావహులుగా ఉన్న కాంగ్రెస్



శ్రేణులు ఆయా గ్రామాల్లో అందరితో కలుపుకుపోయి విజయబావుటా ఎగురవేయాలన్నారు. ఇదిలా ఉండగా మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా (డిసిసి) ఎమ్మెల్యే సతీమణి భూక్య ఉమానాయక్ నియామకం పట్ల హర్షం వ్యక్తం చేసారు. ఈ అవకాశం కల్పించిన పార్టీ అధిష్టానానికి వారు కృతజ్ఞతలు తెలిపారు. మెజారిటటీ కాంగ్రెస్ నాయకుల అభిప్రాయాన్ని గౌరవించి పార్టీ అధిష్టానం సముచిత నిర్ణయం తీసుకుందన్నారు. మండల పార్టీ పక్షాన తమ సంపూర్ణ సహకారాన్ని అందజేస్తామన్నారు. గతంలో మానుకోట మున్సిపల్ ఛైర్మన్‌గా సమర్థవంతంగా సేవలందించి ప్రజల మెప్పు పొందిన ఉమానాయక్ డిసిసి అధ్యక్ష పదవికి పూర్తి అర్హురాలని, ఈ నియామకానికి సహకరించిన జిల్లా నాయకత్వానికి కూడా వారు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు ఎండి రసూల్, రాసమల్ల యాకయ్య, మాదాసు రమేష్, అర్రెం వీరస్వామి, పూజరి శంకర్, ఎలమందల శ్రీనివాస్, చందూలాల్, కుమార్, రాములు, శ్రీను, షాజాన్, రాజేష్, సాంబయ్య, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## 21 కిలోమీటర్స్ వాక్ ఈవెంట్లో అవార్డు అందుకున్న ఆర్టీసీ ఉద్యోగి

*నవంబర్ 23, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*



:ఆదివారం కాళోజి కళాక్షేత్రంలో ట్రై సిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన 55 ప్లస్ వయస్సు వారికి హాఫ్ మారథాన్ పోటీలలో ఆర్టీసీ వరంగల్ 2 డిపోకు చెందిన 58 సంవత్సరాల ఎడిసి ఎస్. బాబురావు 21 కిలోమీటర్ల వాక్ ను రెండు గంటల 46 నిమిషాలలో పూర్తిచేసి విశాల్ ఫౌండేషన్ క్రెడాయి వరంగల్ తెలంగాణ రన్నర్స్ క్రియాన్ ఇన్ ఫ్రా సంయుక్త ఆధ్వర్యంలో వరంగల్ ట్రైన్ సిటీ ఆఫ్ మారథాన్ నుండి అవార్డు అందుకున్నాడు. ఈ సందర్భంగా అవార్డు అందుకున్న ఎడిసి బాబురావు మాట్లాడుతూ అవార్డు పొందేందుకు నాకు సహకరించిన ఆర్టీసీ రీజినల్ మేనేజర్ డి. విజయభాను కి, వరంగల్ 2 డిపో మేనేజర్ రవి చందర్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డు ఆర్టీసీ కుటుంబ సభ్యులందరికీ అంకితమని అన్నారు.

## పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లు ఖరారు

*ధర్మసాగర్ నవంబర్ 23 (ప్రభాత వార్త):*

ఎట్టకేలకు గ్రామ పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లను జిల్లా కేంద్రంలో ఆదివారం అధికారులు ప్రకటించారు.ధర్మసాగర్ మండలంలోని పలు గ్రామాలకు సంబంధించిన సర్పంచ్ రిజర్వేషన్‌ల వివరాలను ధర్మసాగర్ గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి ఎంపీడీవో అనిల్ కుమార్ ఆదివారం మీడియాకు తెలియజేశారు. మండలంలో మొత్తం 19 గ్రామ పంచాయతీలు ఉండగా మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ గ్రామాల్లో సర్పంచ్ పదవులకు సీట్లు కేటాయించడం విశేషం. మిగతా సీట్లను ఎస్సి బీసీ జనరల్ గా కేటాయించారు. మండలంలోని గ్రామాల వారీగా రిజర్వేషన్లు ఇలా ఉన్నాయి.దేవునూరు ( జనరల్ ) ధర్మపురం(జనరల్ మహిళ) ధర్మసాగర్ (ఎస్ సి మహిళ) ఎలుకుర్తి (జనరల్) జానకిపురం (జనరల్) కరుణాపురం (జనరల్ మహిళ) కాష గూడెం (బీసీ జనరల్) కేశవ నగర్ (జనరల్ మహిళ) ఖ్యాతంపల్లి (ఎస్ సి జనరల్) మల్లక పల్లి (ఎస్ సి జనరల్) ముప్పారం(బీసీ మహిళ) నారాయణగిరి (జనరల్ మహిళ) నర్సింగరావుపల్లి (బీసీ మహిళ) పెద్ద పెండ్యాల (జనరల్) రాపాకపల్లి (జనరల్) రాయగూడెం (ఎస్ సి జనరల్) సాయి పేట (ఎస్ సి మహిళ) సోమదేవరపల్లి (బీసీ జనరల్) తాటికాయల (జనరల్ మహిళ)గా పంచాయతీ సర్పంచ్ ఎన్నికల రిజర్వేషన్లు ఖరారయ్యాయనీ అన్నారు.

## శతాధిక వృద్ధుడు మృతి

*గూడూరు, నవంబర్ 23, ప్రభాతవార్త*

మండలంలోని బొల్లెపెల్లి గ్రామానికి చెందిన జిట్టబోయిన అయిలయ్య (115) అనే శతాధిక వృద్ధుడు ఆదివారం మృతి చెందాడు. నూరు సంవత్సరాలు దాటినప్పటికీ ఆరోగ్యంగా జీవనం కొనసాగిస్తున్న అయిలయ్య ఆదివారం ఉదయం హఠాన్మరణానికి గురయ్యాడు. ఆయన మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఆయనకు ఒక కుమారుడు, ముగ్గురు కూతుర్లు ఉన్నారని, ఇప్పటి వరకు ఆయన ఐదు తరాలు చూసాడని గ్రామస్తులు తెలిపారు.



# మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**మంత్రి సీతక్క**

**కొత్తగూడ నవంబర్ 23 ప్రభాతవార్త :**

ప్రజా ప్రభుత్వం రాష్ట్రం లోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నదని, ప్రతి మహిళ మహిళా సంఘాలలో చేరాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. : మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతిఅని, మహిళలు వ్యాపార రంగంలో రాణించడానికి వడ్డీ లేని రుణాలు అందజేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిర మహిళా శక్తి సంఘాలను బలోపేతం చేయాలని ప్రభుత్వం ఏర్పాటైన మొదటి రోజు నుంచి కోటి మంది మహిళల్ని కోటీశ్వరులను చేయాలని సంకల్పించుకున్నారని తెలిపారు.ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో మహిళా సంఘాలలో మొత్తం 67 లక్షల మంది మహిళలు సభ్యులుగా ఉన్నారని , రాబోయే



రోజుల్లో సంఘాలలో కోటి మందిని పెంచి వారిని కోటీశ్వరులను చేయాలని ప్రజా ప్రభుత్వం నిర్ణయించుకుందని అన్నారు. ప్రస్తుతం మహిళలు కాలంతో పోటీ పడడమే కాకుండా అన్ని రంగాలలో అభివృద్ధిలో ఉన్నత స్థానాలలో ఉన్నత అధికారులలో తమ ఉనికిని చాటుకుంటున్నారని అటెండర్ నుంచి కలెక్టర్ వరకు కూడా మహిళ అధికారులు పని చేస్తున్నారని అన్నారు. వార్డ్ మెంబర్ నుంచి మంత్రులుగా రాష్ట్రపతి వరకు మహిళలు చరిత్రను తిరగరాస్తున్నారని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇందిర మహిళా శక్తి సంఘాల ద్వారా ఇందిరమ్మ చీరలను ఇవ్వడం జరుగుతుందని , గతంలో మహిళలు కేవలం వంటింటికి మాత్రమే పరిమితమై ఉండేవారని వారిపై అనేక ఆంక్షలు ఉండేవని ప్రస్తుత కాలంలో మహిళలు అన్ని రంగాలలో ముందుకు పోవడమే కాక కోట్ల రూపాయలను వ్యాపారాలను కూడా నిర్వహిస్తున్నారని తెలంగాణలో ఒక మహిళా సంఘానికి గరిష్ఠంగా 20 లక్షల రూపాయల రుణ సదుపాయం కల్పించి వారిని ఆర్థికంగా వ్యాపార రంగాలలో తెలంగాణ ప్రభుత్వం ముందుకు తీసుకుపోతుందని తెలిపారు. మహిళా సంఘాలలో చేరని మహిళలు ఉంటే మహిళా సంఘాలను ఏర్పాటు చేసుకోవాలని దీని ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదుగుతారని అదేవిధంగా ప్రభుత్వాన్నించే పథకాలు లబ్ది చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వజ్జ సారయ్య, స్టేట్ డైరెక్టర్ చల్ల నారాయణరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి, ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమానికి పెద్దపీట

**- ప్రతీ పని-పథకం మహిళలపేరు మీదనే అమలు**

**-మహిళలు ఆర్థికంగా ఎదిగితేనే కుటుంబం అభివృద్ధి**

**- ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**



మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ మహిళల ఆత్మగౌరవాన్ని నిలిపేలా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ చీరల పంపిణీ నిర్వహిస్తోందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. స్టేషన్‌ఘనపూర్‌లోని ఎస్ కన్వెన్షన్‌లో నిర్వహించిన నియోజకవర్గ పరిధిలోని



5మండలాలు లింగాలఘనపూర్, రఘునాథపల్లి, స్టేషన్‌ఘనపూర్, జఫర్‌గఢ్, చిల్పూర్ మండలాల మహిళలకు ఇందిరా మహిళాశక్తి చీరల పంపిణీ కార్యక్రమానికి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ఎలాంటి కుల, మత తారతమ్యం లేకుండా 18ఏళ్ళు నిండిన ప్రతీ మహిళకు చీరలు అందించాలన్నారు. మహిళా సాధికారాతకు, మహిళా సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారని అందులో భాగంగానే ప్రతీపనిలో, ప్రతీ పథకంలో మహిళలకు ప్రాధాన్యత ఇస్తున్నారని వెల్లడించారు.జిల్లాలో నియోజకవర్గ పరిధిలోని 5మండలాలలో 3మండలాల స్వయంసహాయక సంఘాలకు మాత్రమే ఆర్టీసీ బస్సులు వచ్చాయని, మిగతారెండు మండలాలకు కూడా వెంటనే ఆర్టీసీ బస్సులు వచ్చే విధంగా చూడాలని కలెక్టర్‌ను కోరారు. అలాగే జిల్లాలో మహిళాసంఘాల సభ్యులకు పాడి పశువులను అందించాలని సూచించారు.

**- ప్రతీ పథకం మహిళల జీవితాల్లో స్థిరమైన మార్పు..: ఎంపీ కడియం కావ్య**

మహిళల సామాజిక-ఆర్థిక శక్తివంతత కోసం ప్రభుత్వం తీసుకొస్తున్న ప్రతి పథకం మహిళల జీవితాల్లో స్థిరమైన మార్పు తీసుకువస్తోందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా ఎదిగితే కుటుంబం అభివృద్ధి చెందుతుందని, కుటుంబం అభివృద్ధి చెందితే సమాజం సుసంపన్నమవుతుందని ఎంపీ పేర్కొన్నారు. మహిళలు విద్య, ఉపాధి, వ్యాపార రంగాల్లో ముందుకు రావడానికి ప్రభుత్వం అవసరమైన సదుపాయాలన్నీ అందిస్తున్నదన్నారు. ప్రతిఇంటికి వెలుగు చేరేలా, ప్రతి మహిళ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని చెప్పారు. మహిళలు ఏ రంగంలోనైనా ముందుకు రావడానికి రాష్ట్ర ప్రభుత్వం తమతో కలిసి నిలుస్తుందని, మహిళల అభివృద్ధి కోసం ఎలాంటి రాజీపడబోమని ఎంపీ హామీ ఇచ్చారు.

**- మహిళలు ఆర్థికంగా ఎదిగితేనే కుటుంబం అభివృద్ధి..: కలెక్టర్ రిజ్వాన్‌బాషా**

మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం వివిధ సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని కలెక్టర్ తెలిపారు. మహిళలు ఆర్థికంగా బలపడితే వారి కుటుంబాలు ఉన్నత స్థితికి చేరుకుంటాయని, ప్రతి సంక్షేమ పథకంలో మహిళలను భాగస్వామ్యం చేస్తున్నారన్నారు. ఇందిరమ్మ ఇళ్ల ను కూడా మహిళలపేరు మీదనే మంజూరు ఇచ్చి మహిళలు తలచుకుంటే ఆ నిర్మాణాలు ఎంత తొందరగా పూర్తవుతాయో రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో ఉండి జనగామ జిల్లా మహిళలు నిరూపించారన్నారు. ప్రభుత్వం ఇచ్చే ప్రతీ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకొని గొప్ప వ్యాపారవేత్తలుగా అభివృద్ధి చెందాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్‌రెడ్డి, పీఏ సీఎస్ చైర్మన్ కర్ణాకర్ రావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలయ్య, డీఆర్డీవో, ఆర్డీవో, డీపీఎంలు, ఏపీఎంలు, మహిళా సంఘాల జిల్లా, మండలాల అధ్యక్షులు, వీవోలు, వీవోఏలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.





# అన్న అంటే... నేనున్నాననే ధైర్యం..అశోక్

**జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు**

**ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా రెండవసారి పైడకుల అశోక్ ఎన్నిక**

**సమర్థుడికే జిల్లా పగ్గాలు**

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మైల జయరామ్ రెడ్డి**

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.**



ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా రెండవసారి పైడకుల అశోక్ నియామకం జరిగింది. ఈ సందర్భంగా మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మైల.జయరాంరెడ్డి,జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రి నాగేంద్రబాబు, జిల్లా ప్రచార కార్యదర్శి కోడం బాలకృష్ణ, మాజీ మల్లూరు దేవస్థానం చైర్మన్ పురుషోత్తం, సీనియర్ నాయకులు..గంగినేని శేషగిరి, ఆకు పవన్ ఆదివారం రోజున హన్మకొండలోని సుబేదార్ లో అశోక్ స్వగృహంలో కలిసి అభినందించారు. ములుగు జిల్లా డీసీసీ అధ్యక్ష పీఠం బరిలో నిలిచిన అధిష్ఠానం ఆశీస్సులు పొంది రెండవసారి డిసిసి పగ్గాలు చేపట్టిన అశోక్ కి పూల బోకే అందించి శాలువాతో సత్కరించారు.సమర్థుడికే జిల్లా పగ్గాలు.మైల.జయరాంరెడ్డి,మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు. నిజాయితీ, నిబద్ధతతో కాంగ్రెస్ పార్టీకి కష్టకాలంలో అండగా నిలబడి ములుగు గడ్డ మీద కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేసిన అశోక్ కే మళ్ళీ పట్టం కట్టిన ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీకి కృతజ్ఞతలు తెలిపారు.కార్యకర్తలకు అండగా ఉంటూ అన్నా అంటే నేనున్నా అనే ధైర్యంతో అనుక్షణం ప్రజా హితం అయ్యి నిరంతరం ప్రజల మధ్యలో ఉండే నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కుటుంబ సభ్యులుగా భావించి కంటికి రెప్పలా కాపాడుకునే నాయకుడికి రెండవ సారి అధ్యక్షులు అవకాశం కల్పించిన సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రి సీతక్కకి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మైల.జయరాంరెడ్డి,జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రి నాగేంద్రబాబు, జిల్లా ప్రచార కార్యదర్శి కోడం బాలకృష్ణ, మాజీ మల్లూరు దేవస్థానం చైర్మన్ పురుషోత్తం, సీనియర్ నాయకులు..గంగినేని శేషగిరి, ఆకు పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ మహిళకు చీరలు ఇవ్వాలి

**బచ్చన్నపేట, నవంబరు 23 ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్రంలోని ప్రతీమహిళకు ఇందిరమ్మ చీరలు ఇవ్వాలని సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు గంగం సతీష్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఆడబిడ్డలపట్ల పక్షపాతం చూపెడుతూ మహిళా సంఘాల గ్రూపులకు మాత్రమే ఇందిరమ్మ చీరలు అందిస్తూ మిగతా వారికి ఇవ్వకపోవడం పక్షపాతమే అని మిగతా మహిళలు కూడా తెలంగాణ ఆడబిడ్డలేని సీఎం రేవంత్ రెడ్డి గుర్తుంచుకోవాలని సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో పది సంవత్సరాలు బతుకమ్మ చీరలకింద బతుకమ్మ పండుగకు ముందు రోజులలోనే ఇంటింటికి ప్రతి ఆడబిడ్డకు చీరలను పంపిణీ చేసి అందించామని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం సహాయంలో మహిళా సంఘాల మహిళలకు మాత్రమే అందించి మిగతా వారికి ఇవ్వకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. వారు కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటు వేసిన రోజులను కాంగ్రెస్ పార్టీగుర్తుంచుకోలేకపోతుందని వారికి వెంటనే చీరల పంపిణీ చేసి అందరికీ చీరలను అందించాలని కోరారు. ఇలాగే కాంగ్రెస్ పార్టీ ధోరణి కొనసాగితే రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో మహిళలు బుద్ధి చెప్తారని హెచ్చరించారు.